మెయిల్ గత నెలలో వచ్చిన లేఖలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 248 పేజీలు: 10+4 వెల: 6.50


ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే: ఖమేనీ 5లో

సిఎం నివాసం ఖాళీ చేసిన కేజ్రీవాల్

## తిరుమల లడ్డూపై స్వతంత్ర 'సిట్'



### కల్తీ నెయ్యి వివాదంపై తాజా దర్యాప్తు

ఐదుగురు సభ్యులతో ఏర్పాటుకు సుప్రీం కోర్టు ఆదేశం

సిబిఐ నుంచి ఇద్దరు, ఏపి ప్రభుత్వం నుంచి ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి ఒకరు

సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి. జస్టిస్ కెవి విశ్వనాథ్‌న్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సిబిఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకు >>2

# దద్దరిల్లిన దండకారణ్యం

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



## 36 మంది నక్సల్స్ హతం



వార్షికోత్సవాల వేళ మావోయిస్టులకు ఎదురు దెబ్బ

ఎకె 47, పెద్ద సంఖ్యలో తుపాకులు, మందుగుండు స్వాధీనం

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటన

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని మావోయిస్టులకు కంచుకోట ప్రాంతమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో సుమారు 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొంతమంది మావోయిస్టులకు గాయాలైనట్లు తెలిసింది. మావోయిస్టులు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో ఆ దిశగా అడుగులు వేశారు. దండకారణ్యంలోని అటవీ ప్రాంతాలలో భారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ క్రమంలో అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో మావోల డెన్‌పై దాడికి దాగారు. ఛత్తీస్‌ఘడ్ లోని మావోయిస్టులపై మరోసారి భద్రతా బలగాలు విరుచుకుపడ్డాయి. నారాయణ్‌పూర్ దంతెవాడజిల్లా సరిహద్దు అటవీప్రాంతమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో నారా యణపూర్ దంతెవాడజిల్లాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ కోబ్రాడీఆర్జీ బస్తర్ ఫైటర్స్ >>2

### మావోయిస్టు ఖిల్లాను బద్దలు కొట్టిన పోలీసు బలగాలు 7లో

## మన్యం జిల్లాలో వ్యాపించిన అతిసార ఇద్దరు మృతి?

**పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు 4 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి చెందినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన సీతన్న, బంగారమ్మ అనే వృద్ధులు అతిసార వ్యాధిన బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందారని గ్రామస్తులు చెబుతున్నారు. వీరికి మంగళవారం వాంతులు, విరోచనాలు అవడంతో చికిత్స నిమిత్తం సాలూరు ఆస్పత్రికి తరలించారు. అయితే, మరింత మెరుగైన వైద్యం కోసం ఇరువురినీ విశాఖలోని కేజీహెచ్‌కి తరలించారని కూడా గ్రామస్తులు చెబు తున్నారు. కాగా ఇరువురూ చికిత్స పొందుతూ మృతి చెందడంతో >>2

## క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్‌గా రవినాయుడు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను ఈ స్థాయికి ప్రోత్సహించి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారసంస్థ ఛైర్మన్‌గా అనిమిని రవి నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా ప్రాంగణ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. బాధ్యతతో ముందుకు సాగుతానని ఈ గౌరవం నాతో భాగస్వాములైన వారందరికీ దక్కిన గౌరవమని ఛైర్మన్ తెలిపారు. తన వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కకిరి కృతజ్ఞతలు తెలిపారు. ఒక పక్కన అవినీతిపై ఉక్కు పదం మోపుతూ మరో పక్కన క్రీడల అభివృద్ధికి పాటుపడతానని అదేవిధంగా ఎవరైతే క్రీడారంగంలో రాణించలేక ఇబ్బంది పడుతున్నారో వాళ్లందర్నీ గుర్తించి రాష్ట్ర జాతీయ స్థాయిలో ముందుకు సాగేలా మంచి శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతిభావంతులను వెలికి తీస్తామని >>2

## దర్యాప్తునకు సహకరించండి

### సజ్జలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై మూకుమ్మడి దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ వైకాపా నేత, గత ప్రభుత్వంలో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ధర్మాసనం అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని సజ్జలను హైకోర్టు ఆదేశించింది. ప్రధాన బెయిల్‌పై విచారణ ఈ నెల 25కి వాయిదా పడింది. తెదేపా కార్యాలయంపై దాడి ఘటనలో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. ఈ కేసులో సహ నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నన్ను 120వ నిందితుడిగా చేర్చారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డక వైకాపా నేతలు, కార్యకర్తలను వేధిస్తున్నారు. అదే క్రమంలో నాపైనా కేసు పెట్టారు >>2

## 1.75 లక్షల ఉద్యోగాలు లక్ష్యంతో

# 175 మైక్రో పార్కులు

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతి ఆదాయం,అర్జన విధానాలను పటిష్టం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఉండవల్లిలోని తన కార్యాలయంలో ఎంఎస్ఎంఈ నూతన పాలసీ, ఆదాయ ఆర్జనల శాఖలు,ధాన్యం సేకరణలపై వరుస సమీక్షలు నిర్వహించారు.ప్రభుత్వం ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సం దర్భంగా ఆయన చర్చించరారు..జీఎస్టీ వసూళ్ళ విషయంలో అలసత్వం వద్దన్నారు..జీఎస్టీ ఎగవేత జరుగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.జీఎస్టీ క్లైమ్‌ల విషయంలోను అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్,గనుల వంటి శాఖలను అప్పటినేతలు తమ సొంత ఆదాయాలును పెంచుకునేలా వ్యవహరించారన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని పాలసీలను అమలు చేస్తునే, ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేసారు. ఆదాయార్జన శాఖల్లో ఉన్నలూప్ హోల్స్‌ను సరిచేసుకుంటే మరింత ఆదాయంబబ వస్తుందని అభిప్రాయపడ్డారు.ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని >>2



శుక్రవారం ఎంఎస్ఎంఇ నూతన పాలసీపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు కొండపల్లి, భరత్

ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పథకాలు

జిఎస్టీ వసూళ్లలో అలసత్వం వద్దు

రాష్ట్ర స్థాయిలో ఐదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్ల ఏర్పాటు

ఎంఎస్ఎంఇ కొత్తపాలసీపై సమీక్షలో సిఎం చంద్రబాబు

## లిక్కర్ షాపుల కోసం 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు వచ్చాయి. నోటిఫికేషన్ జారీ చేసిన మొదటిరోజైన మంగళవారం 200రాగా గత రెండు రోజుల్లో 2800కు పైగా అందాయి. ఇప్పటి వరకు రుసుముల రూపంలో రూ.60 కోట్లు సమకూరాయి. ఈ నెల తొమ్మిది వరకు గడువు ఉండగా చివరి 3 రోజుల్లో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3396 మద్యం దుకాణాలు 12 స్మార్ట్ స్టోర్స్‌లకు లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ సోమవారం అర్థరాత్రి నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. విశాఖలో గరిష్టంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యల్పం ఎక్సైజ్ శాఖ నోటిపై చేసిన 3396 దుకాణాల్లో 2261 మండలాల్లోనే ఏర్పాటు చేయనుంది. నగరపాలక సంస్థల పరిధిలో 511 పురపాలక సంఘాల్లో 499 నగర పంచాయతీల్లో 125 చొప్పున నోటిపై చేసింది. అత్యధికంగా విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలో 136, గుంటూరు 52 చొప్పున ప్రకటించింది. >>2

## రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్

టిడిపి ఎంపీల భేటీలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఆర్థిక సంవత్సరంలో అన్ని విభాగాల్లో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని రైల్వేస్ జీఎం అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ద.మ.రైల్వేపరిధిలో ప్రస్తుతం రూ.21వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. విజయవాడలోని రైల్వే ఈటీటీసీ కేంద్రంలో ఏపీలో రైల్వే పెండింగ్ ప్రాజె >>2




శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపీలు కేశినేని చిన్ని,వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నాగరాజు

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### వైభవంగా బ్రహ్మోత్సవాలు



శుక్రవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**తిరుమల,అక్టోబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిరంతరం గోవిందనామంమాత్రమే ప్రతి ధ్వనించాలని, స్వామి వారి పవిత్రతను కాపాడటానికి ఎప్పుడూ ముందుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. భక్తుల కోసం టిటిడి అధికారులు అనేక కార్యక్రమాలు, అభివృద్ధి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. అన్నప్రసాదం, పారిశుధ్యం వంటి సౌకర్యాలు మెరుగపరిచార్నారు. రాష్ట్రప్రజలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించానన్నారు. ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారు ఎంతో మహిమగల దేవుడని, ఆయన కొలువైన తిరుమల పవిత్రతకు భంగం కలగకుండా ఇక్కడి సంప్రదాయాలు కొనసాగిస్తున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలయ సాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత బేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ స్వామివారిని దర్శించుకుని వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ తలపాగా చుట్టారు. స్వామివారి పట్టువస్త్రాలను భక్తితో సిఎం చంద్రబాబు దంపతులుతలపైపెట్టుకుని శ్రీవారి ఆలయంకు చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆద్యంతం ముఖ్య మంత్రి స్వామి ఆలయంలో భక్తి భావంతో గడిపారు. అనంతరం రంగనా >>2

## జత్వానీ కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయటకు



### హైకోర్టుకు తెలిపిన అడ్వొకేట్ జనరల్

**విజయవాడ, అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆదారంగా నమోదు చేసిన కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయకు వస్తున్నట్లు అడ్వోకేట్ జనరల్: దమ్మలపాటి శ్రీనివాస్ హైకోర్టు కు తెలిపారు. ముందస్తుబెయిలు కోసం ఊపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా విశాల్ గున్ని తదితరులు దాఖలు చేసిన పిటిషన్లలో పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. అందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 15 కు వాయిదా వేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ పిటిషనర్ల అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించారు. తనపై అక్రమ కేసు బనాయించడంతోపాటు అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు ఈ ఏడాది సెప్టెంబరు 13న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా , విశాల్ గున్ని ఏసీపి కె.హనుమంతరావు, సీఐ ఎం.సత్యనారాయణ,

హైకోర్టు న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో బ్రహ్మకుమారీల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# లడ్డూపై స్వతంత్ర 'సిట్'

>> న్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. మొత్తం అంశాన్ని పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు చెందిన విషయం, దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు. కాబట్టి సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది అని చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన వైకాపా ఎంపీ, టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనపై విజిలెన్స్ విచారణ అంశాన్ని దాచిపెట్టారు. విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకు ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విక్రమ్ సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపైం కేంద్ర తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30 కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దేశ సర్వోన్నత న్యాయస్దానం ఆదేశాలను అనుసరించి నూతనంగా స్వతంత్ర విచారణ కోసంగా సిట్‌ను ఈ రాత్రికే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది.

# 175 మైక్రో పార్కులు

>>చంద్రబాబునాయుడు తెలిపారు.గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు.రైతులకు ధాన్యం సేకరణ సొమ్ము చెల్లింపులోనూ తీవ్ర జాప్యం చేశారని దీని వల్ల అన్న దాతలు ఇబ్బందులు పడ్డారని సీఎం అన్నారు. వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను తీవ్ర ఇక్కట్ల పాలుచేశారని సీఎం అన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు.పౌరసరఫరాలు,ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు,ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ , సివిల్, సప్లైశాక, మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పని చేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. . గత తెలుగుదేశం హయాంలో రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేవాళ్లమని, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించాలని అన్నారు. బియ్యం డోర్ డెలివరీ అంటూ చేపట్టిన విధానం కూడా లోపభూయిష్టంగా సాగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని వీధి చివర వాహనం పెట్టి మాత్రమే పంపిణీ చేశారని అధికారులు సీఎంకు వివరించారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9260 వాహనాలు కొనుగోలు చేశారని అయితే ఆ లక్ష్యం నెరవేరలేదని అధికారులు చెప్పారు. ఈ వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్‌కు వాడుకున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటి విషయంలో ఎలా వ్యవహరించారు. రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై పలు ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూములు విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కొ తీసుకురావాలన్నారు. శ్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు.ఎంఎస్ఎంఈ నూతన పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేస్తూ ఈ విధానం ద్వారా యువత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.ఒక కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త నినాదంతో ముందుకు సాగుదాం అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశ వ్యవస్థాపక సామర్థ్యాన్ని ఆవిష్కరిద్దామన్నారు.సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలను అంతర్జాతీయ స్థితిలో నిలిపేందుకు రాష్ట్రస్థాయిలో అయిదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేద్దామన్నారు. 1.75లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రాష్ట్రంలో 175 మైక్రో పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు.ఆయా సమీక్షల్లో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్,.టీజీ భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

>>యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, మంత్రి రామనారాయణరెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం,చిత్రపటం బహుకరించారు. కాగా ముఖ్యమంత్రి కార్యక్రమంలో తొలినుండి మీడియాను పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అత్యుత్సాహంతో దూరం చేసి భక్తులను ఇబ్బందులుకు గురిచేసింది. చంద్రబాబు కార్యక్రమంలో ఇది వరకు ఎప్పుడూ లేనంతగా అధికారులు ఓవర్ యాక్షన్ చేయడం కొసమెరుపు.

## దర్యాప్తునకు సహకరించండి

>> సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నోటీసు నిబంధల ప్రకారం నేను రక్షణ పొందకుండా అడ్డుకునేందుకు హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారు. నేను అమాయకుడిని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటాను. ముందస్తు బెయిలు మంజూరు చేయండి అని పిటిషన్‌లో సజ్జల పేర్కొన్నారు.

# పెద్దశేషునిపై పరమాత్ముడు అభయం

## తొలివాహనసేవలో సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం రాత్రి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు. రాత్రి 9గంటలకు వాహనమండపంవద్ద పెద్దశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకున్న అక్కడ నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు తొలివా హనసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు.

## ఇద్దరు మృతి ?

>> గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇదే విషయమై పాచిపెంట పీహెచ్‌సీ వైద్యాధికారి జీవి రమణను వివరణ కోరగా ఇరువురూ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారే తప్పించివాంతులు, విరోచనాలతో కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి విజయ పార్వతి విశ్వనాథ పురం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రవినాయుడు

>> శాప్ చైర్మన్ తెలిపారు. ప్రతి సోమవారం శాప్ కార్యాలయంలో విడిగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎండీగిరిష, మంత్రి కొల్లురవీంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

>>జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా తిరుపతిలో 227 అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 40 దుకాణాలు నోటిపై చేసింది.

# 36 మంది నక్సల్స్ హతం

>> బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు సమావేశం అయిన ప్రాంతానికి చేరుకోవడంతో భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు కాల్పులకు దిగడంతో ప్రతిగా భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురు మధ్య సుమారు రెండు గంటలకు పైగా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన పోలీసులు 36 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. ఒక ఏకే47, ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందుగుండి సామాగ్రి నిత్యావసర వస్తువులు లభించాయి. ఈ ఎదురుకాల్పుల్లో మరికొంతమంది మృతిదేహాలు లభించే అవకాశం ఉందని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ మీడియాకు తెలిపారు. తప్పించుకున్న మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మరికొంతమంది గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజీ ఐజీ సుందర్‌రాజ్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షి స్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు మండలం అయిన ఎటపాక మండలంలో మావోయిస్టు వాల్‌పోస్టర్‌లు కలకలం రేపాయి.

# సుప్రీం కోర్టు తీర్పును జగన్ వక్రీకరించారు: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,అక్టోబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తిరుమల ప్రాశస్త్యం గురించి గతంలో ఎప్పుడైనా మాట్లాడారా?నెయ్యి టెండర్ల విధానాన్ని సర్వనాశనం చేశారు. వైకాపా పాలనలో తిరుమల అపవిత్రమైంది. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందని కొండకు వెళ్ళని వ్యక్తి జగన్.వెంకన్నను నమ్ముతున్నానని ఒక్క మాట కూడ చెప్పలేదు. తిరుమలలో అద్భుతమైన వ్యవస్థను కాపాడారా? తిరుమల వెళ్లేందుకు బద్ధకించి ఇంట్లోనే ఆలయం సెట్ వేశారు. సుప్రీం ఆదేశాలను వక్రీకరించగల సమర్థుడు జగన్.తీర్పు కాపీ రాకముందే ప్రెస్‌మీట్ పెట్టి వక్రీకరించారు.



జగన్ చెప్పేవన్నీ జనం నమ్ముతారను కోవడం ఆయన భ్రమ.విచారణ పూర్తయితే దోషులు బయటకు వస్తారు అని కేశవ్ అన్నారు.గత ప్రభుత్వం అందిన కాడికి అన్ని రంగాల్లో ఆర్థిక అరాచకత్వానికి పాల్పడిందన్నారు.తిరుమల తిరుపతి దేవస్దానంలో ప్రభుత్వ అతి జోక్యం చేసుకుందన్నారు.దేవుడి విషయంలో రాజకీయాలు వద్దని సుప్రీం కోర్టు మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించిందను కుంటున్నామన్నారు.మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో దుర్మార్గాలకు ఆజ్యుడు.ఆయనకు నీతినిజాయితీ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదన్నారు.మత విద్వేషాలు రెచ్చగొడుతుంది జగన్‌నా,ఆయన పార్టీనేతలా ప్రభుత్వమా? అలోచించాల న్నారు. నెయ్యిలో కల్తీ జరిగింది కాబట్టే సీఎం చంద్రబాబు ఆ దిశలో వ్యాఖ్యానించారన్నారు. అది ఎలా అసత్యమో జగన్ నిరూపించాలన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ లో ఆయన పోస్ట్ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ ఏపీ పోలీస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ సభ్యులతో సిట్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం.

సత్యమేవ జయతే ఓం నమో వెంకటేశాయ అని సీఎం పేర్కొన్నారు.

## రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితోనే మత విశ్వాసాలను ఎలా రెచ్చగొట్టారో సుప్రీం కోర్టు అర్ధం చేసుకుందని మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు లడ్డూ విషయంలో రాజకీయ నాటకాల చేయవద్దని గట్టిగా వ్యాఖ్యానించిందన్నారు.ఇంత జరిగినా టీడీపీ ఇప్పటికి లడ్డూ కల్తీ అంటూ అసత్య ప్రచారం సాగిస్తుందన్నారు.టీడీపీ నేతల నిజ స్వరూపాన్ని సుప్రీం కోర్టు ఎత్తిచూపింది, చంద్రబాబు రాజకీయ దురుద్దేశాలు ఎలా ఉంటాయో ఇప్పుడైన గ్రహించాలన్నారు.జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసినట్టుగా చంద్రబాబు అసత్య ప్రచారం చేసారన్నారు.ఈ విషయంలో



న్యాయస్దానం ఆయనకు మొట్టి కాయలు వేసింది. చంద్రబాబు స్వయంగా వేసుకున్న సిట్‌ను సుప్రీం కోర్టు రద్దు చేసిందన్నారు. దేవుడంటే భక్తి ఉంటే ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. చంద్రబాబుకు భయం, భక్తి రెండు లేవు,ఆయనకు అవి ఉంటే ఇప్పటికైనా పశ్చాత్తాపం రావాలన్నారు.చెప్పిన అబద్ధాన్నే మళ్ళీ చెబుతున్నారు. ఇప్పటికి టీడీపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు.

## పాక్‌లో ఇంటర్నెట్‌సేవలు బంద్

**ఇస్లామాబాద్, అక్టోబరు 4:** పాకిస్థాన్ వ్యాప్తంగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కి మద్దతుగా ఆయన విడుదలను కోరుతూ పెద్ద ఎత్తున ఆందోలనచేసే అవకాశం ఉండటంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లుచేసింది. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులురాజధాని ఇస్లామాబాద్‌లోకి రాకుండా నిరోధించేందుకు శుక్రవారం బందో బస్తు నియంత్రణ చర్యలుచేపట్టారు. అంతేకా కుండాఇంటర్నెట్ సేవలు కూడా బంద్‌చేసారు.

# రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్

>> ట్లపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలుగుదేశం ఎంపీలు కేశినేని శివ నాథ్(చిన్ని) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,పంచలింగాల నాగరాజుతో అరుణ్‌కుమార్ సమావేశమయ్యారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించి 73 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటివరకు 257 ఆర్‌యూబీలను తొలగించాం. రైళ్లు ఢీ కొట్టకుండా ఏపీలో నిర్ణీత కిలోమీటర్ల మేర కవచ్‌ను అమలు చేస్తున్నాం. గతేడాది 35 రైల్వే ప్రవేశపెట్టగా వాటిలో 6వందేభారత్ రైళ్లున్నాయి. 2024-25 రైల్వే బడ్జెట్‌లో ద.మ.రైల్వేకి రూ.9154 కోట్లు మంజూరయ్యాయి. రాజధాని అమరావతి కోసం ఎర్రుపాలెం అమరావతి నంబూరు రైల్వే లైన్ సర్వే పూర్తైంది. రైల్వే బోర్డు ఆమోదం తెలిపి నిధులు కేటాయించగానే కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తాం. ఎంపీలతో సానుకూల వాతావరణంలో సమావేశం జరిగిందని వారు ఇచ్చిన ప్రతిపాదనలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్తానన్నారు. విజయవాడలో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో కమిటీ నియమించామన్నారు. మచిలీపట్నం బాపట్ల రేపల్లె లైన్ కోసం ఎంపీలు ప్రతిపాదనలు ఇచ్చారన్నారు.

విజయవాడలో ప్రధాన స్టేషన్‌ను అనుబంధంగా శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేస్తామని వాటిలో ప్రధానంగా గుణదల, రాయనపాడు స్టేషన్లను శాటిలైట్ స్టేషన్లుగా అభివృధి చేస్తున్నామని జీఎం తెలిపారు.

# మాజీ ఎంపి నందిగం సురేష్‌కు బెయిల్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల మాజీం ఎంపీ నందిగం సురేష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగినదాడి కేసులో బాపట్ల మాజీ ఎంపీకి హైకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. సురేష్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. అయితే మాజీ ఎంపీ సురేష్‌పై ఉన్న హత్య కేసుపై తుళ్ళూరు పోలీసులు పీటీ వారెంట్‌ను దాఖలు చేశారు. తుళ్ళూరు పోలీసులు వేసిన పీటీ వారెంట్‌కు ట్రయల్ కోర్టు అనుమతించింది.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి,
స్వాతి రా.9.02,
వర్జ్యం రా.3.45-5.32
దు.ఉ.6.06-7.42,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.15-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**కర్కాటకం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుందును.

**సింహం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.వస్తు,వస్త్రాలాభాలు.

**కన్య :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 757704
2nd Prize Rs.7000/- 25810
3rd Prize Rs.3500/-
05054 07161 19146 19855 25468
31880 68407 68817 73545 94909
4th Prize Rs.200/-
0403 0818 0836 4298 4590
4728 7582 9070 9071 9791
5th Prize Rs.100/-
0104 1257 2251 4154 4839
4865 5995 6704 9379 9498
6th Prize Rs.50/-
0039 1281 4047 5301 6771 8520
0087 1439 4089 5344 6787 8555
0113 1648 4210 5565 6789 8568
0125 1683 4306 5783 6816 8706
0258 1762 4337 5921 7055 8858
0311 1863 4362 5950 7098 8899
0312 2099 4417 6025 7118 8904
0333 2185 4572 6074 7174 9496
0381 2343 4635 6113 7361 9552
0481 2765 4639 6180 7503 9568
0585 3008 4642 6295 7565 9796
0646 3261 4976 6368 7623 9799
0695 3275 5076 6472 7803 9833
0730 3474 5116 6540 7883 9955
0936 3509 5244 6614 8246 9964
0998 3712 5272 6652 8353
1106 3808 5292 6697 8498

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 813018
2nd Prize Rs.7000/- 79137
3rd Prize Rs.3500/-
02765 06857 08800 09788 29537
34464 43021 47806 51524 79362
4th Prize Rs.200/-
0339 2261 2426 5625 6947
7034 7884 8027 8748 9533
5th Prize Rs.100/-
0477 0596 1394 1797 3755
5052 7056 8036 9051 9861
6th Prize Rs.50/-
0084 1504 3080 5129 7088 8109
0090 1518 3214 5436 7097 8293
0179 1618 3302 5453 7223 8578
0405 1655 3381 5486 7252 8701
0582 1720 3489 5509 7287 8923
0681 1726 3513 5674 7389 8959
0718 1905 3634 5786 7421 9021
0755 2282 3772 5798 7431 9023
0813 2350 4204 6041 7436 9030
0821 2371 4305 6114 7566 9199
1006 2372 4418 6322 7613 9274
1111 2665 4430 6477 7622 9308
1116 2725 4542 6550 7732 9605
1151 2804 4720 6665 7744 9748
1175 2882 4734 6842 7843 9883
1364 2901 4743 6908 7864
1459 2997 5070 7059 7974

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 461381
2nd Prize Rs.7000/- 98039
3rd Prize Rs.3500/-
13395 13926 21008 38457 63553
67747 72861 75352 83468 92961
4th Prize Rs.200/-
0275 3161 3580 4095 4478
5733 6463 7873 7880 8784
5th Prize Rs.100/-
1177 2940 3656 3705 4040
5457 5796 6293 7622 8198
6th Prize Rs.50/-
0040 1334 3505 5424 6965 8380
0110 1379 3545 5512 6976 8382
0122 1884 3654 5672 7198 8446
0157 1937 3682 5756 7213 8606
0400 1954 3683 5771 7396 8754
0449 1998 3998 5893 7407 8842
0596 2141 4053 5910 7420 8881
0639 2265 4185 5960 7447 8902
0662 2354 4266 6207 7588 9025
0727 2418 4444 6247 7771 9036
0806 2618 4511 6329 7787 9140
0837 2688 4680 6336 7823 9427
0871 2868 4759 6343 7857 9486
1129 2890 5046 6376 7936 9539
1221 2943 5059 6632 8116 9961
1222 3169 5244 6703 8224
1237 3463 5263 6836 8257

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 577638
2nd Prize Rs.7000/- 67559
3rd Prize Rs.3500/-
01637 22333 23909 37261 55091
56168 58214 63292 64658 95384
4th Prize Rs.200/-
1520 1617 2719 4420 6292
7523 8022 8272 8690 8991
5th Prize Rs.100/-
0094 0642 4540 4813 7137
8966 9235 9261 9346 9364
6th Prize Rs.50/-
0122 1842 4260 5843 7339 8993
0146 2131 4322 5961 7368 9021
0165 2254 4580 6110 7380 9076
0179 2520 4608 6122 7396 9122
0240 2571 4628 6224 7507 9145
0339 2588 4924 6397 7750 9317
0409 2725 5094 6548 7772 9377
0414 2780 5133 6660 7816 9466
0790 2845 5170 6673 8006 9623
0915 3086 5228 6678 8129 9625
0942 3186 5325 6764 8230 9775
0982 3336 5399 6794 8303 9882
1420 3468 5461 6916 8361 9921
1490 3650 5671 7152 8582 9923
1497 3673 5766 7186 8725 9998
1609 3894 5771 7276 8736
1755 4146 5773 7280 8890

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 296724
2nd Prize Rs.7000/- 83692
3rd Prize Rs.3500/-
10297 20254 45956 55493 68410
71543 78266 80173 88061 96607
4th Prize Rs.200/-
2988 6092 7149 7517 7886
8481 9021 9114 9855 9862
5th Prize Rs.100/-
0129 1051 1335 2427 2597
3537 3932 5776 5859 5897
6th Prize Rs.50/-
0014 1293 2584 3793 6171 8190
0065 1301 2642 3813 6196 8566
0171 1740 2777 3957 6429 8597
0189 1805 2888 4110 6539 8664
0195 1828 2957 4468 6639 8841
0270 1844 3050 4508 6667 8857
0366 1856 3075 4626 6717 8913
0540 1889 3194 4694 6837 8917
0599 2040 3301 4828 6851 9157
0862 2048 3441 4898 6990 9317
0904 2071 3463 5024 7669 9695
1027 2093 3480 5418 7694 9712
1034 2121 3502 5459 7923 9739
1057 2164 3647 5867 7984 9766
1084 2347 3659 5899 8120 9922
1090 2412 3703 6150 8129
1240 2476 3786 6165 8179

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 178582
2nd Prize Rs.7000/- 90897
3rd Prize Rs.3500/-
06877 13026 17669 21226 30291
62539 78108 86165 92487 99104
4th Prize Rs.200/-
1302 1853 2856 4138 4227
4350 4802 7808 8866 9344
5th Prize Rs.100/-
0577 2008 4025 4204 4583
6466 7235 9000 9345 9539
6th Prize Rs.50/-
0011 1435 2918 4433 6321 7928
0217 1633 2930 4867 6406 8318
0327 1804 3178 5069 6535 8377
0364 2076 3311 5098 6701 8532
0443 2136 3468 5149 6732 8569
0474 2146 3603 5193 6818 8580
0508 2322 3617 5230 6841 8691
0648 2408 3656 5231 6993 8756
0784 2515 3684 5374 7228 9040
0788 2699 3767 5440 7320 9054
0829 2707 3779 5478 7356 9106
0871 2736 3873 5764 7388 9287
0936 2749 4014 5841 7422 9654
1056 2759 4029 5885 7489 9734
1280 2805 4054 5920 7827 9869
1317 2872 4385 5923 7884
1325 2877 4409 6234 7918

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 955341
2nd Prize Rs.7000/- 07920
3rd Prize Rs.3500/-
05616 21447 27679 32567 68861
71297 75212 87534 98378 99571
4th Prize Rs.200/-
0194 0323 0996 2365 4147
4932 7028 7105 7186 7486
5th Prize Rs.100/-
0046 0687 1812 2322 2402
2564 3169 3661 5240 7907
6th Prize Rs.50/-
0004 1499 3590 5342 7222 8850
0010 1628 3634 5527 7228 8875
0013 1705 3712 5612 7270 8971
0140 2008 3827 5617 7339 9152
0297 2258 3981 5714 7428 9201
0326 2291 4034 5836 7590 9352
0372 2476 4162 5908 7674 9356
0438 2636 4184 5963 7676 9572
0455 2736 4490 6065 7755 9612
0658 2811 4594 6158 7793 9655
0897 2851 4685 6265 7805 9669
0943 2877 4710 6311 8073 9778
1007 2903 4870 6422 8248 9817
1227 2929 4950 6530 8278 9946
1325 3060 4959 6870 8597 9955
1416 3159 5017 7112 8622
1495 3314 5182 7217 8787

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 156281
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
02792 11564 22570 45272 62989
72872 86262 88524 94353 97115
4th Prize Rs.200/-
1229 4234 4368 5486 5750
6695 7388 9125 9579 9600
5th Prize Rs.100/-
0462 0558 2258 5421 5660
7376 9117 9570 9684 9996
6th Prize Rs.50/-
0195 2011 3657 5417 7162 8582
0198 2112 3681 5504 7198 8783
0270 2141 3763 5509 7278 8859
0274 2334 3793 5622 7297 8878
0326 2563 3918 5700 7587 8918
0337 2606 4309 6056 7613 8974
0341 2621 4452 6148 7758 8980
0412 2632 4497 6167 7771 9382
0576 2728 4584 6173 7786 9602
0586 2863 4731 6187 7882 9621
0780 2975 4782 6282 7898 9675
0996 3069 4814 6365 8025 9820
1199 3256 5049 6394 8147 9870
1275 3402 5178 6527 8273 9889
1285 3472 5183 6541 8448 9941
1557 3532 5246 7042 8464
1670 3540 5264 7071 8580

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 147994
2nd Prize Rs.7000/- 80028
3rd Prize Rs.3500/-
02592 15118 23434 47585 50754
65843 71458 77102 93828 95780
4th Prize Rs.200/-
0054 1525 1552 4161 5365
5812 7502 8193 8330 9502
5th Prize Rs.100/-
1059 2191 2427 3859 4368
5025 5956 7019 8392 8830
6th Prize Rs.50/-
0096 1704 3202 4365 6106 8247
0123 1724 3208 4369 6346 8554
0184 1930 3215 4388 6807 8636
0213 1931 3458 4575 6811 8736
0273 1950 3478 4656 6862 8778
0287 1997 3543 4950 6981 8843
0303 2177 3575 4976 6983 8972
0387 2180 3616 5153 7264 9085
0816 2195 3698 5249 7456 9116
0918 2369 4038 5457 7459 9230
0949 2513 4040 5468 7478 9475
0958 2699 4124 5475 7548 9542
1056 2816 4168 5616 7728 9572
1076 2835 4177 5850 7748 9626
1099 2933 4264 5896 7851 9943
1335 3082 4308 6030 7896
1646 3153 4339 6093 8062

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 653372
2nd Prize Rs.7000/- 48267
3rd Prize Rs.3500/-
14422 16612 16868 31585 45528
52468 58081 78814 85318 97619
4th Prize Rs.200/-
0029 3403 4306 5058 5115
5402 5739 7168 8765 9942
5th Prize Rs.100/-
0727 1223 1688 2008 2296
2362 6494 6529 7275 8960
6th Prize Rs.50/-
0046 1787 3532 5281 6683 8567
0166 1820 3707 5330 6855 8703
0175 1888 3762 5373 6897 8894
0179 1996 3942 5384 6988 8997
0314 2048 4089 5644 7289 9072
0498 2111 4121 5714 7333 9158
0594 2177 4256 5796 7417 9161
0678 2375 4290 5970 7657 9244
0796 2538 4374 6036 7796 9301
0926 2648 4379 6074 7965 9423
1000 2689 4796 6376 8173 9461
1147 2805 4906 6387 8194 9502
1257 3322 4958 6507 8264 9632
1258 3380 4960 6596 8372 9710
1595 3444 5053 6646 8444 9879
1723 3466 5086 6673 8559
1767 3482 5198 6677 8561

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 735345
2nd Prize Rs.7000/- 68202
3rd Prize Rs.3500/-
13859 24856 35697 46120 46635
57407 79229 81319 81972 92561
4th Prize Rs.200/-
0356 0685 1041 1088 1977
1985 3379 4466 8816 8951
5th Prize Rs.100/-
0408 0550 0859 0959 1523
1692 5133 6384 6929 8868
6th Prize Rs.50/-
0032 2097 4521 6073 7555 9218
0171 2206 4551 6139 7613 9280
0173 2257 4574 6194 7879 9295
0180 2356 4662 6215 8121 9348
0208 2436 4947 6639 8317 9376
0226 2661 4954 6886 8404 9439
0572 2755 4964 6920 8523 9490
0598 3094 4973 6923 8543 9522
0650 3365 5189 6958 8595 9676
0658 3456 5221 7024 8597 9684
0997 3980 5237 7116 8696 9718
1511 4061 5279 7120 8699 9845
1619 4217 5542 7176 8797 9901
1643 4238 5676 7194 9090 9959
1689 4251 5753 7369 9106 9960
1751 4252 5905 7505 9196
2050 4477 6060 7527 9207

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 434237
2nd Prize Rs.7000/- 45725
3rd Prize Rs.3500/-
12847 23647 34493 45268 56842
78727 89221 89637 91364 91923
4th Prize Rs.200/-
0311 1388 2471 4430 5731
6033 6761 7830 9131 9814
5th Prize Rs.100/-
0357 0507 1389 2058 2673
2729 3431 3568 6585 9312
6th Prize Rs.50/-
0168 1679 3069 5097 6704 8373
0185 1680 3278 5222 6779 8386
0210 1719 3428 5340 6819 8441
0234 1772 3718 5368 6859 8502
0332 1916 3968 5389 6925 8591
0564 2008 3985 5485 7503 8687
0572 2413 4206 5667 7655 8879
0609 2552 4254 5795 7706 9059
0801 2591 4505 5969 7730 9068
0823 2594 4516 6059 7866 9433
0936 2635 4547 6297 7924 9492
1043 2785 4555 6309 8024 9665
1090 2821 4778 6316 8116 9849
1170 2840 4821 6367 8144 9864
1568 2848 4939 6450 8175 9925
1589 2898 4997 6513 8281
1609 3034 4999 6561 8352

# జెయన్‌టియుకి శ్రీకాళహస్తీశ్వరుని స్కిట్ కళాశాల అప్పగింత



## బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సిఎం చంద్రబాబుకు సాదర స్వాగతం

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు తిరుమలకు వచ్చారు. ఇక్కడ పద్మావతి అతిదిగృహం వద్ద రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, వసతి కల్పన అధికారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.



గుంతకల్లు డార్ఎం కార్యాలయం (ఇమేజ్‌ఫోటో)

## సీమలో 14,850 మంది రైల్వే సిబ్బందికి రూ.24.33 కోట్ల బోనస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 4 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధజలో పని చేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.24.33 కోటలరూపాయల బోనస్‌ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరాపండుగ సమయంలో రైల్వేలో పని చే సే నాన్-గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీ. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్‌ను గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో, శుక్రవారం రైల్వే బోర్డు వేతన సంఘం విభాగం ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్‌పాల్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను (ఆర్‌బిఇ నెంబర్, 91/2024, తేది 04-10-2024) జారీ చేశారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డిఆర్ఎం ఎం. విజయ్‌కుమార్, అదనపు డిఆర్ఎం యం. సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగడాలని వి.రామిరెడ్డిల ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది, రైల్వేలోని 17 విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్‌లలో పని చేస్తున్న దాదాపు 14,850 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల, 33 లక్షల, 30వేల, 242 రూపాయలకుపైగా బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్ సిబ్బంది రేయింబవళ్లు పని చేస్తున్నారు. వీలైనంత త్వరగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్‌ను జమా చేయనున్నట్లు సంబంధిత



## గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు

**తిరుపతి,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మొగలి చెర్లగ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో దేవీనవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించారు. మందిరంలో అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా గాయత్రి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

అమ్మారి నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

### కమిటీ పరిశీలన రాబోవు విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** దేవాదాయశాఖ 1999లో ప్రతిష్టాత్మకంగా ఉమ్మడి తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన ఇంజనీరింగ్ కళాశాల 2019 నుంచి మూసివేసారని అయితే దానికి పూర్వవైభవం తీసుకురావటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, 2023లో జరిగిన నారాలోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్కిట్ పరిస్థితిని పరిశీలించుటకు అనంతపురం జెయన్‌టి యు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో కమిటి ఏర్పాటు చేసారు. ఈ కమిటి శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించి పరిశీలించారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్ రావు, కార్యదర్శి నజీర్, జెయన్‌టియుకు చెందిన రిజిస్ట్రార్ కృష్ణయ్య,జెఎన్‌టియు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఉప ప్రిన్సిపల్ రమణారెడ్డి, స్థానిక ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డిపాల్గొన్నారు.

**మాట నిలుపుకునే ప్రభుత్వం: ఎంఎల్ఏ** :శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గత ప్రభుత్వం ఐదేళ్ళ పాటు పరిపాలించింది కానీ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గురించి పట్టించుకోలేదని అయితే దాంతో కళాశాల ల్యాబ్‌లు మూత పడి తుప్పుపట్టాయన్నారు. తాను



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు

ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన మాట మేరకు ఒక్క సారి యువ నాయకుడు నారాలోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారని ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారన్నారు. ఆ కమిటి నేడు పరిశీలించిందన్నారు. మాట నిలుపుకునే ప్రభుత్వం చంద్రబాబుదన్నారు. ఇంజనీరింగ్ కళాశాల దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఉంది కాబట్టి మూడు దశల్లో అప్పగింత కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పునఃప్రారంభానికి ప్రభుత్వం నిధులు సమకూర్చుటకు నివేదిక అందిస్తామన్నారు. అలాగే రెండవ దశలో దేవస్థానం నుంచి మంచి పనులకు ఎంత వరకు నిధులు అందించగలమో ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 'మానసిక పుత్రిక'అని దానికి పూర్వవైభవం తీసుకు రావటానికి వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మృతులు చిర స్థాయి

అన్నారు.రెండు మూడు నెలల్లో నివేదికలు సిద్ధం చేయ టానికి అ భ్యర్థించా వన్నారు. **జెయన్‌టియు క్యాంపస్ ఇన్స్టిట్యూట్‌గా స్కిట్: కమిటి చైర్మెన్** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను రాబోవు రోజుల్లో జెయన్‌టియు క్యాంపస్ ఇన్స్టిట్యూట్‌గా మార్చటానికి విధి విధానాలు రూపొందించుటకు ప్రభుత్వం తనను కమిటి చైర్మెన్‌గా నియమించారని ఉన్నత విధ్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు వివరించారు. ఈ మేరకు తాను కమిటి సభ్యులు శుక్రవారం కళాశాల ఆవరణలో క్యాంపస్‌ను పరిశీలించామన్నారు.ఇక్కడ భవనాల పరిస్థితి ఏమిటి? వాటి జీవిత పరిస్థితి ఏమిటి? అనేది అధ్యయనం చేసామన్నారు. తాము నివేదికను ప్రభుత్వానికి అందిస్తా మన్నారు. ప్రభుత్వం దేవాదాయశాఖకు పంపుతుందన్నారు. నియమ నిబంధనలకు లోబడి చర్యలు తీసుకుంటామన్నారు. రాబోవు కాలంలో 'అనంతపురం జెయన్‌టియు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల' అని కొనసాగుతుం దన్నారు. అనంతపురంలో ఉన్న అన్ని సదుపాయాలుంటాయని వివరించారు. కళాశాల పరిసరాలు 50 కిలో మీటర్ల వరకు నిరుపేద విద్యార్థులకు సాంకేతిక విద్య అందించే కళాశాల లేదని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి తమ దృష్టికి తెచ్చారని ఈ మేరకు తాము కూడా పరిశీలించా మన్నారు. ప్రస్తుతం ఈ కళాశాలకు ఉన్న ఐదు కోర్సులే కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉందన్నారు.

## ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు, అలంకరణలతో అమ్మవార్లు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. గురువారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న



ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణంలోనూ పరిసరాల్లో వెలసిన అమ్మవారి ఆలయాల్లో విశేషంగా మహిళా భక్తులు పాల్గొంటున్నారు.ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో రద్దీ కనబడింది.శుక్రవారం కావటంతో ఆలయాల్లో మహిళలు విశేషంగా హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ,అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు.ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. సుమారు 108పైగా రకాల బొమ్మలను ఇక్కడ ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు.అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది.అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు.

### బ్రహ్మోత్సవాల వేళ విరిగిన ధ్వజస్తంభం కొక్కి!

**- అపశ్రుతిగా భక్తులు భావన**

**- అపచారం జరగలేదంటున్న టిటిడి**

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలో ఏటా తొమ్మిదిరోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ఇదివరకు ఎన్నడూ చోటుచేసుకోని విధంగా అపశృతి ఎదురైంది. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధమవుతున్న వేళ శుక్రవారం సాయంత్రం జరిగిన ద్వజారోహణం ఘట్టానికి ఆలయం లోపల ఉన్న బంగారు ధ్వజస్తంభంపై భాగాన గరుడపటం వ్రేలాడదీయడానికి వినియోగించే కొక్కి విరిగిపోయింది. దీన్ని ఆ సమయంలో అర్చకులు, ఇంజనీరింగ్ సిబ్బంది గమనించడంతో వెంటనే మార్పుచేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇదీ ఒక అపశృతిగా భక్తులు బావించారు. అయితే టిటిడి అధికారులు మాత్రం తొలిరోజు ధ్వజారోహణానికి ద్వజస్తంభం గరుడధ్వజపటం ఎగురవేసే తాలూకు కొక్కి పాడవడంతో కొత్తది మార్పు చేశామని, ఇదీ అపచారం కాదని తెలిపారు. అంతేగాక ఉత్సవాలకు ముందు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయడం, ఏమైనా భిన్నమైన వస్తువులు వుంటే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి అమర్చడం జరుగుతుందన్నారు. దీన్ని అపచారం జరిగినట్లు చేస్తున్న ప్రచారం నమ్మవద్దని టిటిడి తెలిపింది.

## వైఎస్సార్సీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తా

**- జగనన్న నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు - బూచేపల్లికి బ్రహ్మరథం**

**- వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీ**

**ఒంగోలు, ప్రభాతవార్త** వైసీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తనపై ఎంతో నమ్మకంతో జిల్లా వైఎస్సార్‌సీపీ బాధ్యతలు అప్పగించిన జగన్‌మోహన్‌రెడ్డికి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చీమకుర్తి నుంచి భారీ ర్యాలీతో ఒంగోలు చేరుకున్నారు. అక్కడ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం చర్చి సెంటర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో పాటు మాజీ మంత్రులు, వైసీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నగర వైసీపీ అధ్యక్షులు కటారి శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు పేర్ని నాని, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే



అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కుందురు నాగార్జునరెడ్డి, వైసీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు, మాజీ నెట్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ పలువురు ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు నాకు ప్రోత్సాహన్ని ఇచ్చిన జిల్లా మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మీరందరి సహాయ సహకారాలతో ముందుకు పోతానని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. అధికారంలో లేని సమయంలో కష్టకాలంలో జగనన్న మాటను శిరోధార్యంగా భావించి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని, మీరందరి మద్దత తాడ్పాటును తనకు అందించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జ్‌లు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు వారి విశ్వాసం తాను పొందుతాననే నమ్మకం తనకు ఉందన్నారు. జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్తేజంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేందుకు పార్టీ అధిష్టానం, జిల్లా నాయకత్వం పని చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వంపై పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందులో ఇబ్బందులు, ప్రలోభాలు, కేసులు ఉంటాయన్నారు. పోరాటంలో నష్టపోయిన ప్రతి ఒక్కరూ వైకాపా అన్ని విధాల తోడుగా ఉంటుందన్నారు. అందరం కలిసి పని చేసి రానున్న ఎన్నికల్లో గెలుచుకుందామన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం:మాజీ టిటిడి ఛైర్మన్లు వైవి, భూమన

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే వివాదంపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఫైవ్‌మెన్ కమిటీ విచారణ చేయాలని ఆదేశించడం స్వాగతిస్తున్నామని టిటిడి మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. వాస్తవాలు ఇప్పుడు వెలుగులోకి వస్తాయన్నారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ గవాయ్ ఇచ్చిన తీర్పు సిబిఐ నుండి ఇద్దరు అధికారులు, రాష్ట్ర పోలీసుశాఖ నుండి ఇద్దరు అధికారులు, ఎఫ్ఎస్ఎఐనుండి ఒకరు విచారణకు నియ మించడం శుభపరిణా మమ న్నారు. రాష్ట్ర పోలీసు అధికారులతో నియమించిన సిట్ దర్యాప్తుతో నిర్ధోషులను ధోషులుగా చూపించే అవ కాశం ఉందనే అను మానాలు దానికి వ్యతిరేకించామన్నారు. తాను ఛైర్మన్‌గా ఉన్నపుడు ఏఆర్ డైరీనెయ్యి సర ఫరా చేయాలేదని భూమన, వైవి స్పష్టం చేశారు. కాగా ఇప్పుడు నియమితులైన ఫైవ్‌మెన కమిటీ త్వరలోనే పూర్తి స్థాయిలో ఏర్పాటై విచారణ చేయనుంది. భక్తుల విశ్వాసాలతో ముడిపడటం, రాజకీయాల కతీతంగా విచారణ చేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు.





# తిరుమల సమాచారం



## గరుడధ్వజపటం ఊరేగింపుతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**- వైభవంగా ధ్వజారోహణం**

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు సకలదేవతలను ఆహ్వానిస్తూ గరుడధ్వజపటం ఊరేగిన అనంతరం శుక్రవారం సాయంత్రం ఆలయంలోపల ధ్వజస్తంభంపై అధిరోహింపజేశారు. దీంతో తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులను ఆహ్వానిస్తూ ఆలయ మాఢవీధుల్లో గరుడుడు ఊరేగాడు. వేంకటేశ్వరుని వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్ని"గరుధ ద్వజపటం"అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్ప స్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య బంగారు ధ్వజస్తంభంపై ఎగురవేశారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ఆరంభం జరిగింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం(పెసరపులగం)నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. టిటిడి ఇఒ శ్యామలరావుకంకణభట్టర్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్ దీక్షితులు, విఎస్ఒ సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

### భక్తుల సౌలభ్యంకోసం అధునాతన వంటశాలలు

**- నేడు సిఎం చంద్రబాబు ప్రారంభం**



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తమ కోర్కెలు, కష్టాలు చెప్పుకుని దేవుని ఆశీస్సులందుకోవడానికి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత మెరుగ్గా,నాణ్యతగా అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా నూతనంగా ఆధునీకరించిన వంటశాలలను శనివారం ఉదయం సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. పాంచజన్యం విశ్రాంతి భవనం, వకుళమాత విశ్రాంతి భవనాల్లో అధునాతన పరికరాలతో వంటశాలలను తీర్చిదిద్దారు. ఇక్కడ అవసరమైన అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా నాణ్యతగా తయారుచేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. సిఎం చంద్రబాబు ప్రారంభించే ఈ వంటశాలలను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు తనిఖీ చేశారు.

### తిరుమలేశుని బ్రహ్మోత్సవ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయండి

**- టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు, వెంకయ్యచౌదరి**



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని మరింతగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు విస్తృతంగా అందించేందుకు మీడియాపాత్ర అమోఘమని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలేశుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు అవసరమైన మీడియా సెంటర్ శుక్రవారం ఉదయం రాంభగీచా అతిధిగృహంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తొమ్మిది రోజులు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల విశేషాలను, వైబవాన్ని మరింతగా భక్తులకు చేరవేయాలని కోరారు. టిటిడి భక్తులకు అందజేస్తున్న పలు యాత్రికుల సౌకర్యాలను బయటి ప్రపంచానకి విస్తృతంగా తీసుకెళ్ళడంలో మీడియాపాత్ర ఉందన్నారు. మీ అమూల్యమైన సేవలను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు కల్పించామన్నారు. దేవుని చెంతకు రాలేని భక్తులకు కన్నుల పండువగా నిర్వహించే ఉత్సవాల వైభవాన్ని తెలియేయజేయడంలో మరింత విస్తృతంగా కృషి చేయాలని కోరారు. అనంతరం కల్యాణవేదికవద్ద ఏర్పాటుచేసిన ఫలపుష్ప ప్రదర్శనశాలను, స్వామివారి చిత్రమాలికల ప్రదర్శన ప్రారంభించి వీక్షించారు.

### భక్తిశ్రద్ధలతో భక్తులకు సేవలందించండి

**- శ్రీవారిసేవకులతో టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే అశేష భక్తులకు ఇతోదిక సేవలందించడంలో శ్రీవారిసేవకులు భక్తిశ్రద్ధలతో మరింత చక్కగా సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు హితవు చేశారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారిసేవకుల సేవలనుమరింతగా అందించాలని సూచించారు. శ్రీవారిసేవకుల సేవలపై శుక్రవారం ఉదయం ఆస్థానమండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి సేవకుల సేవలు గురించి పలు సూచనలుచేశారు. శ్రీవారిసేవకులు భక్తుల్లో భగవంతుని దర్శిస్తూ అత్యంత భక్తి,అంకితభావంతో, క్రమశిక్షణతో సేవలను అందించాలని కోరారు.

వార్త

కోరికలు తీర్చుకునేందుకు, పనులు సానుకూలమయ్యేందుకు దైవాన్ని కొలిచే భక్తి భక్తికాదు. మనసును దైవమందు నిలపడానికి చేసే ప్రయత్నమే భక్తి.

-ఆర్. స్టీలీ

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గుర్చి మన రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, పెడుతూనే ఉన్నారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగుతూనే ఉంది.కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత రెండు, మూడు నెలలుగా విజృంభించిన విషజ్వరాలు ముఖ్యంగా సన్నజనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. నిన్న, మొన్నటివరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోతున్నాయి. గుండెజబ్బులకు వయసుతో తేడా లేకుండా చిన్నాపెద్ద అందరూ గురవుతున్నారు.వ్యాధి నిర్ధారణ కోసమే వేలాది రూపాయలుఖర్చు చేయాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు.గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల జ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో తదితర విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు.ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియనివి కావు. అయినా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? పరిశీలించాల్సిన సమయం ఇది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు అర్థాకలితో అలమటించేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి.నీటి, వాయు కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ వస్తుందంటే కొన్ని నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ఢిల్లీలో వాయుకాలుష్యం కారణంగా గత యేడాది పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీయే కాదు భారత దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. దీనికితోడు వాహన కాలుష్యం కూడా తోడవుతున్నది. అన్నింటికంటే మించి కేన్సర్ వ్యాధి మానవాళిపై పంజావిసరడం ఆందోళన కలిగిస్తున్నది. దీనిబారిన పడి లక్షలాది మంది ఆర్థికంగా చితికిపోతుంటే మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందకప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.దేశంలో 2022లో పధ్నాలుగులక్షల అరవైనాలుగువేల కేన్సర్ కేసులు నమోదు కాగా అది మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్భైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. యాభైయేళ్లు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండడానికి వారి జీవనశైలి, సంబంధిత అలవాట్లే ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను జీవన శైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్‌బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మరొకపక్క పెరుగుతున్న ధూమపానం కూడా ఈకేన్సర్‌ను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. సిగరెట్ పొగ పీల్చేవారే కాదు, వారు పీల్చి వదిలిన పొగను పీలుస్తున్న చుట్టుపక్కల వారికి కూడా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అయితే దీనిపై సమగ్రమైన అవగాహన పెంచేందుకు అంతగా కృషి జరగడం లేదనే చెప్పొచ్చు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హానికలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా చెప్పుకునే పాలక పెద్దలు ఈ ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి.ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి.వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాలి. ప్రధానంగా ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ వైఖరిని విడనాడాలి. మరొకపక్క ప్రభుత్వ వైద్యరంగంలో మౌలికవసతులను కల్పించడంతోపాటు అవసరం మేరకు డాక్టర్లను, సిబ్బందిని నియమించాలి.

# పొల్లుమాటలతో దిగజారుతున్న ప్రతిష్ట

ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమనుకోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది.

దామెర్ల సాయిబాబ

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. ఒకవేళ విరిగినా చికిత్స చేయించుకొని బతికించుకోవచ్చు. కానీ మాట జారితే వెనక్కి తీసుకోలేం. ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాధ్యతలు, అంతస్తులు అధికారం పెరిగేకొద్దీ మాట లకు విలువ పెరుగుతుంది. వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. ఎవరు ఎంత రెచ్చగొట్టినా, ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా కీలక బాధ్యతలు నిర్వహించే వ్యక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించాలి.బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఇటీవల కొందరు నేతల మాటలకు అదుపు లేకుండాపోతున్నది. ఏమి మాట్లాడుతున్నారో, ఎలాంటి భాష మాట్లాడుతున్నారో వారికే తెలియ కుండాపోతున్నది. కీలక పదవుల్లో ఉన్నవారు సైతం రెచ్చ గొట్టే విధంగా కొన్ని సందర్భాల్లో బూతులు మాట్లాడటానికి కూడా వెనుకాడడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా కొందరు నేతలు వాడుతున్న భాష సభ్యసమాజం తలదించుకునేలా చేస్తుంది. పత్రికల్లో రాయలేని భాష మాట్లాడుతున్నారు. అయితే గతంలో అలాంటి వారు వాడిన భాషను పత్రికలు ప్రచురించకపోవడంతో ప్రజలకు అంతగా తెలిసే అవకాశం లేదు. కానీ ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత యధాతథంగా కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా ప్రసారం అవుతున్నాయి. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో కూర్చోని టీవీ చూడలేని, వినలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సోషల్ మీడియా వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిపోతున్నది. వీరా మన ప్రజాప్రతినిధులు అంటూ ముక్కున వేలేసుకుంటున్న వారెందరో ఉన్నారు. అసలు రాజకీయంగా బూతులు మాట్లాడలేకపోతే నాయకులం కాలేమన్న భావన కొందరిలో పెరిగిపోతుండడం వల్లనే ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.గౌరవంగా బతుకుతున్న మహిళలను కూడా ఈ రాజకీయాల్లోకి లాగుతున్నారు.ఇలా ఒకరినొకరు తీవ్ర పదజాలాలతో వ్యక్తిగతంగాదూషించుకున్న తర్వాత ఏదో సందర్భంలో కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా, ఆహ్లాదకరంగా నవ్వుతూ మాట్లాడుకోవడం చూస్తున్న వారు ఏమనుకుంటారో అనేది ఒక్కసారి ఆలోచించాలి. రాజకీయంగా వేసే అడుగులు, విమర్శలు రాజకీయాలకే పరిమితం కావాలి. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయన్నది, సమీకరణలు ఎలా మారు తాయో, ఎప్పుడు ఏ పార్టీకి కప్పదాట్లకు పాల్పడుతారో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా కూడా నెలకొన్న పరిస్థితులు ఏ పార్టీతో ఎవరు పొత్తుపెట్టు కుంటారో, ఏ పార్టీతో ఒప్పందం చేసుకుంటారో వీటన్నింటి ని మించి రహస్య ఒప్పందాల గూర్చి చెప్పలేని, ఊహించలేని పరిస్థితి. కత్తులు దూసుకున్నవారే కలిసిపోతుంటారు. చొక్కాలు మార్చినట్టుగా పార్టీలు మారుస్తున్న ఈరోజుల్లో నైతిక విలువల గురించి ఆలోచించడంలో అర్థంలేదు. వందలసంఖ్యలో కార్యకర్తలను తీసుకొచ్చి పార్టీ కండువాను కప్పుతున్నారు. ఎంత మందిని తమతోపాటు పార్టీని మార్పించి కండు వాలు కప్పితే అంత గొప్పగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి.పార్టీ నేతలు కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో పార్టీలు మారే సంప్రదాయం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఈ సంస్కృతి కొద్దోగొప్పో ఉంది. ఆనాడు పార్టీలు మార్చాలను కుంటే ప్రజలు ఏమనుకుంటారో, తమను భుజాన పెట్టు కొని మోసిన పార్టీ కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలనే జంకుభయం ఉండేది. సిద్ధాంతపరంగా వ్యతిరేకించి పార్టీలు మార్చిన వారుసైతం కార్యకర్తల సమావేశం

## ఒక్క మాట

ఏర్పాటు చేసివారితో చర్చించి తాము ఎందుకు పార్టీని మార్చాల్సివచ్చిందో వివరించి తామున్న పార్టీద్వారా ఇచ్చిన పదవులను,హోదాలను తృణప్రాయంగా త్యజించి పార్టీని మార్చేవారు. ఇప్పుడు వేళ్లమీద లెక్కపెట్ట గలిగినవారు మాత్రమే ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఈ కప్పదాట్లకు చట్టంలో ఉన్న లొసుగులు కూడా కారణంగా చెప్పొచ్చు.గతంలో పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని అడ్డుకునేందుకు రాజ్యాంగ సవరణే చేశారు. పార్లమెంటు,అసెంబ్లీ సభ్యుల అనర్హత సీట్ల ఖాళీకి సంబంధించి రాజ్యాంగంలోనే 101, 102, 190, 191 అధికరణను సవరించారు. పార్టీ ఫిరాయింపుల నిషేధానికి రాజ్యాంగంలో కొత్తగా పదో షెడ్యూల్డ్‌ను చేర్చారు.ఒకపార్టీ తరపున ఎన్నికైన తర్వాత మరో పార్టీలోకి చేరినా సొంత పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ఓటు వేసినా,విప్‌ను ధిక్కరించి ఓటింగ్‌లో పాల్గొనకపోయినా ఆ సభ్యుడు అనర్హుడవుతాడని పదో షెడ్యూల్డ్ స్పష్టం చేస్తోంది. ఆ తర్వాత అనేక రాష్ట్రాలు పదో షెడ్యూల్డ్ అమలుకు చట్టాన్నిచేశాయి. పదో షెడ్యూల్డులోని ఒక నిబంధన ప్రకారం ఒక రాజకీయ పార్టీ నుంచి శాసన సభకు ఎన్నికైన సభ్యుల్లో మూడోవంతు సభ్యులు విడిపోయి ప్రత్యేకంగా ఒక పార్టీగా ఏర్పడితే వారికి ఫిరాయింపు చట్టం వర్తించదు. కానీ ఈ నిబంధనను అడ్డం పెట్టుకొని కప్పదాట్లు పెరగడంతో దీన్ని అడ్డుకునేందుకు 2003లో 91రాజ్యాంగ సవరణ చట్టంద్వారా తొలగించారు. కానీ ఒక పార్టీ మరొకపార్టీలో విలీనం అయితే మొదటి పార్టీలోని మూడింట రెండువంతుల మంది విలీనానికిఆమోదముద్ర వేస్తే ఆ సభ్యులపై అనర్హతవేటు పడదు. ఇలాంటి లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వాలనే కూల్చివేస్తున్నారు. పదో షెడ్యూల్డ్ కింద తీసుకునే చర్యలపై న్యాయస్థానాలకు విచారణ అధికారం ఉండదని ఆదిలో పేర్కొన్నా అది 368 వ రాజ్యాంగ అధికరణలో రెండో క్లాజుకు విరుద్ధమని సుప్రీంకోర్టు ఆ తర్వాత స్పష్టంచేసింది. మొత్తం మీద ఈ చట్టాలుకానీ నిబంధనలు కానీ ఫిరాయింపులను నిరోధించ లేకపోతున్నాయి. పలానా సభ్యులు పార్టీని ఫిరాయించారని సభాపతులకు తెలియ చేసినా దానిపై ఎటూ తేల్చకుండా నానబెట్టడంతో చట్టం నిరుపయోగంగా మారుతున్నది. స్పీకర్ ఎంతకూ నిర్ణయాలు తీసుకోవడం లేదని, కల్పించుకోవాలని న్యాయ స్థానాలను ఆశ్రయించారు. మణిపూర్‌లో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి బిజెపిలోకి ఫిరాయించిన శాసనసభ్యుడిపై అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ 2017లో స్పీకర్‌కు పలు పిటిషన్లు అందాయి. దీంట్లో జోక్యం చేసుకున్న సుప్రీం కోర్టు నాలుగు వారాల్లో పరిష్కరించాలని స్పీకర్‌ను కోరింది. ఇక తెలంగాణలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయిం చిన ముగ్గురు శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాల న్న పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని గత నెల తొమ్మిదోతేదీన తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అలా జరగకపోతే ఈ వివాదాన్ని తామే సుమోటోగా స్వీకరించి తేలుస్తామని స్పష్టంచేసింది. స్పీకర్లు నిర్ణయం తీసుకోకుండా ఏళ్ల తరబడి కాలం గడపడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. వారికి నిర్దిష్టమైన కాలపరిమితులు నిర్ణయిస్తే సమస్యకుకొంతవరకు పరిష్కారం లభించవచ్చు. ఏదిఏమైనా చట్టాలు ఎన్నిచేసినా ఈ కప్పదాట్లు ఆగడం లేదు.ఆ విషయం అలా వదిలిపెడితే ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమను కోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో పొల్లు మాటలతో తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నారు. చోటామోటా నాయకులు సైతం తమ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. ఇలాంటి భాష వాడినప్పుడు బహిరంగ సభల్లో కేరింతలతో పాటు చప్పట్లు కొట్టవచ్చు. ఆ చప్పట్ల కోసమే కొందరు నేతలు అలాంటి భాషను మాట్లాడుతుండవచ్చు. ఇది సభ్యతా సంస్కారం కాదు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు అలాంటి భాష మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. ఈ దుస్సంస్కృతి గ్రామాలకు కూడా విస్తరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో పెద్దలు ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. ముఖ్యంగా కప్పదాట్లను నియంత్రించేందుకు చట్టాల్లో ఉన్న లొసుగులను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ●

తన ధననష్టాన్ని, తన మానసిక దురవస్థను, తన ఇంట్లోని కలహాల్ని, తనకు జరిగిన మోసాన్ని, అవమానాన్ని రహస్యంగానే ఉంచడం వివేకి లక్షణం.



బైరన్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది. ఇచ్చి పుచ్చుకోవటాలు లేకుండా సంఘజీవితం ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## హద్దులు మీరుతున్న ఆరోపణలు

ఇటీవలకాలంలో రాజకీయ విభేదాలు లక్ష్యంగా చేసుకొని ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో నాయకులు హద్దు మీరుతూ విచక్షణారహితంగా మాట్లాడుతున్న మాటలు వివాదాస్పదం అవటమే కాకుండా సమాజంలో అందరినీ ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా సినీనటులు నాగచైతన్య విడాకులకు కెటిఆర్‌ను ముడిపెడుతూ తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తెలుగు సినిమా పరిశ్రమతోపాటుగా ప్రజలందరూ చర్చించుకోవడంతో తీవ్ర దుమారం రేగింది. ఒక మహిళా మంత్రిగా బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యపదవిలో కొనసాగుతూ కేవలం ప్రత్యర్థులను దూషించడానికి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీడియా కవరేజీల కోసం ఊహాగానాల ఆధారంగా మహిళానటిపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. ఏదైనా విషయాన్ని మాట్లాడేటప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించి మాట్లాడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## దసరాకు ప్రత్యేక బస్సులు నడపాలి

దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. తెలంగాణ ప్రజలకు ముఖ్యమైన పండుగ దసరా కావున ఎక్కువ మంది సొంతూర్లకు వెళ్తారు. అదే విధంగా స్కూల్, కాలేజీ పిల్లలకు సెలవులు ప్రకటించడంతో ఊరిబాట పడుతున్నారు. దీంతో ఎటు చూసినా బస్‌స్టాండ్‌లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. వారి ప్రయాణం సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలంటే సరిపడా బస్సులు నడపాలి. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## ఇంటర్‌లో హిందీ భాష!

మాతృభాష తర్వాత ఎంతో ప్రాధాన్యత గల రాజభాష అయినటువంటి హిందీభాషాపరీక్షల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పాఠాలను తగ్గించడం, ఇరవై మార్కులకే పాస్ మార్కులుగా ఉంచడం సరైనది కానేకాదు. ఇంటర్మీడియేట్‌లో ఏమాత్రం పరిచయం లేని సంస్కృత భాషకు బదులు హిందీని ప్రవేశపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## న్యాయస్థానాల ఆదేశాలు బేఖాతరు

రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులు అధికార దుర్వినియోగానికి, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వైనాలు వెలుగు చూస్తున్నాయి. అలాగే న్యాయస్థానాల ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు. సభ్యసమాజం తలదించుకునేలా పలువురు మహిళలను వేధింపులకుగురిచేశారు. ఇందుకు అప్పటిపాలకులదే పూర్తి బాధ్యత. ఎందుకంటే ఈ అధికారులకు ప్రలోభాలు ఎరవేసి వారుచెప్పిన విధంగా పనిచేసే విధంగా వ్యూహం పన్ని మరీ ఇరికించారు. అలాప్రలోభాలకు లోబడిన అధికారులుఇప్పుడు జైళ్ల పాలయ్యే దుస్థితికి వచ్చారు.ఇప్పటికైనా ఈఅధికారులు అప్పటి పాలకుల అనైతిక, చట్ట విరుద్ధకార్యకలాపాలను వాస్తవాలను వెల్లడించాలి. ప్రస్తుత ప్రభుత్వం నేరాలకు పాల్పడిన సూత్రధారులను, పాత్రధారులనుగుర్తించి కఠినశిక్షలు పడేలాచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రాజకీయ వివాదంగా తిరుపతి లడ్డూ

తిరుపతి లడ్డు వివాదం దాని చుట్టూ తిరుగుతున్న సామాజిక రాజకీయ వివాదాలు మొత్తానికి వెంకన్న బాబు భక్తులకు ఇటు సనాతన ధర్మ ప్రచారకులకు ఆవలంభించే భక్తులకు ఒక విధంగా మనోభావాలకు ఆటంకం కలిగించేలా ఉన్నాయి అనడంలో అనుమానం లేదు. రాజకీయ నాయకులు, సినిమా వాళ్లు కొందరు నాస్తిక వాదులు చేసేటువంటి ప్రసంగాలు, వీడియోలు,ఇన్‌స్టాగ్రామ్‌లు మరింత రెచ్చగొడుతున్నాయి అనడంలో సందేహం లేదు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ చెప్పిన మాటలు మననంచేసుకొని అర్థంచేసుకొనిఏమాతానికైనా సమస్యను పరిష్కరించడంలో అందరి పాత్రఉంటేనే సెక్యూలరిజం అనవచ్చు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## హైడ్రాతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు

నగరంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. జనాభాకి తగిన రోడ్లు కొరవడ్డాయి. జంట నగరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్డు వైడెంగ్ చేపట్టాలి. ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నేటికీ వాటి అమలు కాలేదు. ముఖ్యంగా నగరాలలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. గంటల తరబడి ప్రజల సమయంట్రాఫిక్ జామ్‌లో గడిచిపోతుంది. పెరిగే వాహనాలకు సరిపడ రోడ్ల విస్తరణ లేదు. ప్రభుత్వం తక్షణం నగరంలో రహదారులను విస్తరించాలి. దీనికి హైడ్రాను వినియోగించాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

# మూఢనమ్మకాల నిర్మూలనలో అవగాహన అవసరం

దుంగ జయరాం

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాజిల్లాలోని ఒక గ్రామంలో 15 సెప్టెంబరు 2024నాడు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తోసహా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులను కొట్టి చంపారు. అలాగే ఇదే కారణంతో రాష్ట్రంలో బలోదబజార్ భటపరా జిల్లాలో సెప్టెంబర్ 12నాడు 11 నెలల బాలుడితోసహా ఒక కుటుంబంలోని నలుగురు సభ్యులను హత్య చేశారు. ఇవన్నీ చేతబడి లేదా క్షుద్రపూజ చేస్తున్నారనే అనుమానంతో జరుగుతున్న హత్యలు. ఇవన్నీ మూఢనమ్మకాలు. ఇటువంటి దాడులు లేదా హత్యలను ఆపవలసిన బాధ్యత మనందరి మీద ఉంది.నమ్మకాలు, విశ్వాసాలు మనుషులను అభివృద్ధి పథంలో నడిపిస్తే మూఢనమ్మకాలు మనుషుల పతనానికి కారణమవుతాయి. కొన్ని గ్రామాల్లో చిల్లంగి, బాణామతి, క్షుద్ర విద్యలు వలన ఆయా ప్రదేశాల్లో మరణాలు, పంట నష్టాలు, కుటుంబాలలో మరణాలు లాంటివి జరుగుతాయని అపోహ ఉంది. వీటికి కారణం ఆయా ఊర్లలో ఉన్న వ్యక్తి లేదా కుటుంబం చేతబడి చేశారని నమ్మి వాళ్లపై భౌతికంగా దాడి చేయడమో లేదా హత్య చేయడమో చేస్తూ ఉంటారు. ఈ యేడాది జాతీయ నేర గణాంక సంస్థ విడుదల చేసిన నివేదిక 2022లో క్షుద్రవిద్యలు కలిగి ఉన్నారనో లేదా చేతబడి చేస్తున్నారనో ఒక మూఢనమ్మకంతో దేశవ్యాప్తంగా 85హత్యలు నమోదయ్యాయి. ఇటువంటి మరణాలు 25 నమోదు చేసి ఛత్తీస్‌గఢ్ మొదటిస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 20,జార్ఖండ్‌లో 11,ఆంధ్రప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 3,తెలంగాణ అస్సాం,కేరళలో చెరో ఒకటి ఇటువంటి హత్యలు జరిగాయి.దేశం మొత్తం మీద ఈ కారణాలతో2015 నుండి 2021 వరకు 663 మంది బలయ్యారు. ఇటువంటి హత్యలలో జార్ఖండ్ 19.45,ఒడిశా14.03, ఛత్తీస్‌గఢ్14.93, మధ్యప్రదేశ్ 17.04 శాతాలతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మంత్రి విద్య, క్షుద్ర ప్రేరేపిత నేరాలపై ప్రత్యేకంగా వ్యవహరించే కేంద్రప్రభుత్వ చట్టం ఏదీ మన దేశంలో లేదు. రాఘవ్ లఖన్‌పాల్ అనే యంపి 2016లో ఎంపి మంత్రగత్తెల నిరోధక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినా కూడా ఆమోదం పొందలేదు.కొన్ని రాష్ట్రాలు వారికే పరిమితమైనట్లుగా చట్టాలు చేశాయి. బీహార్ అక్టోబరు 1999లో ప్రివెన్షన్ ఆఫ్ విచ్ (డైన్) ప్రాక్టీసెస్ పేరుతో చట్టాన్ని రూపొందించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 2005లో ఛత్తీస్‌గఢ్,2013లో ఒడిశా, మహారాష్ట్ర 2015లో రాజస్థాన్, 2018లో, 2020లో కర్ణాటక రాష్ట్రాలు తెచ్చాయి. ఇటువంటి దాడులలో పురుషుల కంటే ఎక్కువగా స్త్రీల సంఖ్యే ఎక్కువ. పేదలు, సామాజికంగా వెనుకబడిన కులాలవారు, వృద్ధులు, ఒంటరి మహిళలు గిరిజనులు బాధితులుగా ఉంటున్నారు. నిందారోపణ బాధితులు రాళ్లతో కొట్టి వేతకు, అవయవాల కోతకు,ఉరితీతకు, సజీవంగా దహనానికి గురవుతున్నారు. స్త్రీలపై హత్యాచారాలు కూడా జరుగుతున్నాయి. కొంతమందిపై గ్రామ బహిష్కరణకు కూడా గురవుతున్నారు.వారిలో కొంతమంది మానసిక క్షోభతో ఆత్మహత్యలుకూడా చేసుకుంటున్నారు. పేదరికం, మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, పుకార్లు ప్రచారం, ఆస్తి వివాదాలు వంటివి ప్రధాన కారణాలు. మానసిక ఆరోగ్య సమస్యలు లేదా వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా అజ్ఞానం మూఢనమ్మకాల కారణంగా మంత్రగాళ్లుగా నిందించబడుతున్నారు.నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వలన చైతన్యం ఉండడం లేదు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంవలన ఆయా ప్రాంతాలలో మరణాలు ఎక్కువగా నమోదవుతాయి. ఇటువంటి మరణాలు మంత్రతంత్రాల ఫలితంగా జరుగుతాయనే అపోహపడతారు. మరికొన్ని కారణాలు చూస్తే ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. మహిళల ఆస్తిని హరించడానికి,లైంగిక అభివృద్ధిని నిరాకరించే చోటప్రతీకారం తీర్చుకోవడానికి, చిన్న చిన్న వివాదాలకు మహిళలను శిక్షించడానికి మంత్రగత్తె అని నింద వేస్తున్నారు. 2021లో జార్ఖండ్ ప్రభుత్వం కేంద్ర సహాయంతో ప్రాజెక్టు గరిమాను ప్రారంభించింది. బాధితులకు కౌన్సిలింగ్, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ, జీవనోపాధి అవకాశాలను అందించి వారికి సాధికారత కల్పించడం ద్వారా మంత్రగత్తెలపై దాడులను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ఈ మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించాలి. ఎక్కువగా ఇటువంటి హత్యలు జరిగే గ్రామాలలో మౌలికసదుపాయాలను కల్పించాలి. విద్యా,ఆరోగ్యం, వైద్యసౌకర్యాలు అందుబాటులోకి తేవాలి. పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాలి. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలి.కొంతమంది భూతవైద్యం పేరిటచేసే వ్యాపారులను అరెస్టుచేయాలి. సమాజం దృక్పథాన్ని మూఢనమ్మకాలపై నమ్మకాన్ని మార్చడానికి అవగాహన పెంచడానికి ఈ సమస్యను విద్యార్థుల పాఠ్యాంశాల్లోకి తేవాలి. ●

# పారిశుధ్య కార్మికుల శ్రమశక్తిని గుర్తించలేరా?



మేకిరి దామోదర్

మనదేశ ప్రజానీకం ఆరోగ్యంగా ఆనందంగా అత్తరు సెంట్లు చల్లుకొని ఆదమరిచి నిద్రిస్తుంటే పారిశుధ్య కార్మికులు కోడికూత పొద్దున్నే నిద్రలేచి చెత్తాచెదారం, అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధ మయమైన వాసనలను అత్తరుల్లా పూసుకుంటూ శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు కూడళ్లు పరిశుభ్రంగా కలకలాడుతుంటాయి. అలాంటి వారి సేవలు అనన్యసామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పులేదు. దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజాశ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణప్రధానం అని వందేళ్లక్రితమే గాంధీ పిలుపునిచ్చారు. ప్రజారోగ్యం బాగుండాలంటే ఇల్లువాకిలితోపాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రతపైనే ఆధారపడి ఉంటుంది. అంతేకాదు ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని నొక్కి చెప్పారు. ఆయన ఆవేదనకు మన్నన దక్కడం లేదు. స్వతంత్ర భారతంలో 1981 నాటికిఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి అది కాస్త పారిశుధ్య వసతులు ఉన్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతం చేరింది. ఈ నత్తనడక ప్రగతి వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న 'స్వచ్ఛ భారత్‌కు' శ్రీకారం చుట్టారు నాటి, నేటి ప్రధాని మోడీ. కానీ నిధులు కేటాయించి ప్రచారం, పారిశుధ్య పనులు, మరుగుదొడ్లు నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనేలేదు.'స్వచ్ఛభారత్' కింద నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ల వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం కమిటీ నిరుడు పేర్కొంది. స్వచ్ఛభారత్ పూర్తయిన సందర్భంగా ఈ ఉద్యమం విజయవంతం అయిందని పాఠశాలలో పిల్లలతోపాటు చీపురుపట్టి ఊడుస్తూ ప్రచారం చేశారు. ఈ విజయవంతానికి ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల జీవి



తాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో, పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు.ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యేచెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలుపట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునఃశుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తుంది. మరోవైపు పారిశుధ్య కార్మికులు బతుకుల్లో ఆర్థిక పరిస్థితి మారడం లేదు.తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాలవారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాల్లోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల బతుకుల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో మహానగరాల్లో పారిశుధ్య మురికి పనులు చేస్తున్న కార్మికులు, ఎస్సీ,ఎస్టీ ఓబిసి వర్గా లవారే 92శాతానికిపైగా ఉన్నారు. మురుగు నీరుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రంచేసే సఫాయి (కార్మికు)లు అధికభాగం వారే ఉన్నారు. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిచేస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మూడువేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న 38వేల మంది కార్మికుల్లో 91.9 శాతం మంది ఎస్సీ,ఎస్టీ,ఓబిసిల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్సీవర్గం నుంచి అధికంగా 68.9శాతం మంది ఉండగా, 14.7 శాతం మంది ఓబిసిలు, 8.3శాతం మంది ఎస్టీలున్నారు. ఎనిమిది శాతంమంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు.దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల బతుకులను ప్రజాపాలనలో కూడా మార్చలేకపోతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికులు చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశింప చేసి వారిని ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. పాలకులు వారి వేతనాలు పెంచి ఆ వృత్తి పట్ల గౌరవం, భరోసా, భద్రత కల్పించి వాళ్ల బతుకుల్లో వెలుగు నింపాలి. పారిశుధ్య (సఫాయి) కార్మికులు యాచకులు కాదు. వారి వెలకట్టలేని శ్రమశక్తిని గుర్తించి న్యాయం చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే..

## ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమైనీ



టెహ్రాన్,అక్టోబరు 4: పొరుగుదేశాలపై దాడులు చేస్తూ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయెల్ ఇక ఎంతోకాలం మనుగడ సాగించ లేదని ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ఖొమైనీ అన్నారు.సుమారు ఐదేళ్ల తర్వాత ఆయన శుక్రవారం తన తొలి బహిరంగసభలో పాల్గొన్ని ప్రసంగించారు. వేలాదిగా తరలివచ్చిన మద్దతు దారులనుద్దేశించి టెహ్రాన్‌లోని ఒక మసీదువద్ద ఆయన ప్రసంగంలో ఇరాన్‌పై నిప్పులు చెరి గారు. పాలస్తీనా, లెబనాన్‌లకు మద్దతు పలుకు తున్న ఇరాన్ అధినేత తన ప్రసంగంలో ప్రతి చోటా ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోం దని మూల్యం తప్పదని హెచ్చరించారు. సభలో ఎలాంటిప్రమాదం రాకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. ఆయన పక్కనే అధునాతన తుపాకీని కూడా ఉంచారు. హమాస్ లేదా హెజ్‌బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎంతోకాలం పోరాటంచేయలేదని పేర్కొంటూ మేం అంతా మీతోనే మీవెంటే ఉంటాం అంటూ లెబనాన్, పాలస్తీనాలకు మద్దతునుప్రకటిం చారు. సుప్రీం నేతకు ప్రాణహాని ఉందని హెచ్చరికలు అందుతున్నా ఖొమైనీ తొలిసారి తన ప్రసంగం చేసారు. మంగళవారం నాటి క్షిపణి దాడుల తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. తన ప్రసంగంలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ప్రశంసలతో ముంచెత్తారు. నస్రల్లా మనతో లేకపోయినా ఆయన స్ఫూర్తి, ఆయన నడిచిన మార్గం ఎప్పటికీ మరువలేమని, జియోనిస్టు శత్రువుకు ఆయన నిరంతరం వణుకుపుట్టించిన వ్యక్తి అని అన్నారు. ఆయన అమరత్వం భావితరాలపై ఎంతోప్రభావంచూపు తుందని అన్నారు. నస్రల్లా మరణం వృథాగా పోనీయమని మనమంతా శత్రువుకు వ్యతిరేకంగా పోరాటంచేయాల్సిందేనని ఖొమైనీ చెప్పారు. హెజ్‌బొల్లా ఒక వృక్షాన్ని ఆశీర్వదిం చారని, ఈ మొక్క మహావృక్షంగా నస్రల్లా నాయకత్వంలో పెరుగుతుందని అన్నారు. లెబనాన్‌లోని రక్తమోడుతున్న ప్రజ లందరికీ ముస్లిం సమాజం రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని లెబనాన్ జీహాద్‌కు మద్దతివ్వాలని, అల్‌అక్సా మసీదుకోసం పోరాడాలని కోరారు. అక్టోబరు ఏడోతేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి సరైనదేనని ఆయన అన్నారు. లెబనీయులు, పాలస్తీనీ యన్లకు వ్యతిరేకంగా వారి హక్కులను కాలరేచే అంతర్జాతీయ చట్టం ఏదీ ఇప్పటివరకూ లేదు అన్నారు. శుక్రవారం ప్రార్థనల తర్వాత నస్రల్లా కోసం నిర్వహించిన ప్రార్థనలు ముగింపుకుని ఆయన బహిరంగసభకు వచ్చారు. ఇజ్రాయెల్ అమెరికాకు ఒక ఆటవస్తువుగా ఉపయోగపడు తోందని, ఈ ప్రాంతంలోని భూములు, వనరులపై నియంత్రణకోసం అమెరికాచేస్తున్న కుట్రలో ఇజ్రాయెల్ పావుగా పనిచేస్తోందని అన్నారు. జియోనిస్టులు, అమెరికన్లు కలలు కంటున్నారని, ఈ జియోనిస్టు సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని అన్నారు. జియోని స్టులకు ఎలాంటి మూలాలు లేవని అస్థిరమైన దని, అమెరికా మద్దతువల్ల మాత్రమే కొనసాగు తోందన్నారు. ఇరాన్ అత్యున్నత నేతగా ఉన్న ఖమేనీ తమ దేశం ఇజ్రాయెల్‌పై 180కిపైగా క్షిపణులు దాడిచేసిన మూడురోజుల తర్వాత ప్రజల్లోకి వచ్చారు. 2020 జనవరిలో చివరిసా రిగా ఇరాన్ అధినేత శుక్రవారం ప్రార్థనల్లో పాల్గొన్నారు. రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసి సొలెమానీని హత్యకు నిరసనగా ఇరాక్‌లోని అర్బేస్‌పై క్షిపణి దాడి అనంతరం చివరిసారి ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు. తిరిగి మళ్లీ మొదటిసారి ఆయన నస్రల్లా ప్రార్థనలు చేసి బహిరంగ సభలో పాల్గొన్నారు. హమాస్, హెజ్‌బొల్లా రెండు గ్రూపులకు ఇరాన్ సంపూర్ణ మద్దతునిస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌కు దక్షిణం, ఉత్తరం వైపులలో ఉన్న ఈ రెండుగ్రూపులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పోరు సలుపుతున్న సంగతి తెలిసిందే.



# రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా 3వ అంతస్తు నుంచి దూకేసిన డిప్యూటీ స్పీకర్

## ఆయనతోపాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా..

ముంబయి, అక్టోబరు 4:మహారాష్ట్ర సచివాల యంలో అనూహ్యసంఘటనలు చోటుచేసుకుని ఉద్రిక్తతలకు తావిచ్చింది.మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్ మరో ఇద్దరు ఎమ్మె ల్యేలు సచివాలయం మూడో అంతస్తునుంచి కిందకి దూకి తమ నిరసనను తెలిపారు. ఒక సామాజిక వర్గాన్ని షెడ్యూల్డు జాతుల జాబి తాలో చేర్చడంపై వీరంతా నిరసన తెలిపారు. బిజెపి ఎంపి కూడా వీరినిరసనకు మద్దతు తెలి పారు. అయితే సచివాలయం మూడో అంతస్తు నుంచి కిందికి దూకేసినా సేఫ్టీనెట్ ఉండటంతో ప్రాణహానిజరగలేదు. 2018లోనే ఇలాంటి ఘటనలు కొన్ని జరగడంతో ఆటోట్లో అన్ని అం తస్తులకు సేఫ్టీనెట్ ఏర్పాటు చేసారు. అజిత పవార్ వర్గానికి చెందిన జిర్వాల్ డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారు. అదేపార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మె ల్యేలు మంత్రాలయంలోని మూడో అంతస్తు నుంచి దూకేసారు. ధంగార్ కులాన్ని ఎస్టీ జాబి తాలో చేర్చడాన్ని వారు తీవ్రంగా వ్య తిరేకిం చారు. అంతకుముందు కొందరు గిరిజన ఎమ్మె ల్యేలు కూడా మంత్రాలయ కాంప్లెక్స్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు అజిత్‌పవార్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు పాల్గొన్న కేబినెట్ సమావేశం బయట గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. దంగార్ కులస్తులు ప్రస్తుతం రాష్ట్రం లో ఓబిసి కేటగిరీలో ఉన్నారు. సోలాపూర్ జిల్లాలో ఈ కులస్తులు సుదీర్ఘకాలంగా తమ కులాన్ని ఎస్టీ కేటగిరీలో చేర్చాలని డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. దంగడ్‌లతో తమ కులం కూడా సమానమేనని ఉండవల్లనే ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఇప్పటికే దంగడ్ కులాన్ని రాష్ట్రాల్లో ఎస్టీజాబితాలో చేర్చా రని తమకులాన్ని కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ధంగడ్ కులంకోసం ఏ క అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు న్నారని వారికి తమకు అభ్యంతరంలేదని, అయి తేఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నట్లు నిరసన ఎమ్మెల్యేలు ప్రకటించారు.

# మొయిజ్జు నాలుగురోజుల భారత్ పర్యటన



న్యూఢిల్లీ, అక్టోబరు 4: మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ఈనెల ఆరునుంచి పదో తేదీ వరకూ భారత్‌లో పర్యటించనున్నారు. అధ్యక్షు డుగా మళ్లీ ఎన్నికైన తర్వాత మొయిజ్జు మొదటి సారి భారత్‌లో పర్యటిస్తున్నారు. గతంలో ఈ ఏడాదిజూన్‌లో ఆయన భారత్‌కు వచ్చారు ప్రధానిమోడీ, కేబినెట్‌మంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా వచ్చారు. మొయిజ్జు తన పర్యటనలో తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ఆ తర్వాత ప్రధానిమోడీతో భేటీ అవుతారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఈపర్యటనలో రెండుదేశాలమధ్య పరస్పర సహకారంపెంపొందించుకునేవిధంగా మరింతగా సమగ్ర చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖప్రకటించింది. అంతేకాకుండా ముంబయి, బెంగళూరుల్లో కొన్ని బిజినెస్ కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారత్‌కు కీలక సముద్రజల భాగస్వామి. ప్రధానమంత్రి కార్యాచరణగా చెపుతున్న సాగర్ కార్యాచరణలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. పొరుగుదేశంతో సత్సంబంధాలు అన్న భారత్ విధానానికి అనుగుణంగా మాల్దీవులతో భారత్ సత్సంబంధాలనే కోరుకుంటున్నది. ఇటీవలే విదేశాంగమంత్రి జైశంకర్ మాల్దీవులు పరనయటించారు. చైనా సానుకూల వైఖరితో ఉన్న అధ్యక్షుడు మొయిజ్జు రెండోసారి ఎన్నికైన తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా విదేశాంగ మంత్రి పర్యటన జరిపారు. గత ఆగస్టులో జైశం కర్ తన పర్యటనలో మాల్దీవుల అధ్యక్షుడితో పాటు ఇతర ఉన్నతస్థాయి ప్రతినిధులను కూడా కలిసారు. మొయిజ్జు చైనా సానుకూల ధోరణులు అవలంభిస్తుండటంతో ఆదేశంలో భారత్ సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. రెండోసారి అధనయక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మాల్దీవుల్లో ఉన్న భారత సైనిక స్థావరాలన్నింటినీ ఖాళీచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆ తర్వాత ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. పైగా తన ప్రసం గంలో మాల్దీవులు భారత్‌తో అత్యంత సన్నిహిత సంబందాలునెరపుతున్న దేశంగా చెప్పుకొచ్చారు. మాల్దీవులకు అవసరం ఉన్నపుడల్లా భారత్ చేయూతనిచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు.

# ఆసుపత్రి నుంచి రజనీకాంత్ డిశ్చార్జి

చెన్నై, అక్టోబరు 4: కాలేయ సంబంధితసమస్య లపై ఆసుపత్రిలోచేరిన సూపర్‌స్టార్ రజనికాంత్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. జీర్ణాశయం లో సమస్యలు రావడంతో ఆయన వెంటనే ఆసు పత్రిలో చేరారు. ఎంపికచేసిన కొత్త విధానంలో శస్త్రచికిత్స అవసరంలేని పద్ధతిలో ఆయనకు స్టెంట్ వేసారు. గుండెనుంచి సరఫరా అయ్యే రక్తనాళంలో స్రావం అవుతుండటాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే ఆయనకు స్టెంట్ వేసారు. నాన్‌సర్జికల్ ట్రాన్స్ కేథర్ పద్ధతిలో ఈస్టెంట్ అమర్చినట్లు తెలిపారు.

ఈస్టెంట్‌ను ఆయన బృహద్ధమనిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో ఆయనకు ప్రస్తుతం ఎక్కువగా ఉన్న వాపును కట్టడిచేసారు. చెన్నైలోని అపోలో ఆసు పత్రిలో డా.ఆర్‌కె వెంకటాచలం ఆధ్వర్యంలో వైద్యనిపుణులు ఆయనకు చికిత్సలు అందిం చారు. తనకు సేవలందించిన అందరికీ రజనీ కాంత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకా కుండా తాను సత్వరమే కోలుకోవాలని ఆకాం క్షించిన అభిమానులు, అన్నివర్గాలప్రజలు, చిత్ర పరిశ్రమకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసిన తల్లిదండ్రులతో వెళుతున్న మాజీ సిఎం క్రేజీవాల్

# సిఎం నివాసాన్ని ఖాళీ చేసిన అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 4: ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిఎం నివా సాన్ని ఖాళీ చేశారు. సివిల్ లైన్స్ ఏరియాలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని ఆ ఇంటినుంచి శుక్రవారం తన కుటుంబంతో కలిసి బయటకు వచ్చారు. ఇటీవల ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆప్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలోని బంగ్లాలో ఇకపై నివాసం ఉం డనున్నారు. పంజాబ్‌కు చెందిన ఆప్ రాజ్యసభ ఎంపి అశోక్ మిత్తల్‌కు అధికారికంగా కేటాయిం చిన ఆ భవనం ఫిరోజ్‌షా రోడ్డులో ఉంది. మ ద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదు ర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో అతిశీ నూతన సిఎంగా బాధ్యతలు చేపట్టారు.

దాంతో సిఎం నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఇటీవల పార్టీ కార్యకర్తలకు కేజ్రీవాల్ వెల్లడించారు. తమ ఇంటికి రావాలని, తమతో ఉండిపోవాలని పలు వురు చట్టసభ్యులు, కార్యకర్తలు ఆయన్ను కోరా రు. 2013లో తొలిసారిగా సిఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయన తిలక్ లేన్‌లో ఉం డేవారు. 2015లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఇంటికి మారారు.

# మీర్జాపూర్ హైవేపై ట్రక్కు, ట్రాక్టర్ ఢీ

## 10 మంది కూలీలు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



లక్నో, అక్టోబరు 4: రాష్ట్రంలోని మీర్జాపూర్‌లో గత రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో పదిమంది కార్మికులు చనిపోయారు. ట్రాక్టర్ ట్రాలీ, ఒక ట్రక్కు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఖచ్‌వా సరిహద్దుల్లో ఈప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు వారణాసివైపు వెళుతుండగా రోడ్డుపై ఒక ట్రక్కు వేగంగా వస్తూ అదుపుతప్పి వెనకనించి ట్రాలీని ఢీకొట్టింది. రాత్రి ఒంటిగంటప్రాంతంలో ప్రమాదం సమా చారం తమకు అందిందని జిటిరోడ్డుపై కచ్వా సరిహద్దుల్లో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మొత్తం 13 మంది వారణాసివైపు వెళుతుండగా ట్రక్కు ఢీకొట్టిందని 13 మందిలో పదిమంది అక్కడికక్కడే చనిపోయినట్లు మీర్జాపూర్‌ఎస్పీ అభినందన్‌కుమార్ తెలిపారు. ఇతర గాయ పడినవారిని బనారస్ హిందూ వర్సిటీ ట్రౌ మాకేర్ కేంద్రంలో చికిత్సలునిర్వహించారు. భదోహి జిల్లాలో పనులుచేసుకున్న అనంతరం 13 మంది దినసరికూలీలు ఇళ్లకు తిరిగి స్తున్నారు. వారి స్వగ్రామం వారణాసిలోని మిర్జామురాద్‌కు వస్తుండగా ఈప్రమాదం జరిగింది. మృతదేహాలను మార్చురీకి తరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. ఈ ప్రమా దంపై నియోజకవర్గ ఎంపి అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. గాయపడిన వారు సత్వరమే కోలుకో వాలని ఆకాక్షించారు. రాష్ట్రప్రభుత్వం, స్థానిక అధికారులు గాయపడిన క్షతగాత్రులక పూర్తి సాయం అందించాలనికోరారు. కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.



# మహారాష్ట్రలో పవార్ ఎన్సీపీలో చేరుతున్న బిజెపి మాజీ మంత్రి

ముంబయి,అక్టోబరు 4: అసెంబ్లీ ఎన్నికలు సమీ పించేకొద్దీ మహారాష్ట్ర రాజకీయాలు మారుతు న్నాయి. బిజెపి నాయకుడు మాజీ మంత్రి హర్షవర్ధన్ పాటిల్ త్వరలో శరద్‌పవార్ నేతృ త్వంలోని ఎన్సీపీలో చేరుతున్నట్లు ప్రకటిం చారు. ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్‌ను కలిసి ఆయన చర్చలు జరిపారు. శుక్రవారం పార్టీ కార్యకర్తలు మద్దతు దారులతో సమావేశం అయి తాను బిజెపినుంచి వైదొలగాలని నిర్ణయించు కున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గత రెండునెలలుగా ఇందాపూర్ నియోజకవర్గం అంతటా పర్యటిస్తూ వివిధ వర్గాలప్రజలను కలుస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ప్రజలు పట్టు బడుతున్నారని, నా మద్దతుదారులతో మాట్లా డిన తర్వాతనే శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలోచేరాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే పుణెలోని ఇందాపూర్ నియోజకవర్గంలో ఎన్సీపీ ఎమ్మెల్యే దత్తమామ భర్నేపై పోటీచేయాలని హర్షవర్ధన్ భావిస్తున్నారు. ఈనెల 7వ తేదీ ఇందాపూర్‌లోజరిగే భారీ ర్యాలీలో ఎన్సీపీ ఎస్పీలో ఆయన చేరతారని మద్దతుదారులు ప్రకటించారు. ఆయన కుమార్తె అంకితా పాటిల్; పూణె జిల్లా మాజీ జడ్పీ సభ్యు రాలు కూడా శరద్‌పవార్ వర్గంలో చేరనున్నట్లు సమాచారం. పాటిల్ ఇందాపూర్‌నుంచి నాలు గుసార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 2019 సెప్టెంబరులో కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరారు. ప్రస్తుతం ఇందాపూర్‌నుంచి ఎన్సీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనితో ఇక్కడినుంచి బిజెపి తమ అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపించడంలేదు. ఇందాపూర్ నుంచి తన అభ్యర్థిత్వంపై సరైన నిర్ణయం తీసుకోనందుకు బిజెపిపై అసంతృప్తితో ఉన్న పాటిల్ పార్టీమారాలనే నిర్ణయించుకున్నారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు.

# రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి..

## కేంద్రానికి శరద్ పవార్ సూచన

ముంబయి, అక్టోబరు4: మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు ప్రస్తుతం ఉన్న 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురా వాలని ఎన్సీపి నేత శరద్‌పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వే షన్లు మంజూరు చేసే సమయంలో ఇతర వర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50 శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్‌పవార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవి స్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం మహారాష్ట్ర లో బిజెపి, శివసేన, ఎన్‌సిపిలతో కూడిన మహాయుతి అధికారంలో ఉంది. ఎంవిఎం భాగస్వామ్య పార్టీలైన ఎన్సీపి, ఉద్ధవ్‌ఠాకరే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసి, రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30 స్థానాలు గెలుచుకున్నాయి. కాగా నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతు న్నాయి. విపక్షాలు చాలాసార్లు తనకు ప్రధానమంత్రి కుర్చీని ఆఫర్ చేశాయని నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను పవార్ కొట్టిపడేశారు. తాము అలాంటి ఆఫర్లేమీ చేయలేదని పార్టీలో అవసరమైనంతమంది ఎమ్మెల్యేలే లేనప్పుడు అలాంటి ఆఫర్ ఎలా చేస్తామని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడ తామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందించే 10 శాతం కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేస్తామని తెలిపింది.

# రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ ఎన్ఐఎ డిఎస్‌పి అరెస్టు

## సిబిఐ వలలో చిక్కుకున్న మరో ఇద్దరు దళారులు




న్యూఢిల్లీ, అక్టోబరు 4: దేశంలోనే దర్యాప్తుల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్న ఎన్ ఐఎకు చెందిన డిప్యూటి సూపరింటెండెంట్‌ను లంచం తీసుకుంటుండగా వలపన్ని సిబిఐ అధి కారులు పట్టుకున్నారు. ఒక కేసులో నిందితులకు సానుకూలంగా వ్యవహరించేందుకుగాను ఈ ఎన్ఐఎ డిఎస్‌పి 20 లక్షలరూపాయలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. రమైయా కన్‌స్ట్రక్షన్ యజమాని రాకీ యాదవ్‌నుంచి సిబిఐకి ఫిర్యాదురావడం ఆపై ఎన్ఐఎ డిఎస్‌పి అజయ్‌ప్రతాప్‌సింగ్‌పై నిఘా పెట్టడంజరిగింది. తన కుటుంబాన్ని అక్రమకేసుల్లో ఇరికిస్తామని, వీరంతా అక్రమంగా లైసెన్సులేని ఆయుధాలు కలిగి ఉన్నారన్న కేసులు నమోదుచేస్తామని బెదిరిస్తూ వచ్చారు. ఎన్ఐఎ ఇటీవలే యాదవ్ ఇళ్లు కార్యాలయాలపై గత సెప్టెంబరు 19న దాడులుచేసింది. సెప్టెంబరు 26వ తేదీ ప్రశ్నించేందుకు రావాలని డిఎస్‌పి సింగ్ ముందు హాజరుకావాలని హుకుం జారీచేసింది. ఆదా యపు పన్నుశాఖనుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన సింగ్ యాదవ్‌ను 2.5 కోట్లు చెల్లించాలని, లేదంటే తదుపరి పరిస్థితులు తీవ్రంగా ఉం టాయని హెచ్చరించారు. లేనిపక్షంలో మొత్తం ఆయన కుటుంబంపై కేసులునమోదుచేయాల్సి ఉంటుందని బెదిరించారని రాకీ యాదవ్ సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. నిందితుడు డిఎస్‌పి ముందు 25 లక్షలు గత సెప్టెంబరు 26న తీసుకురావాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి తన మధ్యవర్తి మొబైల్‌నంబరు ఇచ్చి చేతిరాతతోకూడిన లేఖను అందచేసాడు. అందుకు తగినట్లుగానే బాధితుడు 25 లక్షలు ఏర్పాటుచేసాడు. తన బంధువును పంపించి మధ్యవర్తి మొబైల్‌నంబరును సంప్రదించి ఎక్కవ సొమ్ము ఇవ్వాలో అక్కడ అందచేసినట్లు వివ రించాడు. ఈసొమ్ము స్వీకరించేందుకు మధ్యవరినత బీహార్‌లోని ఔరంగాబాద్‌కు వచ్చాడు. డిఎస్‌పి సింగ్ నిందితుడు, ఆతడు పంపిన దళారీలతో కాంటాక్ట్‌లోనే ఉన్నాడు. మరోసారి ఈనెల 1వ తేదీ రావాలని 70 లక్షలు చెల్లించాలని ఇందులో సగం మొత్తం పాట్నాలో చెల్లించాలని ఆదేశం చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. మళ్లీ అదే చేతిరాతతోకూడిన లేఖను ఇచ్చి మధ్యవర్తి మొబైల్‌నంబరును కూడా ఇచ్చాడు. గయలో అక్టోబరు 3న ఈ సొమ్ముఅ ందచేస్తామని కూడా బాధితులు చెప్పాడు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ ఎన్ఐఎ ఉన్నతాధికారులకు కూడా తెలియజేసారు.

మొత్తం సమగ్ర పరిశీలన తర్వాత సిబిఐ ట్రాప్ చేసి ఎన్ఐఎ సహకారంతో డిప్యూటి సూపరిం టెండెంట్‌ను అరెస్టు చేసింది. డిఎస్‌పితోపాటు ఆతడి ఇద్దరుఏజెంట్లను కూడా అరెస్టుచేసినట్లు సిబిఐతోపాటు ఎన్ఐఎ కూడా ప్రకటించింది. హిమాంశు, రితిక్‌కుమార్‌సింగ్ వీరిద్దరూ కూడా డిఎస్‌పికి దళారులుగా పని చేస్తున్నారు. గయా, పాట్నా, వారణాసిల్లో జరిపిన తనిఖీల్లో 20 లక్షల లంచం సొమ్మును కూడా స్వాధీనం చేసుకున్నారు.


# ఎన్నికల నిర్వహణకు అంత తొందర దేనికి?

## ఎల్జీకి సుప్రీం జస్టిస్‌ల సూటిప్రశ్న



న్యూఢిల్లీ, అక్టోబరు 4: ఢిల్లీ మున్సిపల్ కార్పొరే షన్ స్థాయీ సంఘంలోని చివరిసీటు కోసం ఎన్నిక జరిపించేందుకు అంత తొందర ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను ఢిల్లీకోర్టు ప్రశ్నించింది. ఇందుకు సంబంధించి ఛైర్మన్ ఎన్నికపైనా స్టే ఉత్తర్వులు జారీచేసింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహదేవన్ నేతృ త్వంలోని బెంచ్ ఈకేసుకు సంబంధించి విచారణ చేపట్టింది. నామినేషన్ అంశం కూడా ఉంది. దానిని పర్యవేక్షించేందుకు అక్కడ మేయర్ ఉన్నారు. మీకు అధికారం ఎక్కడినుంచి వచ్చింది ఇలా జోక్యంచేసుకుంటూ పోతే ప్రజా స్వామ్యం ఏమవుతుంది. దీనిలో కూడా రాజకీ యాలా అని న్యాయమూర్తులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను నిలదీశారు. అనంతరం బిజెపికి చెందిన సుందర్‌సింగ్ తన్వర్‌ను కమిటీలోకి ఎన్నుకోవడంపై మేయర్ షెల్లీ ఒబ్రాయ్ దాఖ లుచేసిన పిటిషన్‌పై స్పందన తెలపాలని ఎల్జీని బెంచ్ ఆదేశించింది. మరోవైపు ఆప్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా బెంచ్ స్పందించింది ఇప్ప ట్లో ఎన్నికలు నిర్వహించవద్దు. రెండువారాల తర్వాత చూడండి అని సూచన చేసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలో ఖాళీగా ఉన్న ఆరోస్థానం కోసం గతనెల నిర్వ హించ తలపెట్టిన ఎన్నికల్లో చివరి క్షణాన ఎల్జీ సక్సేనా జోక్యంతో నాటకీయ పరిణామాలు జరిగాయి. అంతకుముందు జరిగిన ఎంసిడి సమావేశంలో కౌన్సిలర్లను తనిఖీ చేసారన్న కారణంగా తలెత్తిన గందరగోళం మధ్య స్థాయీ సంఘం ఎన్నికను మేయర్ షెల్లీ ఒబరాయ్ అక్టో బరు ఐదోతేదీకి వాయిదా వేసారు.

# మళ్లీ అదేచోట డొనాల్డ్ ట్రంప్ సభ: మీకు మద్దతుగా ఉంటా: ఎలాన్‌మస్క్



వాషింగ్టన్, అక్టోబరు 4: వచ్చే నెల అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జూలైలో పెన్సిల్వేనియాలోని ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం విదితమే. తాజాగా అదేచోట ట్రంప్ మరో సభలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈ సభకు తాను హాజర వుతానని ప్రపంచ కుబేరుడు ఎలానన మస్క్ పేర్కొన్నారు. 'ఐ యామ్ కమింగ్ బ్యాక్ టు బట్లర్' అంటూ డొనాల్డ్ ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేశారు. ఈ పోస్టును స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్ రీపోస్టు చేస్తూ.. 'నేను మీకు మద్దతుగా అక్కడ ఉంటాను' అని రాసుకొచ్చారు. ఇక, గత జూలైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వే నియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహిం చారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయనను కాపాడారు. తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తానని గతంలో ట్రంప్ ప్రకటించారు. ఇక, ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఆయనపై హత్యాయ త్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిం దితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్ర తా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నాం: కలెక్టర్ జి సృజన

## - శ్రీ గాయత్రి మాతగా దుర్గమ్మ అనుగ్రహ దర్శనం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 4, ప్రభాత'వార్త' :** దసరా ఉత్సవాల్లో దుర్గమ్మవారిని దర్శించుకునేసామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి సృజన వెల్లడించారు. శుక్రవారం శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారిని దర్శించున్న కలెక్టర్ క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్లలో వున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు. భక్తులకు మంచినీరు, పసిపిల్లలకు వేడిపాలు అందుతున్న క్రమాన్ని భక్తులనడిగి తెలుసుకున్నారు. దర్శనం ఆలస్యంగా అవుతోందని కలెక్టర్‌కు భక్తులు చెప్పగా అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కావడంతో భక్తులరద్దీ అధికంగా వుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత మేర సాధారణ భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వృద్దులు, వికలాంగులకు కేటాయించిన సమయంలో దర్శనానికి రావాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తామన్నారు. షిఫ్టుల వారిగా ఉద్యోగులు భక్తులకు సేవలందిస్తున్నారని, సత్వర దర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శని, ఆదివారాల్లో మరింత భక్తుల రద్దీ పెరిగే అవకాశమున్నందున దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు అక్కడే ఆదేశాలిచ్చారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎటువంటి రాజీ పడరాదన్నారు. అనంతరం కలెక్టర్ జగన్మాతను దర్శించుకున్నారు.



ఎంపి సిఎం రమేష్‌కు దుర్గమ్మవారి ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

**- శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం:** ఇంద్రకీలాద్రిపై వెలసిన బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అవతారంతో అనుగ్రహించారు. రెండవరోజు శుక్రవారం కావడంతో వెల్లువెత్తిన భక్తజనం దుర్గమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీ అమ్మవారు భక్తుల ఆరాధనలు అందుకుని అనుగ్రహించారు.

జై దుర్గా, జై దుర్గా నామస్మరణతో దుర్గమ్మను భక్తజనం దర్శించుకుని తరించారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో క్యూలైన్లన్నీ క్రిక్కిరిసిపోయాయి.

**- వైభవంగా నగరోత్సవం:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ గంగా భవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేలాది భక్తుల జయజయ నాదాల నడుమ, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లు పల్లకీపై నగరోత్సవం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. ముందుగా డక్క, ఢమరుక, కాకల, మురజ, దుంధుబి, పతహా ధ్వనులతో, భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ వేషధారణలతో వివిధ దేవతా స్వరూపదారులు శ్రీ స్వామి అమ్మవార్లను సేవిస్తూ సాగుతుండగా కోలాహలంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి ఆలయంలోకి తీసుకెళ్లిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- నేడు శ్రీ అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ:** దుర్గమ్మవారు దసరా ఉత్సవాల్లో మూడవరోజు శనివారం శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమివ్వనున్నారు. సకల వేదస్వరూపం, సకల దేవతల ప్రతిరూపం అయిన గాయత్రిమాతగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే సకల శుభప్రదమని వేదోక్తి. శుక్రవారం నాడు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశమున్నట్లు అధికారులు అంచనాలు వేసి ఆమేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. కలెక్టర్ జి సృజన, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, ఇఓ కెవిఎస్ రామారావు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు.

**- మొదటి రోజు ఆదాయం రు.27లక్షలు:** దుర్గమ్మవారిని దసరా ఉత్సవాల్లో దర్శించుకున్న భక్తులు కొనుగోలు చేసిన సేవా టికెట్లు, ప్రత్యేక పూజా టికెట్లు, కేశఖండన టికెట్లు, ప్రసాదం టికెట్లు, దర్శనం టికెట్లు, తదితర టికెట్ల ద్వారా రు.27లక్షల 91వేల 779లు లభించినట్లు ఇఓ కెవిఎస్ రామారావు వెల్లడించారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎస్.సవిత

# రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టడమే ముఖ్యమంత్రి లక్ష్యం

## - కేంద్రం సహకారంతో చేనేత అభివృద్ధి :మంత్రి సవిత

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. శుక్రవారం స్వర్ణంధ్ర -2047 జిల్లా విజన్ ప్లాన్ పుట్టపర్తి జిల్లా స్థాయి సమావేశంను పుట్టపర్తిలోని సాయిఅరామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సవితతో పాటు పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్, సిపిఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే 5 యేళ్ళలో రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టాలని, ఇందుకు జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. సిఎం ఆలోచనలకు తగ్గట్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సిన అవసరం ఉందని, అన్నిశాఖల అధికారులు నియోజకవర్గాల వారీగా తమ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో ఎటువంటి అభివృద్ధి చేపట్టాలో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, అభివృద్ధికి కావాల్సిన వనరులను సద్వినియోగం చేసుకుంటే జిల్లాను అభివృద్ధి బాటపట్టించవచ్చన్నారు. జిల్లా అభివృద్ధి సమావేశానికి హాజరైన ఎంపి, ఎమ్మెల్యేలు ఎన్నో విలువైన సలహాలు అందించారని, వాటిని నమోదు చేసుకున్నామని, అందరూ బాధ్యతతో క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. అలాగే చేనేత కార్మికులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు చిత్తశుద్ధితో ఉన్నారని, గతంలో మాదిరిగా నూ లుపై సబ్సిడీని పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. చేనేతపై జిఎస్‌టి మినహాయింపు కొరకు త్వరలోని ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయిన రాష్ట్ర ప్రభుత్వమే జిఎస్‌టి భారం మోసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చేనేతలకు మరింత ఆర్థిక దన్నుగా ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు నూతన డిజైన్‌లపై, కళంకారి వినియోగం, ప్రకృతి సంబంధరంగుల వినియోగం వంటివాటిపై శిక్షణ ఇవ్వనున్నామని, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, త్వరలో క్రయ, విక్రేతల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఖాదీ బోర్డు ద్వారా రుణ సదుపాయంకల్పిస్తామని, త్వరలోనే నియోజకవర్గంలో ఖాదీ బోర్డు రుణాల సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. కొత్త టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకొని స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 ప్రణాళికలు రూపొందించాలని, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై తాను కూడా కొన్ని ప్రణాళికలు పంపనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కూడా ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిపరచడం జరిగటిందని, ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ 2047 తీసుకురావడం జరిగిందని, అందుకు తగ్గట్టు జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# సంప్రదాయంగా 2025 క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రతిమలతో అత్యంత కమనీయంగా ముద్రించిన 2025 వ సంవత్సరం టిటిడికాల్యండర్లు,డైరీలను సిఎం చంద్రబాబునాయుడు దంపతులు ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మూలవిరాట్టును శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సాంప్రదాయంగా 12పేజీల పెద్దక్యాలండర్ ,పెద్దడైరీ, చిన్నడైరీ, టేబుల్‌టాప్‌క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతివేంకటేశ్వర స్వామివారి క్యాలెండర్, పద్మావతి అమ్మవారి క్యాలండర్‌లను చంద్రబాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు , టిటిడి ఇఒ జె.శ్యామలరావు , అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,
ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, వివిఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.కాగా తిరుమల, తిరుపతిలో నేటి నుండి క్యాలండర్లు అందుబాటులోఉంటాయి.

# హైదరాబాద్- విజయవాడ రోడ్డులోని టోల్‌ప్లాజాలు నూతన ఏజన్సీలకు అప్పగింత

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టు మూడు సంస్థలకు అప్పగించింది. జిఎంఆర్ సంస్థకు 2025 వరకు ఈ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజాలో వాహనాల నుంచి టోల్‌వసూలు చేసుకొనే కాంట్రాక్టు ఉన్నప్పటికి వారు తప్పుకోవడంతో మూడు ఏజన్సీలకు ఈ బాధ్యత తొలుత తాత్కాలికంగా ఇచ్చారు. ఈ జాతీయ రహదారిపై

జిఎంఆర్ సంస్థకు టోల్ వసూలుచేసే కాంట్రాక్టు బాధ్యతన 2012లో పొందింది. ఒక సంవత్సరం ముందుగానే ఆ సంస్థ ఆ బాధ్యతలనుంచి నిష్క్రమించింది.దీనితో ఎన్‌హెచ్‌ఏఐ జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు టోల్ వసూలు చేసే కాంట్రాక్టు తాత్కాలికంగా రెండు ఏజన్సీలకు ఎన్‌హెచ్‌ఏ అప్పగించింది. పంతంగి,కొర్లపహాడ్ వద్ద స్కైలాబ్ ఇన్‌ఫ్రా, చిల్లకల్లు వద్ద కోరల్ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేసే బాధ్యతను చూసుకొంది.

నేషనల్‌హైవే అధికారులు ఏడాది టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టును మూడు సంస్థలకు అప్పగించారు.

ఇండియా మార్ట్‌కు పంతంగి టోల్ ప్లాజా కొర్లపహాడ్ ఈగల్ ఇన్‌ప్రాసంస్థకు, అష్మీరోడ్‌సర్వీస్
కంపెనీకి చిల్లకల్లు టోల్‌ప్లాజాలో టోల్ వసూలు చేసుకోవడానికి కాంట్రాక్టుఇచ్చింది. కొత్తసంస్థలు వచ్చే ఐదురోజుల్లో టోల్ ప్లాజా వసూలు బాధ్యతలు స్వీకరించనున్నాయి.

# విజయ్‌పాల్ పిటిషన్ దర్యాప్తుకు సహకరించాల్సిందే సుప్రీం ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ పోలీసు అధికారి విజయ్‌పాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ వ్యవహారంలో విజయ్‌పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ప్రతివాదులకు జస్టిస్ విక్రమ్‌నాథ్ జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణ వరకు విజయ్‌పాల్ పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని దర్మాసనం ఆదేశించింది. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిందేనని చెప్పింది. విజయ్‌పాల్ తరపున సీనియర్ లాయర్లు అభిషేక్ మను సింఘ్వీ సిద్దార్థ దవే హాజరుతో ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇద్దరు సీనియర్లు సరిపోతారా అని వ్యాఖ్యానించింది.

# స్విగ్గీని బాయ్‌కాట్ చేయాలని ఎపి హోటల్స్ యాజమాన్యం నిర్ణయం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీని బహిష్కరించాలని హోటళ్ల యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందిపెడుతున్న స్విగ్గీపై హోటల్ రెస్టరెంట్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. స్విగ్గీకి 14 నుంచి అమ్మకాలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. స్విగ్గీ జొమాటో వల్ల హోటళ్లు రెస్టరంట్లకు నష్టం జరుగుతోంది. ఈ రెండు సంస్థల యాజమాన్యాలతో గతంలో చర్చలు జరిపాం.



# జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం

## - కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీకి జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు, శ్రీవారి లడ్డూ కల్తీ అంశంపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పందించారు. లడ్డూ కల్తీపై విచారణకు సుప్రీంకోర్టు ఐదుగురితో కమిటీ వేసింది. ఈ వివాదంపై వాస్తవాలు బయటపెట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. జగన్ హయాంలో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. రథం తగులబెట్టినా రాముడి విగ్రహం తల తొలగించినా చర్యలులేవు. తిరుమలలోని నిబంధనలను జగనే తుంగలో తొక్కారు. దంపతులే స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏ ఐ నుంచి ఒక సీనియర్ అదికారి సభ్యులుగా ఉండాలని సూచించింది.

స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.దేశ అత్యున్నత న్యాయస్దానం ఆదేశాఇలను స్వాగతిస్తున్నా మన్నారు.

# మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు అశోక్ గజపతికి ఆహ్వానం

## - ముఖ్య అతిథిగా హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గణపతిరాజుకు ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, ప్రముఖ గాయకులు డా! గజల్ శ్రీనివాస్‌లు స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ విషయాన్ని డాక్టర్ గజల్ శ్రీనివాస్ మీడియాకు తెలియచేసారు. ఇటీవల విజయనగరం లో పి.అశోక్ గజపతి రాజు స్వగృహంలో కలిసి అక్టోబరు చివరి వారంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుప తలపెట్టిన డా.పూసపాటి విజయరామ గజపతి రాజు శత జయంతి సభకు విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. డా.పివిజి రాజు మనసున్న మహారాజని, దాతృత్వానికి ప్రతీక గా తెలుగు ప్రజల మనస్సులలో చిర స్థాయిగా నిలిచిన మహనీయుని శత జయంతి సభ గుంటూరులో ఘనంగా జరపడానికి కృషి చేస్తున్నామని పి.అశోక్ గజపతి రాజుకి తెలిపారు. డా.పివిజి రాజు శతజయంతి సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించామని వారు సామకూలంగా స్పందించారని అశోక గజపతి రాజుకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థలను విస్వార్థంగా కృషి చేస్తున్న మహనీయులను పౌర సంస్థల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని ఉత్సవ సంచాలకులు శ్రీ బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి సహ సంచాలకులు శ్రీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిలు తెలిపారు.



మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గజపతికి ఆహ్వానం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

# తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం: టిటిడి మాజీ చైర్మన్, వైవి సుబ్బారెడ్డి



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు టీటీడీ మాజీ చైర్మన్,రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.ఈ తీర్పుపై శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్దానం నుంచి వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో తామున్నట్లు తెలిపారు.ఇదే సమయంలో సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఉన్నానన్నారు.టీటీడీ లడ్డూ విషయంల గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.అవకతవకలు జరిగితే ఇప్పటి ప్రభుత్వంలోనేనన్నారు.రాజకీయ వ్యాఖ్యానాలను చేయవద్దని సుప్రీం కోర్టు చెప్పింది. చంద్రబాబు వ్యాఖ్యల కారణంగా కోట్లాది మంది భక్తుల మనోభావాల దెబ్బతిన్నాయన్నారు.సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో నిజాలు బయటపెట్టేలా విచారణ జరిపించాలని పిటిషన్ వేయడం జరిగిందన్నారు.ఆరోపణలు నిజమైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని చెప్పామన్నారు.తన హయంలో ఏఆర్ కంపెనీ నుంచి ఎప్పుడు నెయ్యి సరఫరా జరగలేదన్నారు.ఎన్నికల సమయంలో టెండర్ ఆమోదించారు.కల్తీ జరిగితే ఎలాంటి పదార్థాలు కలిసాయి అన్నది కుడా తెలుస్తోందన్నారు.రాష్కట ప్రభుత్వం తమ నింద వేసింది.తరువాత చేసింది అసత్య ఆరోపణనని గుర్తించినా ప్రభుత్వం నిందను నిజం చేయాలనే దిశలో తిప్పలు పడుతుందన్నారు. వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే విశ్వాసం తమదన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ల తయారీతో స్థలాలు ఆక్రమించే ముఠా అరెస్టు

## బిఆర్ఎస్ మహిళా నేత కుత్బుల్లాపూర్ పద్మక్కసహా ఆరుగురి రిమాండ్

## మూడు పోలీస్‌కమిషనరేట్ల పరిధిలో ఆరు కేసుల నమోదు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఖాళీగా వున్న ప్రైవేటు స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లను తయారు చేయటమేకాక నిజమైన స్థల యజమానులను నయాన, భయాన బెదిరించి అందినకాడికి దండు కుంటున్న ముఠా ఆగడాలకు జీడిమెట్ల పోలీసులు చెక్ పెట్టారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క స్థానికంగా టిఆర్ఎస్ పార్టీలో నాయకురాలు. సుభాష్‌నగర్‌లోని ఓ ఖాళీస్థలంపై కన్నేసింది. నగరంలో నకిలీ డాక్యుమెంట్లను తయారీచేసే ముఠా నాయకుడు కరుణాకర్‌ను కలిసింది. సుభాష్‌నగర్‌లోని ప్లాట్‌నెంబరు 147 లో గల 200 గజాల ఖాళీస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి పద్మజారెడ్డి తన సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుతో ఈ డాక్యుమెంట్లను 2023 ఫిబ్రవరి22న తయారు చేయించుకుంది. ఈ డాక్యుమెంట్ల తయారీకి రు.లు.3లక్షల యాభైవేల రూపాయల వ్యయం ఒప్పందం కుదుర్చుకుంది. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ డాక్యుమెంట్‌లకు సంబందించిన సిసి కాపీలను పద్మజారెడ్డి పొంది సదరు సిసి కాపీలను కరుణాకర్ ముఠాకు అందజేసింది. ఈ ముఠా సిసి కాపీలకు నకిలీ డాక్యుమెంట్ల నమూనాలను నకిలీవి వినియోగించి ఓరిజినల్ డాక్యుమెంట్లుగా తయారు చేశారు. దీనితో సదరుప్లాటుకు సంబందించిన అన్ని డాక్యుమెంట్లు పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుపైకి మార్చబడ్డాయి. సదరు స్థలయజమాని లెండ్యాల సురేశ్ తనస్థలం కబ్జాకు గురయినట్లు గుర్తించి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

పాతనగరంలోని ఉప్పుగుడకు చెందిన లెండ్యాల సురేశ్ తనవద్ద ఉన్న అసలైన డాక్యుమెంట్లను పోలీసులను అప్పగించాడు .జీడిమెట్ల పోలీసులు విచారించగా పద్మజారెడ్డి ఆలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క లాడ్ మాఫియా ముఠాకు చెందిన కరుణాకర్ తన అనుచరులతో ఈ తతంగం నిర్వహించినట్లు పోలీసులు నిర్ధారించారు. నకిలీ డాక్యుమెంట్ల సృష్టిలో భాగస్వాములైన కరణాకర్ అనుచరులు గగనం నరేంద్ర, గట్టురవిశంకర్, మేకుల హరీష్‌లు ఈ ప్లాటుకు నకిలీ డాక్యుమెట్ల సృష్టించడంతో భాగమని తేలింది.జీడిమెట్ల పోలీసులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే ముఠాను అరెస్టుచేయడంతో మరికొన్ని ఆర్థిక నేరాలు జరగకుండా నిలువరించినట్లు బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.ఈ నకిలీ డాక్యుమెంట్ల ముఠా ఇప్పటికే జుబ్లీహిల్స్‌లో 1000 గజాల స్థలానికి, హాయత్‌నగర్‌లో 274 గజాల స్థలానికి, మైజాగ్ నగరంలో ఒకస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను ఇప్పటికే సృష్టించి అమ్మేందుకు సిద్దంగా ఉన్నట్లు బలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ నిర్వహించి జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన నాగిరెడ్డి కోమలికుమారి(49), కుత్బుల్లాపూర్‌కు చెందిన పద్మజ (32), పెద్ద అంబర్‌పేట్ కళానగర్‌కు చెందిన గగనం నరేంద్ర అలియాస్ నందు, గుంటూర్ కొరటిపాడుకు చెందిన వరం రవిశంకర్(38), గుంటూరు కరటిపాడుకు చెందిన మేకల హరీష్(38), హయత్‌నగర్‌కు చెందిన రాపాక కరుణాకర్(34)ను దోషులుగా భావించి వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు . ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగుకుండా కేసును ఛేధించిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు ఆయన బృందాన్నిడిసిపి కె.సురేశ్‌కుమార్ అభినందించారు.



నకిలీ డాకుమెంట్ల తయారీ ముఠా వివరాలను మీడియాకు వివరిస్తున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తదితరులు

# కివు సరస్సులో పడవ బోల్తా

## 78 మంది మృతి

**బ్రెజ్జావిల్లీ, అక్టోబరు 4:** కాంగోలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా పట్టణం నుంచి గోమా పట్టణానికి 278మంది ప్రయాణీకులతో బయలుదేరిన పడవ ఓవర్‌లోడ్‌కారణంగా గోమా తీరానికి కేవలం 100 మీటర్ల దూరంలో బోల్తాపడింది. కివూ సరస్సులో జరిగిన ఈప్రమాదంలో 78 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 200 మందిని రెస్క్యూబృందాలు తీరానికి తీసుకురవచానచయి. ఈ పడవ ప్రమాదంలో మొత్తం 78 మంది అక్కడే చనిపోయినట్లు కాంగోప్రభుత్వంన ప్రకటించింది. మిగిలిన వారిలో కొందరు ఈదుకుంటూఒడ్డుకురాగా కొందరిని రక్షణదళాలు కాపాడినట్లు దక్షిణ కివూ ప్రావిన్స్ గవర్నర్ జీన్ జాక్వెస్ పురుషి తెలిపారు. అయితేమరణాలకు సంబంధించి ఖచ్చితమైన సంఖ్య తెలవడానికి మరో రెండురోజులు పడుతుందన్నారు. ఎందుకంటే రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని గల్లంతయిన 78 మందిలో అందరి మృతదేహాలు లభించలేదని అన్నారు. కాంగో ప్రభుత్వ బలగాలకు ఎం23 తిరుగుబాటుదారులకు మధ్య గడచిన మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధం కారణంగా పలు రోడ్డుమార్గాలను మూసివేసారు. గోమాకు చేరుకోడానికి చాలా మంది పడవల్లోనే వెళుతున్నారు. దీనితో క్రిక్కిరిసిన జనంతో పడవలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది.





## అసెంబ్లీని సందర్శించిన ఆస్ట్రేలియా మంత్రులు

### వారిని సన్మానించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రజాప్రతినిధుల బృందం శుక్రవారం తెలంగాణ అసెంబ్లీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ బృందంలో ఆ దేశ మంత్రులు రిచర్డ్ రీయర్డాన్, బ్రాండ్ బట్టిన్ ఉన్నారు. ఈ సందర్భంగా వారిని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు ఘనంగా సన్మా నించారు. మండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ తదితరులు స్వయంగా ఆస్ట్రేలియా ప్రజాప్రతినిధుల బృందానికి శాసనసభ, శాసనమండలి సభ మందిరాలను చూపించి, అన్ని విషయాలను వివరిం చారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా మంత్రులు రిచర్డ్ రీయర్డాన్, బ్రాండ్ బట్టిన్ మాట్లాడుతూ.. రాష్ట్ర లెజిస్లేచర్ సభలను చాలాగొప్పగా నిర్వ హిస్తున్నారని కొనియాడారు. లెజిస్లేచర్‌కు సంబంధించిన చాలా విషయాలను తెలుసుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యాలయాన్ని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## కాకా జీవితం కార్మికులు, పేదలతోనే మమేకం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** పేదల ప్రజల హృదయాలలో దీపమై వెలిగిన మహనీయుడు కాకా(జి.వెంకటస్వామి) అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. జి.వెంకటస్వామి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యేగా,ఎంపీగా కేంద్రమంత్రిగా,సేవలందించారని,సింగరేణి కార్మికుల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమాల్లో కాకా అలుపెరగని పోరాటం చేశారని, 1969లో తెలంగాణ కోసం జైలుకెళ్లాడని సిఎం అన్నారు. ఆయన జీవితం కార్మికులు,పేదలతోనే మమేకమైందని,నిలువ నీడ లేని నిరుపేదలకు గూడు కల్పించారని గుడిసెల పోరాటం చేసి కొన్నివేల గుడిసెలు పేదల కోసం వేయించారని సిఎం కొనియాడారు.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో మల్లారెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి మల్లారెడ్డి భేటీ అయ్యారు. మల్లారెడ్డి మనుమరాలి వివాహానికి ఆహ్వానించేందుకు శుక్రవారం ఎర్రవెల్లిలోని కెసిఆర్ నివాసానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులతో కలిసి మల్లారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా వెడ్డింగ్ కార్డు ఇచ్చి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫోటో సోసల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే.

## గిరిజనులను రక్షించే బాధ్యత అటవీ శాఖ అధికారులదే

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** అటవీ శాఖ అధికారుల బాధ్యత కేవలం అడవులను రక్షించడం మాత్రమే కాదనీ, అక్కడ నివసించే గిరిజనుల రక్షణ బాధ్యత కూడా వారిదేనని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం అరణ్య భవన్‌లో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పిసిసిఎఫ్ డోబ్రియాల్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల డిఎఫ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తాను కూడా అడవి నుంచి వచ్చిన గిరిజన బిడ్డనేననీ, వారి బాధలు తనకు తెలుసన్నారు. గిరిజనులకు వ్యవసాయం చేయడానికి చాలా చోట్ల పట్టాలు ఇచ్చి తీరా వ్యవసాయం చేద్దామంటే అటవీ అధికారులు బోరు వేయకుండా కరెంట్ కనెక్షన్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. అలాంటప్పుడు ఆ భూములకు పట్టాలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. అడవుల్లో నివసించే గిరిజనులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న చోట అటవీ అధికారులు టూరిజం డెవలప్‌మెంట్ చేయాలనీ, తద్వారా వారికి ఉపాధి లభిస్తుందన్నారు. అటవీ భూమిని ఆక్రమించకుండా అన్ని చోట్ల ఫెన్సింగ్ వేయాలని సూచించారు. అటవీ అధికారులకు ఆయుధాలు ఎందుకు లేవని ప్రశ్నించగా, ఆ అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని పిసిసిఎఫ్ సమాధానమిచ్చారు. అంతకుముందు ఆయన అటవీ శాఖ గిరిజన అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## లక్ష ఎకరాలకు 13 వేలకే పరిమితం

### రాష్ట్రంలో నత్తనడకన పామాయిల్ సాగు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో భారీగా పామాయిల్ సాగును పెంచాలని సర్కార్ పట్టుదలతో ఉండగా, కంపెనీలు మాత్రం తగినంత శ్రద్ధ కనపరచడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఆయిల్ పామ్ సాగును లక్ష ఎకరాలకు పెంచాలని ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగును చేపట్టాలనే లక్ష్యాన్ని నిర్ధారించింది. ఇందుకు పలు పామాయిల్ కంపెనీలు ముందుకు వచ్చి పామాయిల్ నర్సరీలు, మొక్కలు నాటించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. అయితే అవి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ఘోరంగా వైఫల్యం చెందున్నాయి. లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టాలనే లక్ష్యానికిగాను, కంపెనీలు కేవలం దాదాపు 13 వేల ఎకరాల వరకే పంట వేయించాయి. ఖమ్మం, కొత్తగూడెం, గద్వాల, జనగామ, మహబూబాబాద్, నారాయణ్‌పేట్, సిద్దిపేట్, భువనగిరి జిల్లాల్లో 36 వేల ఎకరాల్లో పామాయిల్‌ను సాగు చేసేందకు ఇటీవల వరకూ 33,960 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోగా, ఇందులో 4,674 మంది పామాయిల్ పంటలను కంపెనీలు వేయించాయి. ఒక కంపెనీకి 17,600 ఎకరాల లక్ష్యాన్ని నిర్ధారించగా, 1,995 ఎకరాల్లోను, మరో కంపెనీ 9 వేల ఎకరాలు లక్ష్యానికి 1,095 ఎకరాలు, ఇంకో కంపెనీకి 7,500 ఎకరాలకు గాను 1,471 ఎకరాల్లో నే పాయాయిల్ నాటించాయి.

## వివిధ శాఖల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వివరాలివ్వండి

### డిపార్ట్‌మెంట్ హెడ్‌లకు ప్రభుత్వం ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ వాటి ఉపకాలకు చెందిన ఉద్యోగుల వివరాలను అందిగంచాలని ప్రభుత్వం సంబంధిత డిపార్ట్‌మెంట్ల హెడ్లను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ పై నాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలను అప్‌డేట్ చేసేందుకు కొత్త మాడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల క్యాటగిరీలో ఉప వర్గీకరణకు ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సముదాయాల ప్రాతినిధ్య నిష్పత్తి కోసం వివరాలను సేకరించాలని సూచించింది. సుప్రీం ఆదేశాల మేరకు వాటి వివరాలను ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టర్‌లో ఈ నెల 5వ తేదీలోగా పొందుపర్చాలని తెలిపారు.

## తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలి

### రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్‌తోపాటు జిల్లాల నాయకులు పాల్గొన్నారు. విద్యారంగంలో ఉన్న పలు అంశాలను ఆకునూరి మురళి చర్చించారు. వాటికి పరిష్కార మార్గాలను చూడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్ మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ-కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల సప్లిమెంటరీ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సర్వీస్ రూల్స్ రూపొందించి, ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ మరియు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇప్పించుటకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. 317 జీవోపై నియమించి కేబినెట్ సబ్ కమిటీ నష్టపోయిన ఉపాధ్యాయులను త్వరిత గతిన వారి సొంత జిల్లాలకి బదలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ నియామకాలు పూర్తయిన వెంటనే.. బదలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్‌టీ ఉపాధ్యాయులకి అన్ని రకాల సెలవులతోపాటు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని కోరారు. పీఆర్‌సీ గడువు ముగిసి ఏడాది గడిచిందని, వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి సమస్య పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్వరాష్ట్రాల్లో తెలుగుభాషకు నిరాదరణ అవాంఛనీయం

### ప్రముఖ కవి, నటుడు తనికెళ్ల భరణి

### వైభవంగా సారస్వత పరిషత్తు ధర్మనిధి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం



ధర్మనిధి సాహితీ పురస్కారగ్రహీతలతో తనికెళ్లభరణి, శివారెడ్డి, చెన్నయ్య, వసుంధరారెడ్డి, రామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 4, ప్రభాతవార్త :** విశ్వవ్యాప్తంగా ప్రాచీన పురాతనభాషగా వెలుగొందుతున్న గొప్పనైన తెలుగుభాష ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరాధారణకు గురికావడం అవాంఛనీయమని ప్రముఖ కవి, నటుడు, దర్శకుడు తనికెళ్ళభరణి అన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళలలో ఉన్నపాటి భాషాభిమానం తెలుగువారికి లేదని, విదేశాల్ల 10వ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో చదువుతున్న పిల్లలు సొంతంగా పద్యాలురాసి అవధానాలు చేసేవిధంగా భాషాభిమానం ఫరిడవిల్లడం హర్షదాయకమన్నారు. చిన్ననాటినుండే పిల్లలకు తెలుగుభాష ఒంటపట్టించే బాధ్యత తల్లిదండ్రులదేనని, తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. తనికెళ్ళభరణి ఆత్మీయ అతిథులు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, డా. చింతపల్లి వసుంధరారెడ్డి, ఆచార్య పి.సుమతీ నరేంద్ర, ఆచార్య రావికంటి వసునందన్, డా. పి.లక్ష్మీరెడ్డి, రింగు రామమూర్తి తదితరులతో కలిసి తెలుగు సాహిత్యంలోని విభిన్న ప్రక్రియలలో అశేష కృషి చేసిన ఎనిమిది మంది ప్రముఖులు ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ పురస్కారాన్ని ఆచార్య కాత్యాయని విద్మహేకి; ఆచార్య పాకాల యశోదారెడ్డి పురస్కారం డా. భాస్కరయోగికి; డా. బెజవాడ గోపాలరెడ్డి సాహిత్య పురస్కారం మోత్కూరి నరహరికి; డా. చింతపల్లి వసుంధరారెడ్డి జనపద సాహిత్య పురస్కారం ఆచార్య ఎన్.భక్తవత్సలరెడ్డికి; ఆలూరి బైరాగి కవితా పురస్కారం నాగవరం బాలరాంకు; డా. వానమామలై వరదాచార్యుల పురస్కారం డా, వెల్దండ సత్యనారాయణకు; ఆచార్య రావికంటి వసునందన్ సాహితీ పురస్కారం రేడియం(జె.కొండన్న)కు; డా. దివాకర్ల వెంకటావధాని పురస్కారం డా. తిరుమల శ్రీనివాసాచార్యలకు తెలంగాణ సారస్వత పరిషత్తు ధర్మనిధి సాహితీ పురస్కారాలతోపాటు 5వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పరిషత్తు తెలుగుభాషా సంస్కృతుల వికాసానికి అవిరళ, అవిచ్ఛిన్న కృషిసాగిస్తుందన్నారు.

## స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రారంభించిన నారాయణ స్కూళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** నారాయణ స్కూల్స్ తన కొత్త స్పోర్ట్స్ అజీవ్‌మెంట్ రివార్డ్ పాలసీని ప్రకటించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు సాధించిన క్రీడా విజయాలను గుర్తించి, వారికి ప్రోత్సహకం అందించనుంది. విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడాసక్తిని ప్రోత్సహించడానికి నారాయణ సంస్థ చొరవ తీసుకుంది. వివిధ క్రీడాంశాల్లో విద్యార్థుల అభివృద్ధిని పెంపొందించుకుంటూ వారు విజయాన్ని సాధించడంలో మద్దతుగా నిలవనుంది. స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ రివార్డ్ పాలసీలో భాగంగా విద్యార్థులు గుర్తింపు పొందిన పోటీల్లో సాధించిన విజయాల ఆధారంగా ఆర్థిక ప్రోత్సహం అందించబడుతుంది. జాతీయ స్థాయి క్రీడాంశాల్లో బంగారు పతక విజేతలకు రూ. 6వేలు, రజత పతక విజేతలకు రూ. 5వేలు, కాంస్య పతక విజేతలకు రూ. 4వేలు అందజేయబడుతుంది. రాష్ట్రస్థాయిలో బంగారు, రజతం మరియు కాంస్య పతక విజేతలకు వరసుగా రూ. 3వేలు, రూ. 2500, రూ. 2వేలు బహుమతిగా అందజేయబడుతుంది. జిల్లాస్థాయిలో బంగారు పతకం సాధించిన వారికి రూ. 1500, వెండికి రూ. 1200, కాంస్యానికి రూ. 1000 అందించనున్నట్టు ప్రకటించారు. వాటితోపాటు అంతర్జాతీయ క్రీడా వేదికల్లో పాల్గొనే విద్యార్థులకి ఫలితంతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ. 10వేల రివార్డ్ అందించనున్నట్టు నారాయణ విద్యా సంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప తెలిపారు. నారాయణ విద్యా సంస్థ క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. నారాయణలో అకడమిక్ పరంగా కానీ లేదా అథ్లెటిక్ పరంగా గాని విద్యార్థులు విజయాలను సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ పాలసీ 16 సెప్టెంబర్ 2024 తరువాత నిర్వహించబడే క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు వర్తిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే వ్యక్తిగత మరియు టీమ్ సభ్యుల కోసం ప్రత్యేక నిబంధనలను పొందపరిచింది. వ్యక్తిగత మరియు జట్టు ప్రయత్నాలకు సమానమైన రివార్డులను అందిస్తుంది. విద్యార్థులు విద్యాపరంగా రాణిస్తూనే వారి క్రీడాభిరుచులను కొనసాగించేలా ప్రేరేపించడమే నారాయణ లక్ష్యమన్నారు. విద్యార్థుల కృషి మరియు అంకితభావాన్ని గుర్తించడంతోపాటు జీవితాంతం వారికి మార్గదర్శకత్వం వహించే పట్టుదల, క్రమశిక్షణ మరియు జట్టు సమిష్టికృషి విలువలను పెంపొందించడమే నారాయణ లక్ష్యమన్నారు. నారాయణ విద్యా సంస్థ విద్యార్థుల సమగ్రాభివృద్ధిని కోరుకుంటోందని.. వారి పూర్తి సామార్థ్యాన్ని వెలికితీయటంలో వారికి సహాయపడుతుంది. ఎందుకంటే మీ కలలే నారాయణ కలలు.

## నీటమునిగి ముగ్గురు బాలుర మృతి

### ప్రాణాలు తీసిన చెరువులోని క్వారీ గుంతలు

**శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:** కొల్తూర్ గ్రామచెరువు నీటిలో ప్రమాద వశాత్తూ ముగ్గురు బాలురు మునిగి మృతిచెందారు. దసరా సెలవుల కార ణంగా ఆ ముగ్గురు సరదాగా చెరువు వద్ద ఆటలకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటి మునిగి మృతి చెందారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ చెరువులో ఈ ఘటన చోటుచేసుకుంది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల, స్థానికులు కథనం ప్రకారం.. కొల్తూర్ గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు హర్షవర్ధన్ (13), మణిహర్ష (14), మనోజ్ (10) తోటి విద్యార్థులు, స్నేహితులు కలిసి కొల్తూర్ చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో పడి మునిగిపోయారు.

అయితే చెరువులో చేపలు పడుతున్న వారికి బాలుర మృతదేహం ఒకటి ముందుగా వలకు చిక్కటం, అంతలోపే ముగ్గురు పిల్లలు చెరువవద్దకు వచ్చారని అనటంతో ఆ ముగ్గురు కూడ చెరవులో పడి మృతిచెంది ఉంటారని భావించి వెతకటంతో ఆ ముగ్గురి మృతదేహాలు వెలికి తీశారన్నారు. చెరువులో క్వారీ గుంతలు ఉండటం వల్లనే బాలురు చెరువు నీటిలో పడి మృతిచెంది ఉంటారని స్థానికులు పేర్కొన్నారు. చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేసినా మట్టి తవ్వకాలు ఆపలేదని, దాంతో ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులోకి కొత్త నీరుచేరి చెరువులో ఉన్న తవ్విన గుంతలు అని నీట మునిగి కనిపించకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ

### బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1 కోటి లక్షా 75వేలు..

### విన్స్ బయో ప్రొడక్ట్స్ రూ.51లక్షలు, బొండాడ గ్రూప్ రూ.25లక్షలు,

### బాగ్యనగర్ గ్యాస్ రూ.25 లక్షలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం సిఎం సహాయ నిధి కోసం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళంగా ప్రకటించింది. ఈ మేరకు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి అసోసియేషన్ ప్రతినిధులు వి.సురేందర్,ఎస్.ఎన్.రెడ్డి అందజేశారు. విన్స్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ఎస్.ఎన్ దాగ,సీఈవో సిద్దార్థ దాగ రూ.51లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం బొండాడ గ్రూప్ సిఎండి బొండాడ రాఘవేంద్రరావు రూ.25లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు రూ.25లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి చెక్‌ను అందజేశారు. సిఎం సహాయ నిధి కోసం రూ.10లక్షల చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డికి ది సిటిజన్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఎండీ కెవి సుబ్బయ్య,డైరెక్టర్ సోమలింగం గౌడ్ అందజేశారు.

**సిఎం రేవంత్‌రెడ్డితో జి మీడియా గ్రూప్ చైర్మన్ భేటీ**

సిఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో జీ మీడియా గ్రూప్ చైర్మన్ డాక్టర్ సుభాష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రమాదవశాత్తు ఇంట్లో షార్ట్‌సర్క్యూట్

### ఏడేళ్ల బాలుడి సజీవదహనం

**మానకొండూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల పరిధిలోని ఈదుగట్టెపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అంగిడి సాయికుమార్(7)అనే బాలుడు సజీవదహనం అయ్యాడు. శుక్రవారం గ్రామస్థులు తెలిపిలన వివరాల ప్రకారం ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అంగిడి అనితరాజ్‌కుమార్ దంపతులకు రిశిత(10),సాయికుమార్(7)అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలో విద్యుత్ వైర్లు తెగి ఇంటి ఎదుట ఉన్న పందిరి, ఇంట్లో భద్రపరుచుకున్న ప్లాస్టిక్ పరదలకు మంటలు అంటుకున్నాయి. ఇంట్లో పరదల పక్కనే నిద్రిస్తున్న సాయికుమర్‌కు మంటలు అంటుకొని కేకలు వేశాడు. ఇంటి ఆవరణలో ఉన్న తల్లిదండ్రులు ఇంట్లోనుండి వస్తున్న మంటలను చూసి కేకలు వేయగా చుట్టుపక్కల వారు ఇంటివద్దకు వచ్చి తలుపులు ధ్వంసంచేసి బాలుడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ మంటల్లో ఖాళీ అక్కడిక్కడే మృతి చెందాడు.



ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 338

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 4, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 338 దరఖాస్తులు అందాయి. వీటిలో గృహనిర్మాణశాఖకు సంబంధించి 79 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలపై 52, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35, విద్యుత్‌శాఖకు సంబంధించి 35, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సంబంధించి 104, మొత్తం 338 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

## మావోయిస్టుల ఖిల్లాను బద్దలు కొట్టిన భారీ ఆపరేషన్

### కేంద్ర బలగాలకు తోడు ఛత్తీస్‌గఢ్ పోలీసు బలగాల మోహరింపు

### నక్సల్స్‌కు వరుస ఎదురుదెబ్బలు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** దేశంలో మావోయిస్టులకు పట్టున్న ఏకైక ప్రాంతం అబూజ్‌మడ్‌లో నక్సల్స్‌కు వరుస ఎదురుద దెబ్బలు తగులుతున్నాయి. న క్సల్స్ కోటగా పేరొందిన ఈ ప్రాంతాన్ని ఇప్పటికే నలుదిక్కుల చుట్టుముట్టిన పోలీసు బలగాలు వరుసగా దాడులు చేస్తుండడం వల్ల తరచూ జరుగుతున్న ఎన్‌కౌంటర్ల లో పదుల సంఖ్యలో మావోయిస్టులు హతమవుతున్నారు. తాజాగా అబూజ్‌మడ్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటల్లో 35 మందికి పైగా నక్సలైట్లు మరణించడం మావోయిస్టు పార్టీకి తీరని నష్టంగా చెప్పాలి.

దేశంలో మావోయిస్టులకు గతంలో అనేక ప్రాంతాలు పట్టున్నవిగా వుండేవి. అందులో ఛత్తీస్‌గడ్ రాష్ట్రం ప్రముఖంగా వుండేది. ఇందులో నక్సల్స్ ఖిల్లాగా పేరొందిన అబూజ్‌మడ్ అతి కీలకమైనదిగా వుండేది. ఇప్పుడు అబూజ్‌మడ్ మినహా దేశంలోని ఏ ప్రాంతంలో కూడా నక్సలైట్లకు సురక్షిత ప్రాంతంగా వుందని మావోయిస్టులే చె ప్పుకోలేక పోతున్నారు. ఇక అబూజ్‌మడ్ వరకు వస్తే మావోయిస్టులకు పెట్టని కోటగా ఈ ప్రాంతం కొంతభాగం మహారాష్ట్రలో వుండడం విశేషం. అబూజ్‌మడ్ గురించి పోలీసులకు గతంలో పూర్తిగా సమాచారం లేకున్నా మారిన పరిస్థితుల్లో దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు వారి వద్ద వుందని నక్సలైట్లే అంగీకరిస్తున్నారు. ఈ ప్రా ంతం నిన్నమొన్నటి వరకు నక్సలైట్లకు శతృదుర్భేధ్యమైనది. ఛత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాలలో 3900 కిలోమీటర్ల మేరకు వ్యాపించి వున్న దట్టమైన అటవీ ప్రాంతంలో అబూజ్‌మడ్ వుంది. అబూజ్‌మడ్ అంటే స్థానిక భాషలో గుర్తు తెలియని కొండలు వున్న ప్రాంతం అని అర్థం. మావోయిస్టుల పరి భాషలో చెప్పే దండకారణ్యం అనేది కూడా ఈ ప్రాంతంలోనే వుండడం గమనార్హం. అబూజ్‌మడ్‌కు సంబంధించిన మ్యాప్ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఛత్తీస్‌ఘడ్ సర్కారు వద్ద లేదని చెబుతారు. కొండలు, గుట్టలు, కీకారణ్యాలు ఎక్కువగా వుండే అబూజ్‌మడ్‌లో ఆదివాసీలు, గిరిజన తాండాలు ఎక్కువగా వున్నాయి. మావోయి స్టులకు కావాల్సిన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి అంతా ఇక్కడే తయారవుతుంటుందని చెబుతారు. తెలంగాణలోని నల్లమల ప్రాంతంలో తమ పట్టు కోల్పోయాక మారిన పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టు అగ్ర నాయకులంతా అబూజ్‌మడ్‌లోనే మకాం వేశారని పోలీసుల వద్ద వున్న వివరాలు చెబుతున్నాయి. పూర్తిగా ద ట్టమైన అటవీ ప్రాంతం కావడం, ఇక్కడ నివసించే ఆదివాసీలు, ఇతర గిరిజన తెగల నుంచి మావోయిస్టులకు పూర్తి సహకారం అందుతుండడంతో అబూజ్‌మడ్‌లో గ తంలో పోలీసు బలగాలు వెళ్లలేక పోయాయి. ఈ క్రమంలోనే అబూజ్‌మడ్‌తో పాటు సమీపంలోని అనేక ప్రాంతాలలో మావోయిస్టులు జనతన సర్కారు పేరిట సమా ంతర ప్రభుత్వాన్ని నిర్వహించారు. జనతన సర్కారు పై ఆయా ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినట్లు గతంలో వెల్లడయ్యాయి. ఈ ప్రాంతంలో ఎలాంటి రవాణా సౌకర్యం లేక పోవడం, వైద ్యం, విద్య ఇక్కడి ప్రజలకు దూరంగా వుండడం కారణంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న జనతన సర్కారు చాలా కాలం పాటు సాగింది. ఇప్పటికీ కొన్నిచోట్ల జనతన సర్కారు వుందని చెబుతారు. అయితే అబూజ్‌మడ్ కేంద్రంగా మావోయిస్టులు చేబడుతున్న కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపే ందుకు కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు రెండేళ్లుగా సత్ఫలితాలు ఇవ్వసాగాయి. గతంలో యుపిఎ సర్కారు ఆధ్వర్యంలో చేబట్టిన ఆపరేషన్ గ్రీన్ హంట్ కొంతమేర ఫలితాలు ఇవ్వగా ప్రస్తుత మోడి సర్కారు దీనికి మరింత పదును బెట్టి వేల సంఖ్యలో పారా బలగాలను రంగంలో దించింది. మావోయిస్టులపై పోరుకు కోబ్రా బలగాల పేరిట సిఆర్‌పిఎఫ్ నుంచి ప్రత్యేక సాయుధ బలగాలను చాలా కాలం క్రితం తయారు చేశారు. కేవలం మావోయిస్టులపై పోరు కోసమే కోబ్రా బలగాలను రూపొందించగా ఆ తరువాత ఐ టిబిపి, బిఎస్ఎఫ్ బలగాలలోని కమెండోలను వేల సంఖ్యలో మొహరించారు. వీరికి తోడుగా ఛత్తీస్‌గఢ్‌లోని సాయుధ బలగాలను రంగంలో దించారు. వీరికి దిశా ని ర్దేశం చేసేందుకు స్థానికులను కూడా పోలీసులతో కలిసి వెళ్లేలా వ్యూహం రచించారు. ఇక అ బూజ్‌మడ్‌కు సమీపంలోనే దట్టమైన అటవీ ప్రాంతం వున్న సుకుమా , బస్తర్ జిల్లాలున్నాయి. ఈ రెండు జిల్లాలలో కూడా నక్సలైట్లకు మంచి పట్టు వుందని పోలీసులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ పోలీసులు నక్సలైట్లపై ఉమ్మడి వ్యూహం అనుసరించి తెలంగాణలో నక్సలైట్లను రానివ్వకుండా ఇక్కడి పోలీసులు సఫల మయ్యారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఒ క్క ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 200 మందికి పైగా నక్సలైట్లు మరణించారని పోలీసులు చెబుతున్నారు. గడచిన రెండేళ్లుగా ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మావో యిస్టు పార్టీకి చెందిన పలువురు మరణించగా తాజాగా శుక్రవారం జరిగిన భారీఎన్‌కౌంటర్ మావో యిస్టు పార్టీకి తీరనినష్టం కలుగచేసిందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.

# తెరకెక్కనున్న 'దళపతి 69'



విజయ్ సినిమా కెరీర్‌లో ఆఖరి చిత్రం దళపతి 69ని అత్యంత వైభవంగా ప్రారంభించింది కెవియన్ ప్రొడక్షన్స్. పూజా కార్యక్రమాలతో భారీ సినిమాకు కొబ్బరికాయ కొట్టేశారు. నవరాత్రుల్లో రెండో రోజున ఈ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలు కావడం ఆనందంగా ఉందంటున్నారు మేకర్స్. సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణులు సమక్షంలో ఆత్మీయంగా జరిగింది దళపతి 69 మూవీ పూజ. శనివారం నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. దళపతి కెరీర్‌లో హిస్టారిక్ ప్రాజెక్ట్ ఇది. సిల్వర్ స్క్రీన్ మీద ఆయన చివరిసారిగా కనిపించనున్న చిత్రం ఇదే. దళపతి ఫ్యాన్స్‌కి ఇదొక ఎమోషనల్ ప్రాజెక్ట్. విజయ్ సరసన ఈచిత్రంలో పూజా హెగ్డే నాయికగా నటిస్తున్నారు. బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపిస్తారు. గౌతమ్ వాసుదేవ మీనన్, నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్ట్రెస్ ప్రియమణి, వెటరన్ యాక్టర్ ప్రకాష్ రాజ్, రెయిజింగ్ స్టార్ మమిత బైజు ప్రధాన పాత్రల్లో మెప్పించడానికి సిద్ధమవుతున్నాయి. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కెవియన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా వెండితెర మీద విలక్షణమైన నటనతో బాక్సాఫీస్‌ని షేక్ చేస్తున్న విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న సినిమా ఇది. అనిరుద్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తారు. ప్రదీప్ ఇ రాఘవ్ ఈ సినిమాకు ఎడిటింగ్ విభాగానిన హ్యాండిల్ చేస్తున్నారు. అనల్ అరసు యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. సెల్వ కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. పల్లవి సింగ్ కాస్ట్యూమ్స్ విభాగాన్ని హ్యాండిల్ చేస్తున్నారు. ధీరన్ అదిగారమ్ ఒంద్రు, మాస్టర్ సినిమాలకు పనిచేసిన సత్యన్ సూర్యన్..దళపతి 69ని మరో రేంజ్‌లో చూపి స్తారనే కాన్ఫిడెంట్స్ ఆల్రెడీ ప్రేక్షకుల్లో క్రియేట్ అయింది. ప్యాన్ ఇండియా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. తమిళ్, తెలుగు, హిందీలో 2025 అక్టోబర్‌లో విడుదల కానుంది. ఈ సినిమా విజయ్ లెగసీని దృష్టిలో పెట్టుకుని, ఆయన నటిస్తున్న చివరి సినిమాను అత్యంత భారీగా, తరాలు గుర్తు పెట్టు కునేలా తెరకెక్కించే పనిలో ఉన్నారు మేకర్స్.

# తెలుగు ఫిలిం ఛాంబర్ మీట్ ద ప్రెస్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని తెలుగు చలన చిత్ర పరిశ్రమకి ప్రాతినిధ్యం వహిస్తున్న అపెక్స్ బాడీ అయిన తెలుగు ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ మీడియాలో తెలంగాణకు చెందిన ఒక గౌరవనీయ మహిళా మంత్రి తెలుగు చలనచిత్ర పరిశ్రమకి చెందిన వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించి చేసిన అభ్యంతరకరమైన, ధృవీకరించబడని, వ్యక్తిగత వ్యాఖ్యల పట్ల బాధ, ఆవేదనను వ్యక్తం చేస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, తెలుగు సినీ సెలబ్రిటీలు, ఇతర ఫిల్మ్ ప్రాటర్నిటీ సభ్యులు చాలా మందికి సులువైన టార్గెట్‌గా మారారు. ఇతరుల దృష్టిని ఆకర్షించడం కోసం తెలుగు సినిమాకు సంబంధించిన వ్యక్తులపై చేసిన దుర్మార్గమైన, హేయమైన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా మొత్తం తెలుగు సినీ పరిశ్రమ ఏకతాటిపై నిలబడుతుందని తెలియజేయుచున్నాము. రాజకీయాలు, చలన చిత్ర పరిశ్రమ సమాజంపై గణనీయమైన ప్రభావాన్నిచూపుతాయి. ఈ రంగాలు పరస్పర సహకారం, గౌరవంఅందిపుచ్చుకుంటూ సమాజంలో తమ బాధ్యతను గుర్తెరిగిఉండడం చాలా కీలకం. రాజకీయ నాయకులు అపారమైన అధికారాన్ని కలిగి ఉంటారు. సినిమాలు సాంస్కృతిక కథనాలను రూపొందిస్తున్నాయన్నది వాస్తవం. ఈ రకమైన సంఘటనలు సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, వారు ఉండే ప్రపంచం యొక్క వ్యత్యాసాన్ని తెలియచేస్తూ హైలైట్ అవుతాయి. ప్రజాస్వామ్య దేశంలో వాక్ స్వాతంత్ర్యాన్ని ప్రభావవంతమైన వ్యక్తులు, అధికారంలో ఉన్న వ్యక్తులు దుర్వినియోగం చేయకూడదని పేర్కొనుచున్నాము. అనేక సంవత్సరాల నుంచి గమనించింది. ఏమనగా, వేరే ఏదైనా సమస్యను దృష్టిని మరల్చడం కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని వ్యక్తుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఒక ఫ్యాషన్‌గా మారింది. సంస్కృతిని ప్రభావితం చేయడంలో, సాధారణ ప్రజల దృక్కోణాలను రూపొందించడంలో ఫిల్మ్ ప్రాటర్నిటీ సహాయపడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రాజకీయాలు జీవితాలను ప్రభావితం చేసే విధానాలను రూపొందిస్తాయి. రాజకీయ నాయకులు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలి. సినిమాలు సమాజంలో సామాజిక బాధ్యతను తెలియచేసేలా ప్రతిబింబిస్తాయి. ఈ రెండు ప్రపంచాల మధ్య వ్యత్యాసాన్ని అందరూ అభినందిద్దాం, ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాలకు సమాజం యొక్క అభివృద్ధి కోసం నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్దాం. ఇలాంటి హేయమైన చర్యలను మానుకోవాలని, అందరినీ కోరుతున్నాము. మా మీడియా మిత్రులను నైతిక, వివేకవంతమైన సూత్రాలు, విలువలను పాటించవలసిందిగా కోరుతున్నాము. తెలుగు చలనచిత్ర పరిశ్రమ జాతి/లింగ/మత వివక్ష లేకుండా లౌకిక సంస్థగా ఎల్లప్పుడూ ముందంజలో ఉండి అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను తెచ్చిపెట్టింది. తెలుగు ఫిల్మ్ ఆఫ్ కామర్స్ ఇప్పుడు, భవిష్యత్తులో తమ సభ్యులకు అండగా నిలుస్తుంది. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన సభ్యుల వ్యక్తిగత జీవితాలతో ముడిపడి సున్నితమైన విషయాలపై ఎవరైనా ఈ విధంగా మాట్లాడిన యెడల అలాంటి వారిపై బలమైన తగిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడరాని మరొకసారి తెలియ చేస్తున్నాము.

# బాలీవుడ్‌లో దేదీప్యమానంగా 'రకుల్' కెరీర్

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ బాలీవుడ్‌ఓ దేదీప్యమానంగా సాగిపోతున్న విషయం విదితమే. సౌత్ నుంచి నార్త్‌కి వెళ్లిన నాటి నుంచి ఏదో సినిమాతో బిజీగానే ఉంది. ప్రేమించి నిర్మాత జాకీ భగ్నాని వివాహం చేసుకుంది. అతడిప్పుడు కొన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రకుల్ భర్తకు సహకారంగా నిలుస్తుంది. తాను చేయాల్సిందల్లా వెనుకుండి చేస్తుంది. జాకీ భగ్నానీ నిర్మించిన సినిమాలు వరుసగా వైఫల్యం చెందడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్నది తెలిసిందే. దేవర, ఫ్యాన్స్ కోసం ఆ సర్‌ప్రైజ్ వచ్చేసింది.



అయినా రకుల్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని అందిస్తూ ముందుకు సాగుతుంది. ఓ వైపు నటిగా కొనసాగుతూనే మరోవైపు ఇల్లాలుగా ఇంటిని చక్కదిద్దుతుంది. ఆ విషయం పక్కన బెడితే రకుల్‌కి తెలుగు సినిమాలో ఆ మధ్య ఓ గొప్ప అవకాశం వచ్చిన విషయం విదితమే. లెజెండరీ నటులు ఎన్టీఆర్ బయోపిక్‌లో భాగంగా శ్రీదేవి పాత్రలో నటించే అవకాశం రకుల్‌నే వరించింది. ఎంతో మంది సీనియర్ నటీమణులున్నా, వాళ్లందర్నీ కాదని దర్శకుడు క్రిష్ రకుల్ ఏరికోరి తీసుకున్నారు. గేమ్ ఛేంజర్ పై లైకా ఆశలు రకులు ఫేస్ కూడా కాస్త శ్రీదేవి రూపానికి దగ్గరగా ఉంటుంది అన్న కారణంగా ఆ ఛాన్స్ వరించింది. దర్శకుడు పెట్టుకున్న నమ్మకాన్ని రకుల్ నిలబెట్టిందనుకోండి. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి తన మనసులో ఏమనుకుంటుందో రివీల్ చేసింది. నా కెరీర్‌లో మర్చిపోలేని అద్భుతమైన క్షణాల్లో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రో నటించడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఓ గొప్ప గౌరవం. నాకు తెలిసి ఆమెలాంటి వారు ఎవరూ ఉండరు. తనలా నటించడం కూడా అసాధ్యం అన్నది నా అభిప్రాయం. ఆమె పాత్ర ఓ గొప్ప అనుభూతినిచ్చింది. శ్రీదేవి అన్ని భాషల్లోనూ నటించారు. అలా నటించడం చిన్న విషయం కాదు. మూడు షిఫ్టులు పనిచేసిన నటి. ఆమె అంటే నాకెంతో అభిమానం అన్నారు.

# 'జనక అయితే గనక' ప్రెస్‌మీట్

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హర్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా జనక అయితే గనక అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్‌లు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. రీసెంట్‌గా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈవెంట్‌లో దిల్‌రాజు మాట్లాడుతూ, ఇప్పటికే మా సినిమాను చాలా మందికి షో వేశాం. ఆ రియాక్షన్సే ఇప్పుడు మీడియాకు చూపించాను. త్వరోలనే మీడియాకి కూడా షో వేస్తాను. మీడియా ముందుకు షో వేయాలంటే కాస్త భయంగానే ఉంటుంది. కానీ మంచి సినిమాను తీశాం. కాబట్టి మీడియాకు ముందూనే షో వేస్తాను. సినిమా హిట్ అయితే అందరికీ సంతోషంగా ఉంటుంది. అక్టోబర్ 6న విజయవాడలో పబ్లిక్ షో వేస్తున్నాం. 8వ తేదీని తిరుపతిలో షో వేస్తున్నాం. హ్యాపీ డేస్, శతమానం భవతి చిత్రాలు ఓవర్సీస్‌లో ముందుగా రిలీజ్ చేశాను. ఆ సెంటిమెంట్‌తోనే ఇప్పుడు కూడా ఈ మూవీని ముందుగా అంటే అక్టోబర్ 10న ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తున్నాను. 11న ఇక్కడ ప్రీమియర్లు వేసి, 12న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నాం అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, మా చిత్రం అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ చూడండి. ఓ ఒక్కర్నీ కూడా నిరాశ పర్చదు. ఇప్పటి వరకు సినిమా చూసిన వాళ్లంతా కూడా బాగుందని చెబుతున్నారు అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, సందీప్ రెడ్డి ఈ కథను కరోనా టైంలో చెప్పాడు. ఇలాంటి పాయింట్‌తో అంటే దిల్‌రాజు ఒప్పుకుంటారా? లేదా? అని సందీప్ అనుకున్నారు. కానీ దిల్‌రాజుకి ఓ ఐదు నిమిషాలు చెప్పడం, ఆ పాయింట్ నచ్చడంతో ముందుకు జరిగింది. ఈచిత్రం మాకు చాలా స్పెషల్. సందీప్‌తో ఆరేళ్లుగా ప్రయాణం చేస్తూ వస్తున్నాను. ఐడియాలజీని నమ్మి ముందుకు వెళ్లండని సాయి దుర్గ తేజ్ చెబుతుంటారు అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, దిల్ రాజు, హర్షిత్‌కి, సుహాస్‌కి థాంక్స్. మా టీజర్‌ను లాంచ్ చేసిన ప్రభాస్‌కి థాంక్స్ అన్నారు. హీరోయిన్ సంగీర్తన



మాట్లాడుతూ, మా చిత్రం అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి. మా టీజర్, ట్రైలర్‌లకు ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కూడా అందరికీ నచ్చుతుంది అన్నారు.

# అక్టోబర్ 25న 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్‌ఫుడ్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి కనెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితేఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో ఉంది.



ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో ఉంటాయి అన్నారు. మూవీ టీమ్: హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి. కొరియోగ్రఫి: జెడి మాస్టర్.

# 'మేన్షన్ హౌస్ మల్లేష్' టైటిల్ పోస్టర్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షిభాస్కర్ల ప్రధాన పాత్రలలో బాల సతీష్ దర్శకత్వంలో కనక మేడల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ నిర్మిస్తున్న సినిమాకి మెన్షన్ హౌస్ మల్లేష్ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. డైరెక్టర్ శైలేష్ కొలను ఈసినిమా టైటిల్ పోస్టర్‌ని లాంచ్ చేశారు. హీరో శ్రీనాథ్ మాగంటి వైట్ అండ్ వైట్‌లో బ్లాక్ షేడ్స్‌తో కింగ్ చైర్‌లో కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తున్న టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్‌లో గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్ కుమార్ కసిరెడ్డి డైనమిక్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కనిపించడం క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నారు. అమ్మ ముత్తు డివోపి కాగా, గ్యారీ బిహెచ్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహించారు. త్వరలోనే ఈ మూవీ థియేటర్స్‌లోకి రానుంది. తారాగణం: శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్ గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సాయి ప్రసన్న, పద్మ నిమ్మనగోటి, హరి రెబెల్. రచన, దర్శకత్వం: బాల సతీష్, నిర్మాత: రాజేష్, బ్యానర్: కనకమేడల ప్రొడక్షన్స్, సంగీతం:సురేష్‌బొబ్బిలి, డివోపి: అమ్మముత్తు, ఎడిటర్:గ్యారీబిహెచ్, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, పూర్ణాచారి, అనిరుద్ శాండిల్య మారంరాజు, తరుణ్ సైదులు, పబ్లిసిటీ డిజైన్: ది బ్రాండ్ వాండ్ పిఆర్వో: వంశీ-శేఖర్.



# 'క' నుంచి మాస్ జాతర సాంగ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొంది స్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. క సినిమా నుంచి మాస్ జాతర సాంగ్‌ను ఈ నెల 7వ తేదీన విడుదల చేయ బోతున్నారు. సామ్ సిఎస్ మ్యూజిక్ అందించిన క సినిమా నుంచి వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్ ఇప్పటికే రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మాస్ జాతర సాంగ్ మీద కూడా మ్యూజిక్ లవర్స్‌లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. క సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీరామ్ తదితరులు.



# ఈ నెల 5న 'మట్కా' టీజర్ లాంచ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మట్కా. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్ మూవీగా రూపొందుతున్న మట్కాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్ కుమార్ సినిమాటోగ్రాఫర్. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. షూటింగ్ చివరి దశలో ఉన్న మట్కా నవంబర్ 14న విడుదల కానుంది. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్టూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్. మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.





# నవరాత్రుల్లో నవరంగులు !



అమ్మవారిని నవరాత్రుల్లో ఒక్కో అవతారంలో పూజిస్తుంటారు కదా! అయితే, కొన్ని ప్రాంతాల్లో రూపానికి తగినట్లుగా తొమ్మిది రోజులూ తొమ్మిది రంగుల దుస్తులను ధరించి భక్తులు దుర్గామాతను కొలుస్తారు. అవేంటంటే..

**మొదటి రోజు : శైలపుత్రి ..** ఈ రోజు పర్వతపుత్రిని తెలుపురంగు దుస్తులు ధరిస్తారు. ఇది ప్రకృతికీ, సంతానానికీ, శాంతికీ, వృద్ధికీ, ప్రశాంతతకూ ప్రతీక అట.

**రెండోరోజు : బ్రహ్మచారిణి** ఈ రోజు ఆకుపచ్చరంగు దుస్తులు ధరిస్తారు. ఇది ప్రకృతికీ, సంతానానికీ, శాంతికీ, వృద్ధికీ, ప్రశాంతతకూ ప్రతీక అట.

**మూడోరోజు : చంద్రఘంట ..** నవరాత్రి మూడోరోజున చంద్రఘంట రూపంలో అమ్మ వారిని పూజిస్తారు. ఈ రంగు సమతుల భావోద్వేగాలకు ప్రతీక. మనలోని కోపం, బాధ, సంతోషం.. లాంటి భావోద్వేగాలు అదుపులో ఉండాలని దీని అంతర్థాం.

**నాలుగోరోజు: కూష్మాండ..** దేవిని ఈ రోజు నారింజ రంగు దుస్తులు వేసుకుని పూజిస్తారు. ఈ రంగు మనలో ఉల్లాసాన్నీ, సానుకూల దృక్పథాన్నీ, ఉత్సాహాన్నీ నింపుతుంది.

**ఐదో రోజు: స్కందమాత..** పసుపు రంగు సంతోషానికీ, ఆశకీ, కాంతికీ చిహ్నమట.

**ఆరోరోజు : కాత్యాయని..** ఎరుపు రంగు ధైర్యసాహసాలకు చిహ్నం. విజయమానికి ప్రతీక. మనలో అంతులేని శక్తిని నింపుతుందట.

**ఏడోరోజు: కాళరాత్రి,** నీలి వర్ణం ముక్తినీ, గాంభీర్యాన్నీ సూచిస్తుంది. ఈ రంగు దుస్తుల్లో అమ్మవారిని పూజించడం వల్ల మనలో స్థిరత్వం, ప్రశాంతత కలుగుతాయి.

**ఎనిమిదోరోజు : మహాగౌరి ,** గులాబీరంగు ప్రేమ, ఆప్యాయత, సామరస్యాలను సూచిస్తుంది. మనోహరంగా ఉండి, బంధాలను మరింత దగ్గర చేస్తుంది.

**తొమ్మిదోరోజు : సిద్ధిధాత్రి..** ఊదా రంగు దుస్తులు ధరించడం ద్వారా జ్ఞానోదయం, విలాసం, వైభవం, శ్రేష్ఠత లభిస్తాయి. సకల సంపదలూ, ఐశ్వర్యాలూ కలుగుతాయని భావిస్తారు. ఇలా దుస్తులే కాదు, ఇంటినీ, మందిరాన్నీ ఈ రంగుల పూలు, ఆకులతోనూ ఈ తొమ్మిదిరోజుల పాటు అలంకరిస్తారట. తద్వారా మనసంతా సానుకూల ఆలోచనలతో ఉండాలన్నదే వీటన్నింటి పరమార్థమట. □

## కొబ్బరి పువ్వు



కొబ్బరి పువ్వు తినడానికి రుచిగా ఉండడమే కాకుండా ఎన్నో ఆరోగ్యకరమైన పోషకాలను కూడా కలిగి ఉంటుంది. □

# సమాజ సేవా నిధుల కోసం..

'అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి' అనుకునే వారు చాలామందే! కానీ ఈ విషయాన్ని చేతల్లో నిరూపిస్తోంది భారత సంతతికి చెందిన టీనేజర్ ప్రిషా తాప్రే. సమాజ సేవ చేయాలన్న లక్ష్యాన్ని చిన్న వయసులోనే ఏర్పరచుకున్న ప్రిషా..

ఈ క్రమంలో పేద చిన్నారుల ఆకలి తీరానచలనుకుంది. ఈ ఆలోచనతోనే ఈ దిశగా పనిచేస్తోన్న ఓ స్వచ్ఛంద సంస్థ కోసం నిధులు సేకరించేందుకు ఇటీవలే ఇంగ్లీస్ ఛానల్‌ను ఈదింది. తద్వారా ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంది ప్రిషా. సమాజ సేవలో ఇది ఆరంభం మాత్రమే! అంటోన్న ఈ అమ్మాయి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..





ప్రిషా తల్లిదండ్రులది ముంబయి. కొన్నేళ్ల క్రితమే ఇంగ్లండ్‌లోని వాట్‌ఫోర్డ్ సిటీకి వెళ్లి స్థిరపడ్డారు. అక్కడే పుట్టి పెరిగింది ప్రిషా. చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉండే ఆమె.. మరోవైపు క్రీడల పైనా మక్కువ పెంచుకుంది. ఈ ఇష్టంతోనే 12 ఏళ్ల వయసులోనే ఈతను ఎంచుకున్న ప్రిషా అక్కడి వాట్‌ఫోర్డ్ స్విమ్మింగ్ క్లబ్‌లో శిక్షణ తీసుకుంది. వివిధ రకాల క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు కూడా సాధించింది.

**11 గంటలు.. 21 మైళ్లు!...** సమాజ సేవ చేయాలన్నది ప్రిషా మరో ఆకాంక్ష. ఈ క్రమంలో గతేడాది ఛానల్‌కు సంబంధించిన రిలే బృందంలో చోటు దక్కించుకున్న ఈ టీనేజర్. ఈతకు సమాజసేవతో ముడిపెట్టి నిధులు సమకూర్చాలనుకుంది. ఈ ఆలోచనతోనే భారత్, యుకె వ్యాప్తంగా పేద చిన్నారుల సంక్షేమం కోసం పాటు పడుతూ.. వాళ్ల ఆకలి తీర్చుతొన్న 'అక్షయ పాత్ర ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థకు నిధులు సమకూర్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదాలని సంకల్పించుకుంది. ఇందులో భాగంగానే అక్కడి డోవర్ నుంచి క్యాప్ గ్రిన్ నెజ్ ప్రాంతం వరకు సుమారు 21 మైళ్ల దూరాన్ని 11 గంటల 48 నిమిషాల్లో ఈదింది. ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఒకరిగా గుర్తింపు సంపాదించుకుంది పిషా. ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదడమంటే సవాలే! ఎందుకంటే మంచు గడ్డల్లాంటి చల్లటి నీళ్లు, నీటిలో దాడి చేయడానికి సిద్ధంగా ఉండే జెల్లీ ఫిష్‌లు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్ని తట్టుకొని లక్ష్యాన్ని పూర్తి చేశానంటే నమ్మలేక పోతున్నా. ఈత ప్రారంభించిన తొలి మూడు గంటలు సవాలుగా అనిపించింది. ఆపై ఆడుతూ పాడుతూ ముందుకు సాగాను. అంటోంది టీనేజర్.

**ఇది ఆరంభమే:..** అక్షయ పాత్ర ఫౌండేషన్ నిధుల సమీకరణలో భాగంగా ఇటీవలే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈది సుమారు రూ.4.09 లక్షల నిధుల్ని సమీకరించిన ప్రిషా.. సమాజ సేవలో తాను చేసిన మొదటి మంచి పని ఇదే అంటోంది. భారత్, యూకెల్లో చిన్నారుల సంక్షేమం కోసం కృషి చేస్తోన్న అక్షయ పాత్ర ఫౌండేషన్ కోసం నిధులు సమీకరించడం సంతోషంగా ఉంది. తొలి ప్రయత్నంలోనే సుమారు రూ.4 లక్షలకు పైగా నిధులు సమీకరించగలిగాను. సమాజ సేవలో భాగంగా నా జర్నీ దీంతోనే మొదలైంది. ఇది చాలా సంతృప్తిగా అనిపిస్తోంది. అందుకే దీన్ని ఇలాగే కొనసాగించాలనుకుంటున్నా.. అంటోంది ప్రిషా. ఇలా చిన్న వయసులోనే పెద్ద మనసుతో ఆలోచిస్తోన్న ఈ ఇండో-బ్రిటన్ అమ్మాయి ప్రయత్నాన్ని చాలామంది కొనియాడుతున్నారు. □

## నేడు అలంకరణ

# శ్రీ అన్నపూర్ణ దేవిగా దుర్గమ్మ



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో మూడవ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిబిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేథాశక్తి, వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది. ప్రపంచ సృష్టి పోషకరాలు 'అమ్మ' అనే అంతరార్థం ఈ అవతారంలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. బుద్ధి, జ్ఞానాలను ఈ తల్లి వరంగా ప్రసాదిస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచే భక్తుల పోషణాభారం వహించటమే కాక, జ్ఞాన సంపద, వైరాగ్యం కలిగించి తద్వారా అత్యుత్తమమైన మోక్ష మార్గం ప్రసాదిస్తుందని ఆర్షవాక్యం.

**అలంకారం:** అమ్మవారిని గడపపచ్చ వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహ" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దధ్యన్నం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

# నేడు నానబియ్యం బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.



**ఈ రోజు నైవేద్యం:** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు.

## చెలి చిట్కా

పాల లో పుదీనా ఆకులు వేస్తే విరగవు

# దాండియా ఆడదాం..











దేశవ్యాప్తంగా నవరాత్రి సందడి మొదలైంది. ఓవైపు భక్తి భావన.. మరోవైపు నృత్యాలతో కోలాహలం. చిన్నాపెద్దా ఓ చోట చేరి నవరాత్రులన్నీ సందడిగా గడిచిపోతాయి. నవరాత్రి అనగానే గుర్తొచ్చేది దాండియా కూడా! ఈ గుజరాతీ జానపద నృత్యం మనకీ కొత్తేమీ కాదు. స్నేహితులతో సరదాగా అలా ఆడిపాడడానికి ఉత్సాహం చూపేవారూ ఎందరో! అయితే దాండియా అంటే సంగీతానికి తగ్గట్టుగా పాదం కదిపేయడమే కాదు. ఆహార్యమూ నృత్యం చేస్తున్నట్లే ఉంటుంది. అలలుగా కదిలే గాగ్రా.. ఆ సందడికి సవ్వడి చేసే గవ్వలూ, మువ్వలూ.. వెలుగులకు తళుక్కుమనే అద్దాలూ! ఇక పెద్ద జుంకీలు, పట్టీలు, నెక్లెస్‌లు, గాజులను జతచేస్తే పెరిగే అందమే వేరు. కానీ తొలి ప్రాధాన్యం మాత్రం రంగురంగులతో మెరిసిపోయే వస్త్రాలదే ! దాండియా నృత్యంలో మనది అందె వేసిన చేయి కాకపోయినా.. ఆ వస్త్రధారణలో నలుగురితో అలా అలా ఆడిపాడినా వచ్చే సంతృప్తే వేరు. మీరూ ఆ ఆనందాన్ని ఆస్వాదించాలనుకుంటే ఈ గాగ్రా లేదా చనియా చోలీలను చూసేయండి. కోట్‌తో, అటాచ్‌డ్ చున్నీతో వేగంగా సిద్ధమవడంలో సాయం చేయడమే కాదు.. సౌకర్యవంతంగానూ అనిపిస్తాయి. మనమూ వీటిని ప్రయత్నించి మురిసిపోదామా? సరదాగా చేద్దామా.. □

## ఆరోగ్య భాగ్యం

# అక్యులార్ ట్యూబర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

కంటికి వచ్చే క్షయ వ్యాధినే అక్యులార్ ట్యూబర్క్యులోసిస్ అని అంటారు. ఇది 1.4-5.74% మందిలో కన్పించే గ్రాన్యులో మాటస్ ఇన్ఫెక్షన్ ఇండియాలో 0.11.5/ ఆఫ్రికాలో 2.8% అమెరికాలో 0.5%, చైనా 12.4% ఇటలీ 13.8%, ఇరాక్ 11.4 జపాన్‌లో 20%, బోస్టన్ 9.86%, సౌదీలో 17.8% మందిలో అక్యులార్ ట్యూబర్క్యులోసిస్ కన్పిస్తుంది. దీని వల్ల కంటి చూపులో తేడా కాకుండా కంటికి డామేజ్ కల్గి శాశ్వత అంధ్యత్వం వస్తుంది.

ఇది పల్మోనరీ టి.బి. వున్న వారిలో వస్తుందని చెప్పలేము. రక్తం, గళ్ళతో కలుషితం కావడం వల్ల, లింఫాటిక్స్ ద్వారా వస్తుంది.

ఇది హైలర్ గ్రంధికి టి.బి. ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వస్తుంది. హైలర్ గ్రంథి పగిలినప్పుడు బాసిల్లై రక్తంలో కలిసి కంటికి వచ్చే అవకాశం ఉంది. పెరి బ్రాంభియల్ గ్రంథులు టి.బి. అప్పర్ లోబ్స్‌లో ఉన్నప్పుడు వస్తుంది. ఇది నయమైన చాలా కాలం తర్వాత కంటికి వచ్చే అవకాశం ఉంది. ట్యూబర్క్యులస్ ప్రోటీన్ హైపర్ సెన్సివిటీ వల్ల వస్తుంది.

**ఇది 4 రకాలుగా వస్తుంది.**

**ఎ.** ఫాలిన్ బాడీ రియాక్షన్: టిస్యూ సెన్సివిటీ తగ్గడం వల్ల వస్తుంది. ఇవి దానంతట అదే తగ్గిపోతుంది. లేదా కొరాయిడ్, ఐరిస్, రెటీనా పై చిన్న మిలియరీ ట్యూబర్క్యుల్స్ లాగా ఉంటుంది.

**బి.** పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న, ఇన్ఫెక్షన్స్ వల్ల హైపర్ సెన్సివిటీ ఏర్పడిన వస్తుంది.

**సి.** యుక్త వయస్కుల్లో సిస్టిమిక్ ఇన్ఫెక్షన్ తగ్గిన తర్వాత వస్తుంది. ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో క్రానిక్‌గా ఉంటుంది. తరుచుగా వచ్చే ఆస్కారముంది. ఉదా: స్క్లీరో కెరటైటిస్.

**డి.** పెద్దవారిలో వస్తుంది. క్రానిక్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. **ఉదా:** క్రానిక్ యువైటిస్.

చరిత్ర : 1707లో మొదటి అక్యులార్ క్షయ కంటికి రావడం గుర్తించారు ఇది ఎండమిక్ ఏరియాలో ఎక్కువగా వస్తుంది. 1855లో ఎడ్వర్డ్ వాన్ జాగర్, 1867 కోన్హమ్ అనే ఇద్దరు శాస్త్రవేత్తల కృషి ఫలితంగా కోరాయిడల్ ట్యూబర్క్యుల్‌కి మొదట రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కంటికి క్షయ వస్తుందని అందరికి తెలియ వచ్చింది.



**రకాలు: 2 రకాలుగా ఉంటుంది.**

**ఇంట్రా అక్యులార్ టైప్ :** డైరక్ట్ ఇన్ఫెక్షన్, ఇన్‌డైరక్ట్ ఇన్ఫెక్షన్

ఇది హైపర్ సెన్సివిటీ రెస్పాన్స్ మైకో బాక్టీరియల్ ఆంటిజెన్స్‌ను బట్టి ఉంటుంది. ఇది యుని (ఒక ప్రక్క), బై లెటరల్ రెండు ప్రక్కల వస్తుంది.

**సూపర్ ఫిషియల్ టైప్ :** ఇది రెండు రకాలుగా ఉంటుంది.

- ప్రైమరీ ఇన్ఫెక్షన్,
- సెకండరీ ఇన్ఫెక్షన్

**ప్రైమరీ ఇన్ఫెక్షన్ :** టి.బి. కాంజెక్టివైటిస్ : బైటి నుంచి ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు వస్తుంది. ఇది శరీరంలో ఎక్కడైనా రావచ్చు. అరుదుగా వస్తుంది. పిల్లలు, యుకనత వయస్కుల్లో వస్తుంది. ఇది క్యుటేనియస్ టి.బి. ల్యూపస్ ఇన్ఫెక్షన్ వల్ల కనురెప్పలు, కంజెక్టివా (కనుగుడ్డు తెల్ల భాగం), కార్నియా ఎఫెక్ట్ అవుతుంది. కార్నియల్ అల్సరేషన్ ఏర్పడుతుంది. □


# క్రీములు ఫ్రిజ్‌లో..

చాలా వరకూ స్కిన్ కేర్ ఉత్పత్తులపై ఎండ తగలని, చల్లగా ఉండే ప్రదేశాల్లో ఉంచమనే ఉంటుది. చర్మానికి చల్లగా వేసే ప్యాక్‌లు ఎంత హాయిగా అనిపిస్తాయో! అలాంటప్పుడు వీటినీ ఫ్రిజ్‌లో పెట్టి వాడుకుంటే..? ఆహార పదార్థాలు త్వరగా పాడవకుండా ఫ్రిజ్‌లో పెడతాం కదా! అది స్కిన్ కేర్ ఉత్పత్తులకూ వర్తిస్తుంది. సహజ, సేంద్రియ ఉత్పత్తుల్లో నిల్వ కారకాలు వాడరు. దీంతో త్వరగా పాడయ్యే అవకాశమెక్కువ. ఇలాంటప్పుడు వాటిని ఫ్రిజ్‌లో పెడితే త్వరగా పాడవ్వవు. కళ్ల ఉబ్బడం, మంట పుట్టడం లాంటివి జిగిరితే చల్లని నీటిలో తడిపి, పిండేసిన వస్త్రాన్ని కళ్లపై ఉంచుతాం. కీర, బంగాళదుంప ముక్కల్ని చల్లగా ఉంచినా త్వరగా ప్రయోజన ఉంటుంది గమనించారా? ముఖం మంటగా ఉంచినప్పుడు, ఏవైనా అలర్జీలు వచ్చినా చల్లగా ఏదైనా ఉంచితే ఎంత హాయిగా ఉంటుంది? అన్నీ ప్రయోజనాలే. ఇంకెందుకు ఆలస్యం.. క్రీములన్నీ ఫ్రిజ్‌లో పెట్టేద్దాం అంటారా? ఆగండాగండి..చల్లదనం చర్మానికి మంచిదే!కానీ అన్నింటికీ ఒకే మంత్రం అంటేఎలా? ఐ క్రీములు అలసిన కళ్లను సేదతీరుస్తాయి. ఉబ్బు,గీతలు వంటివీ తగ్గస్తాయి. వీటిని పెడితే ప్రయోజనమే. జెల్ ఆధారిత, షీట్ మాస్క్‌లుకూడా చల్లగా ఉన్నప్పుడు మరింత ప్రయోజనాన్ని అందిస్తాయి. పైగా చర్మానికి తాజా లుక్‌ని ఇస్తాయి. వీటినీ పెట్టొచ్చు. ఇక సీరమ్‌లు.. ముఖ్యంగా విటమిన్ సి ఉన్నవి ఆక్సిడేషన్‌కి గురయ్యే అవకాశమెక్కువ.కాబట్టి, వీటికీ చోటివ్వొచ్చు. అలోవెరా జెల్, రోజ్‌వాటర్, మిస్ట్‌లు.. అన్నీ మేలు చేసేవే! అయితే ఆయిల్ బేస్డ్, క్లే ఆధారిత ఉత్పతత్తులను పెడితే వాడటానికి ఇబ్బందిగా మారతాయి. ఇక క్రీముల్లో బోలెడు పదార్థాలను వాడతారు. అవి వేటికవే విడిపోయేప్రమాదం ఉంటుంది. సన్‌స్క్రీన్‌దీ అదే పరిస్థితి. కాబట్టి, వాటిని గది ఉష్ణోగ్రతకే పరిమితం చేస్తే సరి. అయితే వాటి మూతలు గట్టిగా పెడుతున్నారా అన్నది గమనించుకోవడం మాత్రం తప్పనిసరి. □



# ఎముకల ఆరోగ్యం కోసం..

మహిళలకు ఎదురయ్యే సమస్యల్లో ఆస్టియో పోరోసిస్ ఒకటి. ఎముకలు బలహీనపడి, విరిగిపోవడం ఈ సమస్యలోకని పిస్తుంది. పురుషులతో పోల్చితే మహిళల్లోనే ఆస్టియో పోరోసిస్ రిస్క్ ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు హార్మోన్ల మార్పులే కారణమంటు న్నారు. ముఖ్యంగా ఎముక ఆరోగ్యంలోకీలకపాత్ర పోషించే ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయులు మెనోపాజ్‌కు చేరువయ్యే మహిళల్లో తగ్గిపోతాయి. ఫలితంగానే ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు. ఈ క్రమంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని పదార్థాలు తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్నారు.




- వెన్న తొలగించిన పాలు, కప్పు పెరుగు తీసుకోవడం వల్ల రోజువారీ శరీరానికి కావాల్సిన క్యాల్షియంలో 30 శాతం వరకూ అందుతుంది. అలాగే విటమిన్'డి'ని కూడా పొందచ్చు.
- ఛీజ్‌లో కూడా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. అయితే ఇందులో క్యాలరీల శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మోతాదుకు మించకుండా తీసుకోవాలి.
- కోడిగుడ్లలో క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. శరీరానికి అవసరమైన విటమిన్ 'డి' కూడా అందుతుంది. కాబట్టి రోజుకో గుడ్డు తీసుకోవడం తప్పనిసరి.
- పాలు, పాల పదార్థాలు నచ్చని వారు పాలకూర తీసుకోవచ్చు. కప్పు ఉడికించిన పాలకూరలో రోజులో శరీరానికి అవసరమైన క్యాల్షియంలో 25 శాతం వరకూ అందుతుంది. దీంతోపాటు పీచు, ఇనుము, 'ఎ' విటమిన్ కూడా శరీరానికి అందుతాయి. □

# పాస్తా రుచిగా

పిల్లలు ఎప్పు డైనా స్పైసీ స్నాక్ కావాలని మారాంచేస్తే మసాలా పాస్తాను తయారు చేయండి.

**కావలసినవి :** పాస్తా-ఒకటిన్నర కప్పు, చిన్నగా తరిగిన, అల్లం, వెల్లుల్లి ముక్కలు-అర టీస్పూన్ చొప్పున, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి-రెండు చొప్పున, క్యారెట్, క్యాప్సికం ముక్కలు టేబుల్‌స్పూన్ చొప్పున, ఉప్పు-రుచికి సరిపడా, చిన్నగా తరిగిన టొమాటోలు-రెండు మిరియాలపొడి-పావు టీస్పూన్, గరంమసాలా, కారం, ధనియాల పొడి-అర టీస్పూన్ చొప్పున, టొమాటోసాస్-టేబుల్‌స్పూన్, రెడ్‌చిల్లీసాస్-టీస్పూన్, కొత్తిమీర తురుము-గుప్పెడు.

**తయారీ :** గిన్నెలోని ఐదు కప్పుల నీళ్లు తీసుకుని వేడిచేయాలి. కొద్దిగా ఉప్పు, కాస్త నూనె వేయాలి. ఇలా నూనె వేయడం వల్ల పాస్తా అతుక్కోకుండా పొడిపొడిగా ఉంటుది. నీళ్లు మరుగుతున్నప్పుడు గోధుమ పాస్తా వేసి మెత్తగా ఉడికించాలి. నీళ్లు లేకుండా వడకట్టుకుని ప్లేటులో వేసుకోవాలి. కడాయిలో నూనె పోసి అల్లం, వెల్లుల్లి తరుగు, తర్వాత ఉల్లిపాయ, పచ్చిమర్చి ముక్కలు, క్యారెట్, క్యాప్సికం, టొమాటో ముక్కలు వేసుకుని వేయించాలి. మూడు వంతులు వేగిన తర్వాత మరియాల పొడి, కారం, గరం మసాలా, ధనియాల పొడులను వేయాలి. □



# టీమిండియాలోకి డేంజరస్ బౌలర్!



## 6న టి20 సిరీస్‌కు టీమ్ సిద్ధం

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ మధ్య మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ నుండి ఈ సిరీస్ మొదలు కానుంది. మొదటి టీ20 మ్యాచ్ ఈ నెల 6వ తేదీన గ్వాలియర్ వేదికగా జరగనుంది. రెండో టి20 9వ తేదీన ఢిల్లీ వేదికగా, మూడో టి20 12న హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి. రెండు మ్యాచ్‌ల టెస్టులో బంగ్లాదేశ్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక గ్వాలియర్‌లో ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం ఇప్పటకే టీమిండియా జట్టును ప్రకటించగా, ఈ సారి కొందరు కొత్త ముఖాలను కూడా చేర్చారు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే సీనియర్లకు భారత్ సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. యువ జట్టును ఎంపిక చేశారు.

ఈ టీమ్‌కు సూర్యకుమార్ నాయకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఫాస్ట్ బౌలర్ మయాంక యాదవ్ పేరు కూడా ఉంది. మయాంక్ యాదవ్ తన వేగం, ఖచ్చితమైన లైన్ అండ్ లెన్త్ కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024తో వెలుగులోకి వచ్చాడు. మయాంక్ తొలిసారిగా జాతీయ స్థాయికి చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా లేదా అనే విషయం ఏమీ చెప్పలేకుండా ఉంది. ఈ జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్య, రియాన్ పరాగ్, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణయ్, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్, జితేశ్ శర్మ, నితీస్‌రెడ్డి, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. కాగా యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి నిచ్చిన నేపథ్యంలో అభిషేక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. వన్ డౌన్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆ తర్వాత రియాన్ పరాగ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ వరుసగా క్రీజులోకి వచ్చే అవకాశం ఉంది. పేస్ ఆల్ రౌండర్లుగా హార్దిక్, దూబే తుది జట్టులో ఉండటం దాదాపుగా ఖరారైంది. దీంతో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి ఎదురు చూపులు తప్పేలా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రవి బిష్ణోయ్ ఎంపిక దాదాపు ఖరారు అయినట్లే. వరుణ్ చక్రవర్తికి నిరాశ తప్పేటట్లు కనిపిస్తోంది.



## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

### 16 పతకాలతో అదరగొడుతున్న అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లు అదరగొట్టేస్తున్నారు. 19 దేశాలు తలపడుతున్న ఈ పోటీల్లో టీమిండియా పతకాల పట్టికలో దూసుకుపోతోంది. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ హవా కొనసాగుతోంది. భారత్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాలను కైవసం చేసుకుంటున్నారు. పురుషుల విభాగంలో టీమిండియా త్రయం తాజాగా స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ముకేశ్ నేలపల్లి, రాజవర్ధన్, హర్సిమర్ సింగ్ రత్తా 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో మెరుపులు మెరిపించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్ర స్థానంలో కొనసాగుతోంది.

ఇప్పటి వరకూ భారత్‌కు 16 పతకాలు లభించాయి. ఇందులో 11 బంగారు పతకాలు ఉండగా, ఒక రజత పతకం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. అంతకు ముందుకు భారత్ క్రీడాకారిణి ఖుషి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషనల్‌లో ఖుషీ 477.3తో మూడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది బరిలోకి దిగిన ఫైనల్లో నార్వేకు చెందిన సినోవీ బర్గ్ 458.4తో స్వర్ణం, నార్వేకు చెందిన కరోలిన్ లుండ్ 458.3తో రజతం సాధించారు. అంతకు ముందు అర్హత రౌండ్‌లో ఖుషి ఏడో స్థానంలో నిలిచింది. నలుగురు క్రీడాకారిణులు పాయింట్లు సమమవగా, కౌంట్ బ్యాక్‌లో ఖుషి ఏడు, ఇటలీకి చెందిన అనా షివాన్ 8వ స్థానం సాధించి ఫైనల్లో అడుగు పెట్టారు.

## మ్యాచ్ ఫిక్సింగ్‌లో.. శ్రీలంక స్పిన్నర్‌పై నిషేధం

**న్యూఢిల్లీ:** శ్రీలంక స్టార్ క్రికెటర్, లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రవీణ్ జయ విక్రమపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) కొరడా ఝుళిపించింది. ఈ లంక స్పిన్నర్‌ను ఏడాది పాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి బ్యాన్ విధించింది. ఐసిసి అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు జయవిక్రమ అంగీకరించడంతో అతనిపై నిషేధం విధించింది. ఇందులో భాగంగా కోడ్‌లోని ఆర్టికల్ 2, 4, 7ని జయ విక్రమ ఉల్లంఘించినట్లు తేలింది. జయ విక్రమ చివరిసారిగా 2022లో శ్రీలంక తరపున ఆడాడు.

అంతకు ముందుకు జయ విక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపింది. 25 ఏళ్ల జయ విక్రమ మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించారని ఐసిసి ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు, 2021 లంక ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అతనిపై ఈ అభియోగాలు మోపింది. జయ విక్రమ లంక ప్రీమియర్ లీగ్‌లో 2021లో జఫ్న కింగ్స్ తరపున ఆడగా, ఆ జట్టు టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత 2024 సీజన్‌లో జయ విక్రమ దంబుల్లా సిక్సర్ తరపున ఆడాడు.

# టీమిండియాకు బిగ్ షాక్



### విక్టరీతో మహిళా టోర్నీ ప్రారంభించిన పాకిస్థాన్

### ఈ రెండు జట్ల మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్-2024 రెండవ మ్యాచ్ పాకిస్థాన్-శ్రీలంక మధ్య గ్రూప్ ఎలో చేరింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. శ్రీలంకను 31 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక శ్రీలంక మహిళా జట్టు తన మొత్తం ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్‌తో మ్యాచ్‌కు ముందు శ్రీలంకపై విజయం పాకిస్థాన్‌కు మనో ధైర్యాన్ని పెంచిందనే చెప్పాలి. పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా 30 పరుగులు, 2 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది. టాస్ గెలిచిన పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. అయితే చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్ గుల్ ఫిరోజా 2 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆమె భాగస్వామి మునిబా అలీ 11 పరుగులు అందించింది. సిద్రా అమీన్ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేక 10 బంతుల్లో 12 పరుగులు చేసి 32 పరుగుల వద్ద 3వ వికెట్‌గా ఔటౌంది. ఒమైమా సొహెల్ 18 పరుగులు చేయగా, నిదా దార్ 22 బంతుల్లో 23 పరుగులు చేసింది. ఈ క్రమంలో మరికొన్ని వికెట్లు పడిపోయాయి. దీని వల్ల పాకిస్థాన్‌కు 100 స్కోరు చేయడమే కష్టమేమో అనిపించింది.

కానీ చివరి ఓవర్లలో ఫాతిమా సనా తుఫాను బ్యాటింగ్‌తో 20 బంతుల్లో 3 ఫోర్ల సహాయంతో 30 పరుగులు చేసింది. ఇందులో ఒక సిక్స్ కూడా ఉంది. శ్రీలంక తరపున ఉదేశిక ప్రబోధిని 3 వికెట్లు, సుగందిక కుమారి 3 వికెట్లు తీశారు. కాగా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంకకు మూడో ఓవర్‌లోనే తొలి భారీ దెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు కేవలం 6 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత విష్మి గుణరత్నే సహా కొన్ని వికెట్లు వేగంగా పడిపోయాయి.. గుణరత్నే బ్యాట్ నుండి 20 పరుగులు వచ్చాయి. ఇతర బ్యాట్సమెన్లలో నీలక్షిక సిల్వా మాత్రమే గరిష్ఠంగా 22 పరుగులతో రెండంకెల స్కోరు చేరుకోవడంలో విజయవంతమైంది. ఇది కాకుండా ఎవరూ గణనీయమైన సహకారం అందించ లేకపోయారు. పాకిస్థాన్ తరపున సాదియా ఇక్బాల్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టింది. శ్రీలంకపై అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించిన పాక్ జట్టుకు తదుపరి సవాల్ భారత్ జట్టుతోనే ఉంది. ఈ రెండు జట్ల మధ్య ఈ నెల 6వ తేదీన మ్యాచ్ జరగనుంది.

## ఇరానీ కప్‌లో ముంబాయి భారీ స్కోర్

### లక్ష్య ఛేదనలోనరెస్టాఫ్ ఇండియా దూకుడు



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్‌లో రంజీ ఛాంపియన్ ముంబాయ్ జట్టు భారీ స్కోరు సాధించింది. 537 పరుగులు చేసి ముంబయి ఆటగాళ్లు సత్తా చూపించారు. అయితే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించే దిశగా బరిలోకి దిగిన రెస్టాఫ్ ఇండియా దూకుడును ప్రదర్శిస్తోంది. లక్నో వేదికగా జరుగుతున్న ఇరానీ కప్ రంజీ ఛాంపియన్ మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా ఆ జట్టు 74 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ 212 బంతుల్లో 151 పరుగులతో నాటౌట్‌గా 12 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి శతకంతో మెరిశాడు. ఇక ఇషాన్ కిషన్ 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ 30 పరుగులతో నిలకడగా ఆడుతున్నాడు. కాగా తొలి ఇన్నింగ్స్‌లో రెస్టాఫ్ ఇండియా ఇంకా 248 పరుగులు వెనుకపడి ఉంది. అంతకు ముందు ఓవర్ నైట్ స్కోరు 9 వికెట్ల నష్టానికి 536 పరుగులతో ఆట ప్రారంభించిన ముంబయ్ ఒక్క పరుగు మాత్రమే జత చేసి ఆలౌట్ అయింది.

## వాణిజ్యం

# ఐదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు: సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ప్రభుత్వం తీసుకుంటున్న నిర్మాణాత్మక చర్యల వల్ల సామాన్యుల జీవన ప్రమాణాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన కౌటిల్య ఎకనామిక్ సదస్సులో పాల్గొన్న ఆమె, వచ్చే ఐదేళ్లలో భారత్‌లో తలసరి ఆదాయం రెట్టింపవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అసమానతలు తగ్గడంతో పాటు గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. తలసరి ఆదాయం 2,730 డాలర్లకు చేరేందుకు మనకు 75 సంవత్సరాలు పట్టింది. మరో రెండు వేల డాలర్లను 5యేళ్లలో చేరుకోగలం. 2047 నాటికి స్వాతంత్ర్యం సంపాదించి శతాబ్దం పూర్తి కానుంది. ఆ సమయానికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలవనుంది అని సీతారామన్ అన్నారు. రానున్న దశాబ్దంలో జీవన ప్రమాణాలు బాగా పెరగనున్నాయని అంచనా వేశారు. అందుకు గత పదేళ్లలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. బ్యాంకుల్లో



నిరర్థక ఆస్తుల విలువ కొన్నేళ్ల కనిష్టానికి చేరిందన్నారు. ప్రస్తుతం బ్యాంకుల వద్ద సమర్థవంతమైన రుణ రికవరీ విధానాలు ఉన్నాయని ఈ సందర్భంగా చెప్పారు.

## పెరిగిన కరెంట్ అకౌంట్ లోటు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** దేశానికి వచ్చిపోయే విదేశీ మారక ద్రవ్యం మధ్య నికర వ్యత్యాసాన్ని ప్రతిబింబించే కరెంట్ అకౌంట్ లోటు (సిఏడి) పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 9.7 బిలియన్ డాలర్ల అంటే రూ.81 వేల కోట్లు కరెంట్ అకౌంట్ లోటు నమోదైంది. అదే త్రైమాసికానికి చెందిన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) లో ఈ విలువ 1.1 శాతంగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో దీని విలువ 8.9 బిలియన్ డాలర్లు అంటే 74వేల కోట్లుగా నమోదైంది. అయితే 2024 జనవరి-మార్చి మధ్య కరెంట్ అకౌంట్ 4.6 బిలియన్ డాలర్లు అంటే రూ.38వేల కోట్లు మిగులును నమోదు చేసుకుంది. ఈ మేరకు ఆర్‌బిఐ ఇటీవల నివేదిక విడుదల చేసింది. తొలి త్రైమాసికంలో కరెంట్ అకౌంట్ లోటు పెరగడానికి వాణిజ్య లోటు కారణమని ఆర్‌బిఐ గణాంకాలు పేర్కొంటున్నాయి. 2023 మొదటి త్రైమాసికంలో వస్తు వాణిజ్యలోటు 56.7 బిలియన్ డాలర్లు అంటే రూ.4.7 లక్షల కోట్లు కాగా, 2024 ఇదే కాలంలో ఈ విలువ 65.1 బిలియన్ డాలర్లు అంటే రూ.5.4లక్షల కోట్లకు పెరిగింది. ఎన్నికల అనిశ్చితి నేపథ్యంలో నికర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్స్ (ఎఫ్‌పిఐ) 2024-25 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో కేవలం 0.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.5వేల కోట్లుగా నమోదయ్యాయి.




ఏప్రిల్-జూన్ మధ్య విదేశీ వాణిజ్య రుణాలు (ఇసిబి) 5.6 బిలియన్ డాలర్లు అంటే 47వేల కోట్లు నుంచి 1.8 బిలియన్ డాలర్లు రూ.15వేల కోట్లకు పడిపోయాయి. రెమిటెన్సులు మాత్రం 27.1 బిలియన్ డాలర్ల నుంచి 29.5 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా 4.7 బిలియన్ డాలర్ల నుంచి 6.3 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎన్ఆర్ఐ డిపాజిట్లు 2.2 బిలియన్ డాలర్ల నుంచి 4 బిలియన్ డాలర్లకు చేరాయి.

## శాంసంగ్ కొత్త ఎత్తు.. వెనక్కి తగ్గని ఉద్యోగులు

**చెన్నై, అక్టోబర్ 4:** చెన్నైలోని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్‌లో కార్మికులు సమ్మె చేస్తున్నారు. మెరుగైన వేతనాలు, తమ యూనియన్‌కు గుర్తింపు కోసం దాదాపునెల రోజులుగా నిరసనలు చేస్తున్నారు. సమ్మె ఆపాలని యాజమాన్యం ఎంత హెచ్చరించినా వెనక్కితగ్గడం లేదు. దీంతో కంపెనీ కొత్త ఎత్తు వేసింది. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్-సిఐటియూ నేతృత్వంలో ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో గృహోపకరణాల విక్రయానికి కీలకమైన పండుగ సీజన్‌కు ముందు ఉత్పత్తి 80శాతం తగ్గిపోయింది. సమ్మె ఇప్పుడు నాల్గవ వారానికి చేరుకోవడంతో ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకుని సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు వారి ఇళ్లకు స్నాక్ కిట్‌లను పంపుతోందని నివేదించింది. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యాజమాన్యం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. నిరసనను కొనసాగిస్తే వేతనాలు ఆపేస్తామని, విధుల నుంచి తొలగిస్తామని గత నెలలో కంపెనీ హెచ్చరించినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఇప్పుడు ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా వారికి పండ్లు, చాక్లెట్‌లతో కూడిన స్నాక్ కిట్‌లను పంపుతోంది. అంతేకాకుండా కంపెనీ ప్రతనిధులు నేరుగా కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నట్లుగా కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను శాంసంగ్ యాజమాన్యం ఖండించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.